లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్నాటక

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 10+4 వెల: 8.00

శ్రావణం మెగా ఆఫర్
బంగారు నగలు
ఇప్పటికే ఉన్న తక్కువ తరుగులో (V.A.) ఇంకా 1% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా రూ.5000 తగ్గింపు
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

# నమస్తే సుచిత్రా సర్కిల్!

55th SHOWROOM

ఈరోజు (18-8-2024) ఉ॥ 10.05 గం.లకు
## లలిత జ్యువెలరీ వారి కొత్త షోరూం
బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం,
స్వాగతం.. సుస్వాగతం!

113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్, హైదరాబాద్. Ph: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 41.

షోరూంను ప్రారంభించువారు


శ్రీ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు,
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి.


శ్రీ. ఈటెల రాజేందర్ గారు,
ఎంపీ, మల్కాజ్‌గిరి.


శ్రీ. కె పి వివేకానంద గౌడ్ గారు,
ఎమ్మెల్యే, కుద్బుల్లాపూర్.


శ్రీ. మైనంపల్లి హన్మంతరావు గారు,
మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి.


శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు,
మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్.


శ్రీమతి చెరుకుపల్లి తారాచంద్రా రెడ్డి గారు,
132వ డివిజన్ కార్పొరేటర్, జీడిమెట్ల.

## శ్రావణం మెగా ఆఫర్

బంగారు నగలపై
ఇప్పటికే ఉన్న మా తక్కువ తరుగులో (V.A.) ఇంకా
1% తగ్గింపు

Extended till Aug 26
in all our showrooms

వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా
రూ.5000 తగ్గింపు
~~రూ.62000~~ రూ.57000

0.5% Extra Discount on UPI Payments




## బంగారు నగల కొనుగోలుదారులకు గమనిక!

బంగారు నగలు కొనుగోలు అనేది మరింత విలువైన కొనుగోలు. పక్కదారి పట్టించే ఆఫర్ల ద్వారా నగలు కొంటే అధిక తరుగు భారం మీపై పడుతుంది. నగలు కొనేముందు ఇతర షోరూంలలో ధరలు పోల్చకపోతే, న్యాయమైన ధర కన్నా అధిక డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. మా దగ్గర ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్‌లో ఫొటో తీసుకుని ధరలు పోల్చిచూడండి. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు ఎక్కడ గరిష్ట విలువ దక్కుతుందో అక్కడే నగలు కొనండి.

## వజ్రాభరణాలు కొనుగోలుదారులకు గమనిక!

సరైన క్లారిటీ, కలర్ మరియు తగిన సర్టిఫికెట్ కలిగిన వజ్రాభరణం మార్కెట్‌లోనే అత్యంత తక్కువ ధరకు లభించేటప్పుడు, ఎందుకు ఎక్కువ ధర వెచ్చించి కొనాలి? ఉదాహరణకు చెప్పాలంటే, మీ లలితా జ్యువెల్లరిలో ఓ డైమెండ్ నెక్లెస్ కొంటే, తద్వారా మీరు ఆదా చేసిన డబ్బులతో డైమండ్ చెవిపోగులను ఉచితంగా కొనగలరు.



## ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!



**సోమాజిగూడ**
6-3-883, SBR సాక్,
రాజీవ్‌గాంధీ విగ్రహం
ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్.
ఫోన్: 040 - 6748 6677.


**కూకట్‌పల్లి**
2-22-298, PNR ఎంపైర్,
కళామందిర్ పక్కన,
KPHB మెట్రో స్టేషన్ సమీపం.
ఫోన్: 040 - 2384 2277.


**దిల్‌సుఖ్‌నగర్**
అర్చన కాంప్లెక్స్,
కమలా నగర్ రోడ్, మెట్రో పిల్లర్
1558 కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్.
ఫోన్: 040 29334505.


**చందానగర్**
2-132,
ఇన్ఫినిటి మాల్.
ఫోన్: 040 - 29343501
/ 7799775815.


**నిజామాబాద్**
ద్వారకా నగర్, గోపాల్‌బాగ్,
హైదరాబాద్ రోడ్.
ఫోన్: 08462-233555.

Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్

# వజ్రాభరణాల వేడుక!



## క్యారెట్‌కు రూ.5000 తగ్గింపు

~~రూ.62000~~ రూ.57000

### మా ధరలతో చెక్ చేయండి!

వజ్రాభరణాలు కొనుగోలు చేసేటప్పుడు మరింత నిశితదృష్టి చాలా అవసరం. నాలుగు క్యారెట్ల బరువున్న వజ్రాభరణానికి క్యారెట్‌కు రూ.5000 ఎక్కువగా ఇచ్చినా మీరు దాదాపు రూ.20,000 అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్‌లో రూ.75,000 మరియు రూ.85,000లకు విక్రయిస్తున్న వజ్రాభరణాలను లలితా జ్యువెల్లరిలో రూ.57,000లకే విక్రయిస్తున్నాం. అంతేకాకుండా వజ్రాలను 'క్యారెట్', బంగారాన్ని 'గ్రాముల్లో' లెక్కగట్టి ఇస్తున్నాం. బంగారానికి వజ్రం బరువు ధరను మోపితే మీరు వేలల్లో లేదా లక్షలల్లో నష్టపోవాల్సి వస్తుంది.

ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

**నాణ్యత సర్టిఫికెట్**
షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ**
E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసీ**
వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## FREE & FLEXI

### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

బంగారం ధర పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం

**100% తరుగు లేదు**

అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000

## JEWELLERY EXCHANGE PLAN

### అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

**100% V.A. లేదు!**

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.

11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!








## 99% వెండి వస్తువులకు తరుగు లేదు!

Lalithaa®
www.lalithaajewellery.com

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

Customer Care 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!

**సుచిత్రా సర్కిల్:** 113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 8925848141.
**సోమాజిగూడ:** SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040-6748 6677.
**దిల్‌సుఖ్‌నగర్:** అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040-29334505.
**కూకట్‌పల్లి:** 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040-2384 2277 / 2200 / 2299.
**చందానగర్:** 2-132, ఇన్ఫినిటి మాల్. ఫోన్: 040 - 2934350 / 7799775815.

**నిజామాబాద్-** ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట
చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 200 పేజీలు: 10+4 వెల: 8.00



గోడదూకి పార్లమెంటు ప్రాంగణంలోకి.. 8
సిద్దరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతి 9


కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు నిరసన

# స్తంభించిన 'వైద్యం'


హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న ఇఎస్ఐసి వైద్య కళాశాల విద్యార్థులు

## దేశవ్యాప్తంగా నిలిచిన మెడికల్ సర్వీసులు

## కమిటీ వేస్తున్నాం: సమ్మె విరమించాలన్న కేంద్రం

## చికిత్సలు ఆగడంతో రోగులకు తీవ్ర ఇబ్బందులు

## తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేసిన డాక్టర్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 17:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై భారతీయ వైద్యుల సంఘం ఇచ్చినపిలుపు మేరకు శనివారం 24 గంటల బంద్‌కు పిలుపుతో దేశంలో వైద్యసేవలన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా ఔట్‌పేషెంట్ సేవలకు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం ఆరు గంటలనుంచి ఆదివారం ఉదయం ఈ అత్యవసర సేవల నిలిపివేత కొనసాగిస్తామని వైద్యులు ప్రకటించడంతో రోగులకు తీరని ఇక్కట్లు కలిగాయి. అత్యవసర కేసులు సైతం వైద్యచికిత్సలు అందక రోగులు అల్లాడిపోయారు. భారతీయ వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపు కావడంతో అన్ని రాష్ట్రాల్లోను ఆ సంఘం >>7

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు బంద్ 5



# రుణమాఫీకి 'స్పెషల్ డ్రైవ్'

## అర్హతులుండి అందనివారిని గుర్తించి వారికి జమచేస్తున్నాం

## ఫిర్యాదుల నమోదు, పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ

## తప్పులను సరి చేసి క్రాప్‌లోన్ వీవర్ పోర్టల్‌లో అప్‌లోడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు17:** మూడో విడత రుణమాఫీని... ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లా వైరాలో ప్రారంభించిన విషయం తెలిసిందే. దీంతో శుక్రవారం నుంచి చాలా మంది రైతుల ఖాతాల్లో ఇందుకు సంబంధించి నిధులు జమవుతున్నాయి.అయితే, మరికొంతమందికి రుణమాఫీకి అన్ని అర్హతలూ ఉండి... కూడా అకౌంట్లలో డబ్బులు పడటం లేదు. దీంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ విషయంలో ఎలాంటి గందరగోళం లేదని, అర్హులైన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది. రూ.2లక్షల లోపు రుణాల వరకు అర్హులైన రైతులకు సంబంధించిన రుణాలను ప్రభుత్వ నెల రోజుల్లోనే మాఫీ చేసింది. దాదాపు 22 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమ చేసింది. జులై 18వ తేదీన రూ.లక్ష లోపు రుణాలు,జులై 30న రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసింది. ఆగస్టు 15వ తేదీన రూ.లక్షన్నర నుంచి రూ.లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది. మరి రూ.31వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం రూ.18వేల కోట్లతో సరిపెట్టిందని రుణమాఫీపై జరుగుతున్న అబద్దపు ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. రుణమాఫీ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది,ఇప్పటికే ప్రభుత్వంప్రకటించిన విధి విధానాల >>7

# స్కిల్ వర్సిటీలో దసరా నుంచి కోర్సులు

## సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, ఆగస్టు17 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పలు రంగాల్లో కోర్సులను దసరా పండగ నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 20 కోర్సులను నిర్వహించాలని గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో దసరా పండగ నుంచి ప్రాథమికంగా ఆరు కోర్సులను ప్రారంభించాలని గుర్తించడం జరిగిందన్నారు. ఈ స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధి విధానాల ఖరారు, కోర్సుల >>7



# ఇక పారిశ్రామిక విస్తరణ

## ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ భారీ కంపెనీలు

## 19 సంస్థలతో ఒప్పందాలు, 50 సమావేశాలు, రూ.31,500 కోట్లు రాక

## అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలపై ఐటి మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు17:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా,దక్షిణ కొరియా దేశాలలో 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 30,750 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అమెరికా,దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా అక్కడి పెట్టుబడిదారుల ముందు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించామని తెలిపారు. రాబోయే 20 ఏళ్లపాటు కాంగ్రెస్ లక్ష్యం, గమ్యం ఏమిటో పలు సంస్థలకు వివరించామని తెలిపారు. శనివారం సాయంత్రం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన లక్ష్యాలను వివరించారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పెట్టుబడుల కోసం ఒక ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి అని తెలిపారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధిని సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. యుఎస్ఏలో న్యూయార్క్,న్యూజెర్సీ, ఫిలడెల్ఫియా, వాషింగ్టన్ డీసీ, డలాస్, శాన్ ఫ్రాన్సిస్కోలల్లో పర్యటించి పలు కంపెనీల సీఈవోలు,ఉన్నత స్థాయి యాజమాన్యంతో చర్చలు >>7



# త్వరలో తెలంగాణ స్పోర్ట్స్ వర్సిటీ

## ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో స్పోర్ట్స్ అకాడమీలు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాలోచనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు17:** హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో స్పోర్ట్స్ అకాడమీలు ఏర్పాటు చేయాలని, అథ్లెటిక్స్ శిక్షణలో కొరియన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాలోచనలు చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ(ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌లో దీన్ని ఏర్పాటు చేస్తారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇందులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ స్పోర్ట్స్ హబ్‌లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసన్ సెంటర్‌కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లుచేస్తారు. కొత్తగా స్థాపించిన >>7




ప్రస్తుత ఖరీఫ్ సీజనుగాను కొన్నిపంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరి స్థితుల నేపథ్యంలో ఖరీఫ్‌పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయా లేదా అనేది సందిగ్ధమే అవుతోంది. ఈ ఖరీఫ్ సీజనులో ఈఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 7శాతం మేర అధికవర్షపాతం రికార్డయింది. జూన్ నెలనుండి గతవారం వరకూ దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 509.6 సెంటీమీర్లకు గాను 545,9 సెంటీమీటర్లు కురిసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే 12శాతం తక్కువ వర్షపాతం రికార్డయింది. ఇక్కడ సాధారణ వర్షపాతం 825.8 సెంటీమీట ర్లకుగాను 729.8 సెంటీమీటర్లు



నమోదైంది. అలాగే వాయువ్య భారతదేశంలో కూడా 5 శాతం తక్కువగా కురిసింది. సాధారణ వర్షపాతం 337.8సెంటీమీటర్లకు 319.2 సెంటీ మీటర్లు పడింది. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జమ్మూ, కశ్మీర్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అయితే చండీఘఢ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఇక మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం రికార్డయింది.

# ఆశ, నిరాశల్లో ఖరీఫ్ సాగు

సిహెచ్ వి వి రఘుబాబు

ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ విధానాల్లో మార్పులు, పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధరలు లేకపోవడం వంటి వాటితో దేశ వ్యవసాయ రంగం అన్నివైపుల నుండి పెనుసవాళ్లను ఎదుర్కొంటోంది. పెట్టుబడులు పెరుగుతున్నా సేద్య విస్తీర్ణం పెరగడం లేదు సరికదా ఉన్న విస్తీర్ణంలో కూడా తగ్గుతూ వివిధ పంటల సాగు వెనుకబడిపోతోంది. అందుకు తగినట్లుగా రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంలేదు. మరోవైపు అతివృష్టికి తోడు మార్కెట్ మాయాజాలం వల్ల రైతులు నష్టపోతూనే ఉన్నారు. దేశంలో సగం వ్యవసాయ వర్షాల మీదే ఆధారపడి ఉంటుంది. వాతావరణంలో మార్పుల కారణంగా వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో పలురాష్ట్రాల్లో భూగర్భజలాలు నానాటికి తగ్గిపోతున్నాయి. రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఎడారీకరణ పెరిగిపోతోంది. గత 60ఏళ్లలో దేశంలో 2.2కోట్ల బావులు తవ్వారనేది ఐక్యరాజ్య సమితి పరిశోధనలో తేలింది. రానురాను బావులలోతు పెరుగుతోందని, అయినా నీళ్లురావడం కష్టంగా ఉందనేది స్పష్టమైంది. పశ్చిమ భారత దేశంలో 30 శాతం బావులు ఎండిపోయాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజను ప్రారంభమైనా ఎక్కువ రోజులు వర్షాలు లేకపోయినా, అప్పుడప్పుడూ పడుతున్న వానలతో ఖరీఫ్ సాగు వేగం అందుకుంది. నిన్న మొన్నటి వరకూ వర్షాల కోసం రైతన్నలునిత్యం ఆకాశంవైపు ఎదురు చూశారు. ఈ సీజనులో ఇటీవలకాలం వరకూ లోటు వర్షపాతమే నమోదైంది. అయితే గత నెల, ఈ నెలలో కురిసిన వర్షాలకు జిల్లాల్లో రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటల సాగుచేశారు. ఇదే సమయంలో మరికొన్ని ప్రాంతాలోనవానలు ముఖం చాటేయడం, మరోపక్క ఎండలు మండుతుండటంతో భూములు ఎండిపోయి విత్తనాలు మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గత 15 రోజులుగా ఒక్క చుక్క కూడా వర్షం కురవలేదు. దీంతో వరి నారుమళ్లు, పొలాల్లో వెదజల్లిన వరి విత్తనాలకు తేమలేకకొన్ని మొలకరాకపోగా, వచ్చినవి ఎండిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో పొడి దుక్కిలోనే విత్తనాలు నాటగా, చిన్న వానలకు కొన్ని విత్తనాలు మొలకెత్తగా, దాదాపు 70శాతం గింజలు భూమిలోనే పాడయ్యాయి. మళ్లీ వర్షాలతో ఇంకొన్ని చోట్ల ఉన్న పంటలు వరద ముప్పునకు గురవుతుండటం రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజను గాను కొన్ని పంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయా లేదా అనేది సందిగ్ధమే అవుతోంది. ఈ



ఖరీఫ్ సీజనులో ఈ ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 7శాతం మేర అధికవర్షపాతం రికార్డయింది. జూన్ నెలనుండి గతవారం వరకూ దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 509.6 సెంటీమీర్లకు గాను 545,9 సెంటీమీటర్లు కురిసింది. తూర్పు, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే 12శాతం తక్కువ వర్షపాతం రికార్డయింది. ఇక్కడ సాధారణ వర్షపాతం 825.8 సెంటీమీటర్లకుగాను 729.8 సెంటీమీటర్లు నమోదైంది. అలాగేవాయువ్య భారతదేశంలో కూడా 5శాతం తక్కువగా కురిసింది. సాధారణ వర్షపాతం 337.8 సెంటీమీటర్లకు 319.2 సెంటీమీటర్లు పడింది. రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, జమ్మూ, కశ్మీర్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. అయితే చండీఘఢ్, తూర్పు రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భారీవర్షాలు కురిశాయి. ఇక మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం రికార్డయింది. మొత్తంగా ఈ ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి గతవారం వరకూ అరుణాచల్‌ప్రదేశ్‌లో17శాతం, పశ్చిమబెంగాల్‌లో20శాతం, జార్ఖండ్‌లో 15 శాతం, బీహార్‌లో 25 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 16 శాతం, ఢిల్లీలో 30శాతం, పంజాబ్‌లో 42 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 28శాతం, జమ్ము, కశ్మీర్‌లో 35శాతం లోటు వర్షపాతం రికార్డయింది. అత్యధికంగా వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో తమిళనాడు (65 శాతం), వెస్ట్ రాజస్థాన్ (62 శాతం), రాయలసీమ (40 శాతం), తెలంగాణ(22 శాతం), కోస్టల్ ఆంధ్రప్రదేశ్ (41 శాతం) ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో తటస్థనినో పరిస్థితులున్నాయి. ఈ నెలచివరి నాటికి వర్షాలు ఆశాజనకంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలో ఖరీఫ్ పంటల సాగు ఒకింత గందరగోళానికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఇప్పటివరకూ 979.89లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఇదే సీజనులో ఇదే సమయానికి 966.40 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఇందులో వరి విస్తీర్ణం 331.78 లక్షల హెక్టార్లు కాగా, గత సీజనులో 318.16 లక్షల హెకార్లుగా నమోదైంది. అయితే పత్తి, ఆముదం, రాగి గంట్లు తదితర పంటల సాగువిస్తీర్ణం మాత్రం తగ్గుదల చోటు చేసుకుంది. వీటిలో అత్యధికంగా పత్తి సాగు విస్తీర్ణం గత ఏడాది ఇదే సీజను కంటే -10.74 శాతం మేర తక్కువగా ఉంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో ఇదే సమయానికి 121.24 లక్షల హెక్టార్లలో పత్తిని సాగుచేయగా, ఈ సీజనులో ఇప్పటి వరకూ 110.49 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికే పరిమితం అయింది. ఇక పప్పు ధాన్యాలసాగు విస్తీర్ణం కూడా గతసారి 110.08 లక్షల హెక్టార్లు కాగా, ఈసారి 117.43 లక్షల హెక్టార్లకు, ముతక తృణ ధాన్యాల సాగు విస్తీర్ణం 173.13లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వేయగా, గతఏడాది 171.36 లక్షల హెక్టార్లలో వేయడం జరిగింది. అలాగే నూనెగింజల సాగు కూడా గతం కంటే ఈసారి పెరిగింది. గత సీజనులో నూనె గింజల సాగు 182.17 లక్షల హెక్టార్లుకాగా, ఇప్పుడది 183.69లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగైంది. ఇక వరి ఇప్పటివరకూ 331.78లక్షల హెక్టార్లలోను, కందులు 44.57 లక్షల హెక్టార్లలోను, మినుములు 27.76లక్షల హెక్టార్లలోను, పెసరలు 32.78లక్షల హెక్టార్లలోను, సజ్జలు 65.69 లక్షల హెక్టార్లలో, మొక్కజొన్న 85.17 లక్షల హెక్టార్లలో, వేరుశెనగ 45.42లక్షల హెక్టార్లలో, సోయాబీన్ 124.69 లక్షల హెక్టార్లలో, చెరుకు 57.68 లక్షల హెక్టార్లలో, పత్తి 110.49 లక్షల హెక్టార్లలో సాగుచేశారు. కాగా తెలంగాణలో ఇప్పటి వరకూ 72.72 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 51.73 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకూ 37.61లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో అత్యధికంగా పత్తి 83.41 శాతం మేర 16.85ల్లో హెక్టార్లలోవేశారు. రెండో ప్రధాన పంటగావరి 59.48శాతం చొప్పున 13.61 లక్షల హెక్టార్లలో నాట్లుపడ్డాయి. వరి, కంది, మినుము, పెసర, మొక్కజొన్న తదితరఆహార ధాన్యాల సాగు 60.44 శాతంగా 17.54 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. అయితే ఇది గతఏడాది ఇదేసమయానికి సాగైన విస్తీర్ణంకంటే తక్కువ కావడం విశేషం. ఇక వేరుశెనగ, సన్‌ప్లవర్, ఆముదం, సోయాబీన్ తదితర ఆయిల్ పంటల సాగు గతఏడాది కంటే తక్కువగా వేశారు. గతఏడాది 1.81లక్షల హెక్టార్లలో సాగుకాగా, ఈసారి 1.56 లక్షలహెక్టార్లకు పరిమితమైంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 34.26 లక్షల హెక్టార్ల సాధారణ ఖరీఫ్ విస్తీర్ణంకాగా, ఇప్పటి వరకూ 81 శాతం మేర 18.43 లక్షల హెక్టార్లలో వివిధపంటలు సాగుచేశారు. ఇందులో అత్యధికంగా 94శాతం చొప్పున 8.63లక్షల హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. అలాగే వరితోపాటు, మొక్కజొన్న, కంది, మినుము, పెసర, ఉలవలు, శెనగలు తదితర ఆహార ధాన్యాల సాగు97 శాతం మేర 11.85లక్షల హెక్టార్లలో వేశారు. గత ఏడాది ఇదే కాలానికి 59శాతంగా10.64లక్షల హెక్టార్లలోనే ఆహార ధాన్యాలు సాగు చేశారు. కాగా వేరుశెన, సన్‌ఫ్లవర్ తదితర ఆయిల్ పంటలు 2.97లక్షల హెక్టార్లలో వేశారు. ప్రధాన వాణిజ్యపంట పత్తికి సంబంధించి 3.49 లక్షల హెక్టార్లలో సాగైంది. ●



# ఏదీ చికిత్స!

పశ్చిమ బెంగాల్

ఎ.వి.వి ప్రసాద్

కోల్‌కతా అట్టుడుకుతోంది. దాని ప్రభావం దక్షిణాది వరకు కనిపిస్తోంది. ఆసుపత్రుల్లో సేవలు స్తంభిస్తున్నాయి. డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. తమ పని ప్రదేశాల్లో భద్రత కావాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది తమకు తగిన భద్రత కల్పించనిదే ఆసుపత్రులకు వెళ్లబోమని ప్రకటిస్తున్నారు. కోల్‌కతా డాక్టర్లకు మద్దతుగా దేశంలోని వైద్యసిబ్బంది అందరూ ఆందోళన బాటపట్టారు. దీనంతటికి కారణం పదిరోజుల క్రితం కోల్‌కతాలోని ఆర్జీకార్ ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన దారుణ ఘటన. ఒక జూనియర్ డాక్టర్‌పై అతి దారుణంగా అత్యాచారం, హత్య జరగడంతో అది దేశవ్యాప్తంగా తీవ్రసంచలనం సృష్టించింది. పన్నెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ ఉదంతం ఇప్పటికి ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నా అటువంటి అమానవీయ ఘటనలు మళ్లీమళ్లీ జరగకుండా తీసుకొంటున్న గట్టి చర్యలేవీ కనిపించడం లేదనే చెప్పాలి. అత్యాచారం, హత్యఘటన ఒక ఎత్తయితే, దాని ప్రభావం వైద్యరంగం, సర్వీసులపై ఎలా చూపుతోందన్నది మరోఎత్తు. ఉదంతం రాజకీయ రంగును కూడా పులుముకోవడంతో రోజుకో మలుపు తిరుగుతూ అందరిలో ఆసక్తి పెంచుతున్నదిగాని సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఎవరూ ఆలోచిస్తున్నట్లు కనబడడం లేదు. 9వ తేదీ ఉదయం ఘటన జరిగినప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరినొకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి గాని, అటువంటి దుర్ఘటన మళ్లీజరగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నాయో తెలియదు. పోలీసు వలంటీర్ అయిన సంజయ్‌రాయ్ అనే వ్యక్తే ప్రధాన నిందితుడని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులోనే తేలింది. అయితే అతడొక్కడే నిందితుడా, మరికొందరు ఉన్నారా? అనే ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించడంలేదు. జరిగింది సామూహిక అత్యాచారమని పోస్టుమార్టం నివేదిక వెల్లడించింది గనుక కచ్చితంగా మరికొందరి ప్రమేయం ఉందని స్పష్టమవుతోంది. ఈ దారుణఘటనపై స్పందించిన హైకోర్టు కేసును సిబిఐ విచారణకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేసింది. గత మంగళవారం (13, ఆగస్టు) కేసును సిబిఐ చేపట్టిన తర్వాత చాలా ఆసక్తికరమైన విషయాలే వెలుగు చూస్తున్నాయి. చివరికవి అధికార టిఎంసి పునాదులను కదిలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఆర్జీకర్ వైద్యకళాశాలలో సెక్యూరిటీ విధుల్లో ఉన్న ఓ దుర్మార్గుడే దారుణానికి పాల్పడితే, ఇక తమకు దిక్కెవరని వైద్య విద్యార్థినులు వేస్తున్నప్రశ్నకు మమత ప్రభుత్వం గాని, కేంద్రంగాని సరైనసమాధానం చెప్పలేకపోతున్నాయి. ఢిల్లీలో జరిగిన నిర్భయఘటన తర్వాత అత్యాచార నిరోధక చట్టాలకు బాగా పదును పెట్టారు. పోక్సో చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తున్నారు. ఒకటి రెండు సందర్భాలలో నిందితులకు ఉరిశిక్షలు కూడా పడ్డాయి. ఇన్ని జరిగినా అత్యాచారాలు, హత్యలు నిర్నిరోధంగా సాగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటనలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి చూస్తే, ప్రతి సందర్భంలోను వాటి వెనుక ఏదోఒక రాజకీయ ప్రమేయం ఉన్నట్లే కనిపిస్తుంది. ఏరాజకీయ ప్రమేయం లేకపోతే, ఇన్నిఉదంతాలు ఎలా రోజురోజుకు పెరుగుతున్నాయనే సందేహం కలుగుతుంది. నిందితుని అరెస్టుచేసినట్లు చెబుతున్నారుగానీ, అతడుఒకడా, అనేకమందా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం దొరకడం లేదు. పోస్టుమార్టం నివేదిక ప్రకారం నిందితులు చాలా మందే ఉండి ఉండొచ్చు. అయితే వారెవరో బయటకు తెలియడం లేదు. ఈ ఉదంతంలో ఆశ్చర్యంకలిగించే మరో ఉపకథ కూడా ఉంది. వైద్యకళాశాల ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తీరు చాలా అనుమానాస్పదంగా కనిపిస్తోంది. కాలేజీ క్యాంపస్ లోపల జరిగినదారుణ ఘటనపై ఆయన నుంచి తొలుత ఎలాంటి స్పందనా లేదు. హత్య జరిగిందంటూ సకాలంలో పోలీసులకు ఫిర్యాదు కూడా చేయలేదు. స్థానికులే తమకు తెలియగానే పోలీసు స్టేషన్‌కు పరుగెత్తి ఫిర్యాదు చేశారు. వైద్య విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో ఘోష్ రాజీనామాచేశారు. కానీమమత సర్కారు దానిని ఆమోదించకపోగా ఆయనను కోల్‌కతా నేషనల్ మెడికల్ కాలేజీకి బదలీ చేసింది. ఇది నిజంగా విడ్డూరమే. ఘోష్‌పై గతంలో అనేక ఆరోపణలున్నాయి. ఘోష్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా, ఆయనను కాపాడేందుకు మమత ప్రభుత్వం ప్రయత్నించడమేమిటనిప్రశ్నిస్తున్నారు. ఘోష్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా ఆయన్ని కేవలం బదలీమాత్రమే చేయడంతో మోడీ ప్రభుత్వాన్నికూడా అందరు తప్పుపడుతున్నారు. ఘోష్‌ను తక్షణం సెలవుపై వెళ్లాలని సిజె ఆదేశించడంతో ఆయన వ్యక్తిత్వంపై కూడా విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఘోష్‌పై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని హైకోర్టు ప్రశ్నించింది. ఈ ఘోష్‌కు, సంజయ్‌రాయ్‌కి మధ్యగల లింక్‌ఏమిటనేది సిబి దర్యాప్తులో తేలవలసిఉంది. అది తేలితే మరికొందరు నాయకుల జాతకాలుకూడా బయటపడతాయి. వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన నేపథ్యంలో జాతీయ వైద్యమండలి (ఎన్‌ఎంసి) దేశంలోని అన్నివైద్యకళాశాలలకు కొన్నిమార్గదర్శకాలు జారీ చేసింది. ఆ సూచనలు బాగున్నాయి కానీఅవి సమస్యను పరిష్కరించేవిగాలేవు. వైద్య పరిశోధనలో ఉన్న ఓ మహిళా డాక్టర్ విశ్రాంతి తీసుకొంటున్న చోటుకు ఒక మగ వలంటీర్‌ఎలా ప్రవేశించగలిగాడు? అనే కోణంలో ఎవరూ ఆలోచించడం లేదు. ఘోష్ రాజీనామా చేస్తే ఆయనకు మరో ఉన్నత పదవిని ఎలా ఇచ్చారు? అనేది కూడా దర్యాప్తు పరిధిలోకి తేవలసిఉంది. సిబిఐ దర్యాప్తు నిష్పాక్షికంగా సాగితే కచ్చితంగా కొన్ని 'పెద్ద తలకాయల' పేర్లు బయటికి వస్తాయి. ఈ దుస్థితి కోల్‌కతా ఆసుపత్రిలోనే కాదు, దేశమంతా ఉంది. హత్యాచార ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలన్నది ఒక కోణమైతే, ఆ ఘటన ఫలితంగా దేశవ్యాప్తంగా ఆస్పత్రుల సేవలు స్తంభించడం మరో కోణం. ఈ రెండింటికి తక్షణం పరిష్కారాలు కావాలి. ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే మరో ఘటన ప్రత్యక్షమవుతుంది. మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు మహిళా డాక్టర్.. రేపు! ●




డాక్టర్ల ఆందోళనలు

# షినవత్ర వంశీకురాలికే పీఠం!

థాయిలాండ్

గన్ని మోహన్

ఆగ్నేయాసియా కూటమిలోని కీలక దేశం థాయిలాండ్‌లో రాజకీయ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. విస్తీర్ణంలోప్రపంచంలో 50వ దేశంగా పేరున్న థాయిలాండ్‌లో రాజకీయ చైతన్యం కూడా ఎక్కువే. విభిన్న దేశాల సంస్కృతులను కలబోసుకున్న థాయిలాండ్ ప్రజల్లో అవగాహన, చైతన్యంకూడా ఎక్కువగానే ఉంటాయి. అందువల్లనే ప్రభుత్వాలనుకూడా ఇట్టే మార్చేస్తూ ఉంటారు. థాయిలాండ్ రాజకీయాల్లో ఎక్కువకాలం పాలించిన షినవత్ర కుటుంబానికి చెందిన వారసురాలే ఈవారంలో ప్రధానమంత్రి పదవికి ఎంపికయ్యారు. పటోంగ్టార్న్ షినవ్రత థాయిలాండ్‌లో ప్రధాని పదవిని చేపట్టిన అతిపిన్న వయస్కురాలనే చెప్పాలి. 247 మంది సభ్యుల మద్దతున్న ఫ్యూథాయ్ పార్టీ తనకు అనువుగా 11 పార్టీలను కలుపుకుని కూటమి కట్టింది. మొత్తంగా 314 మంది సభ్యుల మద్దతు రావడంతో వారంతా ఇప్పుడు పెటోంగ్టార్న్‌కు మెజార్టీ మద్దతు తెలిపారు. నైతిక నియమాలు ఉల్లంఘించారని, రాజ్యాంగ పదవిని దుర్వినియోగంచేసారన్న అభియోగాలపై ఇప్పటివరకూ ప్రధానిగా కొనసాగిన స్రెట్టా తావిసిన్‌ను అక్కడి రాజ్యాంగ ధర్మాసనంపదవినుంచి తొలగించడంతో ఆకస్మిక రాజకీయ పరిణామాల్లో పెటోంగ్టార్న్ షినవ్రతను ఈ పదవి వరించింది. అంతేకాకుండా రాజకీయంగా ఎక్కువ కాలం పాలించిన షినవ్రత కుటుంబం నుంచే మూడో ప్రధానిగా పెటోంగ్టార్న్ ఎంపికయ్యారు. గతంలో పెటోంగ్‌టార్న్‌తండ్రి తక్షిణ్ షినవ్రత, ఆమెమేనత్త ఇంగ్లక్ షినవ్రతలు ప్రధానమంత్రులుగాపనిచేసిన సంగతి తెలిసిందే. థాయిలాండ్ ప్రధానిగా అతిపిన్న వయస్కురాలిగానే కాకుండా రెండోమహిళా ప్రధానిగా ఇప్పుడు పెటోంగ్టార్న్ రికార్డు సృష్టించారు. థాయిలాండ్‌లో ప్రధానిగా ఉన్న థావిసిన్‌ను తప్పించాలంటూ40మంది సెనేటర్లు రాజ్యాంగ ధర్మాసనానికి ఫిర్యాదులు చేసారు. మాజీ న్యాయవాది పిచిట్ చ్యూన్‌బాన్‌ను ప్రభుత్వ పదవిలోకి తీసుకోవడం నిబంధనలు ఉల్లంఘించారని, అంతేకాకుండా కోర్టుధిక్కారం కింద 2008లో ఆరునెలలు జైలుశిక్ష అనుభవించారని సెనేటర్లు ఆరోపించారు. అంతేకాకుండా కోర్టు అధికారులను కూడా లంచం ఇచ్చేందుకు ప్రలోభాలు పెట్టారని, 55,218 డాలర్లు లంచం సొమ్మును ఒక పేపర్ కిరాణా సంచిలో పెట్టి ఇవ్వబోయారని సెనేటర్లు ధర్మాసనంలో వివరించారు. జైలు శిక్షపడిన వ్యక్తిని ప్రభుత్వపదవిలోకి తీసుకురావడం అంటే థావిసిన్ నైతిక నియమాలు ఉల్లంఘించినట్లేనని సెనేటర్లు చేసిన వాదనను కోర్టు ఏకీభవించింది. పిచిట్‌కు ఫ్యూథాయ్‌పార్టీ వ్యవస్థాపకుడు థక్సిన్ షినవత్రాతో విస్తృత సంబంధాలున్నాయని కూడావారు ఆరోపించారు. అందువల్లనే థావిసిన్ ప్రధానికాగలిగారని ఇదిరాజ్యాంగ నియమాలకు విరుద్ధం అని తేల్చడంతో ధర్మాసనం ఎదుట థావిసిన్ ఈఫిర్యాదులు అవాస్తవమని నిరూపించుకోలేకపోవడంతో ఆయన్ను పదవి నుంచి తప్పిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. థాయిలాండ్‌లో రాజ్యాంగ ధర్మాసనంవల్ల పదవులు కోల్పోయిన ప్రధానుల్లో థావిసిన్ నాల్గవ ప్రధానికావడం గమనార్హం. అవినీతి ఆరోపణలు, జడ్జిలకు లంచం ఎరవేసారన్న ఆరోపణలపైనే థావిసిన్‌కు పదవీగండం ఏర్పడింది. ఇక కొత్తప్రధానిగా తన వారసురాలినే నియమించుకునేందుకు షినవత్ర చక్రంతిప్పారనే తెలుస్తోంది. ఫ్యూతాయ్‌పార్టీ వ్యవస్థాపకుడు, బిలియనీర్ థక్సిన్ షినవత్ర తన వారసురాలు పెటోంగ్‌టార్న్‌కు మద్దతు పుష్కలంగా వచ్చేటట్లు కూడా పావులుకదిపినట్లు రాజకీయాలు స్పష్టం చేస్తున్నాయి. 493మంది సభ్యులున్న పార్లమెంటులో 314మంది సభ్యుల మద్దతు పెటోంగ్‌టార్న్‌కు లభించింది. 'ఉంగ్-ఇంగ్' అనే నిక్‌నేమ్‌తో విస్తృతంగా పలుకుబడి సాధించుకున్న ఈ యువతి మూడేళ్లక్రితమే రాజకీయాల్లోకి వచ్చింది. కుటుంబ వాణిజ్యసామ్రాజ్యాధిపతిగా ఉన్న పెటోంగ్‌టార్న్ ఫ్యూథాయ్‌పార్టీలో అడ్వయిజరీ కమిటీలో చేరి క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చింది. మిలిటరీ తిరుగుబాటుతో పదవినుంచి దిగిపోయిన థక్సిన్ తర్వాత ఆయన సోదరి యింగ్లక్ కూడా పదవిని చేపట్టారు. ఆమెను కూడా రాజ్యాంగకోర్టు తొలగించింది. కొద్దికాలంపాటు విదేశాల్లో తలదాచుకున్న థక్సిన్, యింగ్లక్ ఇరువురు కూడా గత ఏడాదే స్వదేశానికి తిరిగివచ్చి క్రియాశీలకంగా నిలిచారు. థాయిలాండ్‌లో ఇప్పుడు రాజకీయాలు రాజరిక మిలిటరీ వ్యవస్థకు, అతివాదసంకీర్ణ పార్టీలమధ్య నలుగుతోంది. పార్టీలన్నింటికీ ఫ్యూథాయ్ ఛత్రంలా పనిచేస్తోంది. 2014 తిరుగుబాటు తర్వాత ఆర్మీ జనరల్ ప్రయూత్ ఛాన్ ఓఛా అధికారం చేపట్టారు. 2019వరకూ మిలిటరీ పాలనలోనే కొనసాగిన థాయిలాండ్‌లో మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. స్రెట్టా థావిసిన్ 2023లో ఫ్యూథాయ్‌పార్టీ మళ్లీ పగ్గాలుచేపట్టింది. దేశంలోని ఇతర కీలక పార్టీలు మూవ్ ఫార్వార్డ్స్ పార్టీ, ఫ్యూథాయ్‌లు సంకీర్ణం నుంచి బయటికి వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నాయి. రాజరికంవైపు ఎంపిఎఫ్ పార్టీ మొగ్గుచూపించింది. అయితే మిలిటరీ ఆధ్వర్యంలోని సెనేట్ ఆపార్టీని అధికారంలోకిరానీయలేదు. అదే అదనుగా ఫ్యూథాయ్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాజ్యాంగ కోర్టు ఎంఎఫ్‌పి పార్టీని ఈ ఏడాది రద్దుచేసింది. పార్టీ సభ్యులు పదేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఇదేతరుణంలో అనుకోకుండా ఇప్పుడు పేటోంగ్టాన్ ప్రధానిరేసులోకి వచ్చింది తెరవెనుకఅంతా తమ కుటుంబ పెద్దలేకథ నడిపించారన్నది అందరికీ తెలిసిందే. అయితే సతమతమవుతున్న ఆర్థికవ్యవస్థను సర్దుబాటు చేయడంతోపాటు పార్టీకి అడుగంటుతున్న ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసే బాధ్యత ఈపిన్నవయసు ప్రధానిపైఉంది. రద్దయిన ఎంపిఎఫ్ పార్టీనుంచేపీపుల్స్ పార్టీ అనికొత్తగా ఆవిర్భవించడంతో ప్రతిపక్షాలను కూడా కట్టడి చేయడంలోనే ఇప్పుడు పేటోంగ్టాన్ సామర్థ్యం ఆధారపడింది. ఆగ్నేయాసియా దేశాల పరంగా ఆసియాన్ నిర్వహణలో థాయిలాండ్ కీలకభూమిక పోషించింది. అదే భూమికను కీలకంగా పేటోంగ్టాన్ నిర్వహించగలదా అన్నదే ఆదేశంలో మిలియన్ డాలర్ల ప్రశ్న. ●



పేటోంగ్టార్న్ షినవత్ర

# ఆహార కొరతను అధిగమించడమెలా?



మోటె చిరంజీవి

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్లు, ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలు కాదు. ఆకలి ఎరుగని సమాజం, పస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమ్మీద ప్రతీ ఏడుగురిలో ఒకరు నిత్యం ఖాళీకడుపులోనే నిద్రపోతుండడం కలవరపెట్టే అంశం. పేదరికం, ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం, చిక్కిపోయిన పిల్లలు (ఎత్తుకు తగ్గ బరువులేని ఐదేళ్లలోపు పిల్లలు), ఎదుగుదలలేని పిల్లలు ( వయస్సుకు తగ్గ ఎత్తులేని ఐదేళ్లలోపు పిల్లలు),(ఐదేళ్ల లోపు పిల్లల మరణాల రేటు) వంటి నాలుగు పారామీటర్స్‌ను ఉపయోగించి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ అనే సంస్థచేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్‌లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యలో మొత్తం 116 దేశాల్లో భారతదేశం టాప్ ర్యాంక్‌లో ఉంది. వ్యవసాయ రంగంలో వినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలిబాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు కరోనా విపత్తు, మరోవైపు పర్యావరణ విధ్వంసం. వీటికితోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతి తొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడం లేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేద దేశాలతోపాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికీ ప్రపంచ జనాభా పెరుగుతున్నందున ఆహార భద్రతఅనేది అత్యంత ప్రాధాన్యతగల సమస్యగా పరిణమించింది. మలేరియా, క్షయ, హెచ్‌ఐవి వ్యాధుల కంటే పోషకాహార లోపంతో నీరసించి మృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండడం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తి లేని 'పేద వర్గాల వారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు. అలాంటి దుర్భర పరిస్థితులవల్లనే గత దశాబ్దకాలంలో ఆకలి సమస్య కారణంగా పేద దేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతూ శరణార్థులుగా మారుతున్నారు. ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీస మానవ హక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహార పదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకులోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 11 శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా, మరోవైపు 40 శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం. పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం, శరీరం శుష్కించిపోవడం, ఊబకాయం ఈరెండూ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. నేడు ప్రపంచ జనాభాలో 30శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు. దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు 'ఖరీదైన' వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజలు నాణ్యతలేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనక తప్పడంలేదు. సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తిపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓ ప్రహసనంగా మారింది. అయినప్పటికీపాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడంలేదు. అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారిలో కొనుగోలు శక్తిపెంచేలా, నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలాచర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన దేశం రెండవస్థానంలో ఉండడం ఒకవైపు, మరోవైపు పోషకాహార లోపం అగ్రస్థానంలో ఉంటూనే ఆకలి కేకల్లో భారత్



తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కెర, పల్లికాయలు, కూరగాయలు, పండ్లు, చేపల ఉత్పత్తిలో ద్వితీయస్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేణా పెరిగినా, అదే క్రమంలో ఆకలి కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 2021 అంచనాల ప్రకారం జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో, 30శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలికోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డుస్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. 2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298మిలియన్ టన్నులు, 2018-19లో 285మిలియన్ టన్నులు భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 18.8 శాతం ఉండగా 2020లో 15.8 శాతం వరకు క్రమంగా పెరుగుతూనేఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహార లోపం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ దేశాల సగటు కంటే భారత్‌లో ఆకలిచావులు ఎక్కువ ఉన్నాయని పలు నివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతిరోజూ దాదా పు 19కోట్లమంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని, ప్రతి దినం 1500మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆవిధంగా యేటా మూడు లక్షలమంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక తేల్చింది. ఆహారలేని అభద్రత వంటి అంశాల్లో భారత్ దిగజారడం హఠాత్పరిణామం కాదు. 2022 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం 116 దేశాల్లో భారత్ 107వ స్థానంలో, 2021లో 101వ స్థానంలో అంతకు ముందరి యేడాది 94వస్థానంలో ఉంది. ఇలా దిగజారి తీవ్రస్థాయిలో ఆకలికలిగిన దేశాలజాబితాలో చేరింది. ఎత్తుకుతగిన బరువు కన్నా చాలాతక్కువ గల పిల్లలున్న దేశాల్లో భారత్ ఒక టైంది. మనదేశంలో బాలబాలికల్లో పౌష్టికాహార లోపం, శిశుమరణాల రేటు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నదని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 తేల్చింది. ఇలా ఏ జాతీయ, అంతర్జాతీయ సర్వే లేదా అధ్యయన నివేదికలన్నీ మనదేశ పరిస్థితి అంతకంతకూ కుంగిపోతున్నదని స్పష్టం చేస్తున్నాయి. రేషన్‌కార్డులున్నవారిలో 90శాతం మంది ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలోచెప్పారు. కనుక ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహారధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రతాచట్టం కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది. మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థికఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రప్రభుత్వాలే భరించాల్సివస్తోంది. మొత్తం చూస్తే సుమారు 40 కోట్ల మంది ప్రజలు ప్రజాపంపిణీ వ్యవస్థకు వెలుపలనే ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలుచేయడం మానేసి 'ఒకే దేశం ఒకే రేషన్ కార్డు వంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం. తిండికే అష్టకష్టాలు పడుతున్న దుస్థితిలో చిన్నారుల చదువులకూ తిప్పలు తప్పడంలేదు. దేశం పేదది కాకపోయినా దేశంలో ఇంకా పేదవాళ్లున్నారు. అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థ అని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్ కులాల అసమానతలున్నాయి. మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈ దేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూ తరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘీకార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషి చేయడం, ఆహార పథకాలను విస్తరించడం, పేదల ఆర్థికాభ్యున్నతికి అన్ని విధాలా చేయూతనివ్వడం ప్రభుత్వాల కనీసధర్మం. ఆ ధర్మాన్ని చిత్తశుద్ధితో నెరవేర్చాలి. దారిద్ర్యం, ఆకలి, అనారోగ్యం, నిరుద్యోగం వీటన్నింటిని అరికట్టిన నాడే ప్రజలకు మేలుజరుగుతుంది. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయాలి. ●



# ముఖ్య సందర్భాల్లో ట్రాఫిక్ రద్దీ పరిశీలనకు డ్రోన్ల వినియోగం

## ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులు విధిగా రోడ్లపై ఉండాలి, బాడీ కెమెరాలు ధరించాలి

### ట్రై కమిషనరేట్లలో ట్రాఫిక్ నియంత్రణపై డిజిపి సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో గజిబిజిగా మారిన ట్రాఫిక్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు డిజిపి జితేందర్ స్వయంగా రంగంలో ది గారు. ట్రై కమిషనరేట్ల పరిధిలో గడచిన కొన్ని నెలలుగా చిన్నపాటి వర్షానికి కూడా ట్రాఫిక్ జాంలు ఏర్పడడం, వాహనదారులు ముందుకు వెళ్లేందుకు నానా యాతన లు పడుతుండడంతో ట్రాఫిక్ వ్యవస్థపై ఆయన శనివారం నాడు సమీక్షించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో సిటీ కొత్వాల్ కొ త్తకోట శ్రీనివాస్ రెడ్డితో పాటు సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొహంతి రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి జితేందర్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే ఉదయం సాయ ంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులు విధిగా రోడ్లపై వుండాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వెంట వెంటనే క్లియర్ చేయాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు విధిగా బాడీ కెమెరాలను ధరించాలని, దీనివల్ల ఎదుటి వారి నుంచి పడే నిందల నుంచి తప్పించుకునే అవకాశం వుంటుందని డిజిపి తెలిపారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను వీలైనంత మేరకు అమలు చేసేందుకు కృషి చేయాలని డిజిపి కోరారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు. రాబోయే నాలుగు నెలలు వర్షాకాలం అయినందున రోడ్లపై వరదనీరు నిలవకుండా బల్దియా అధి కారులతో కలిసి సమన్వయంగా వుండి, ట్రాఫిక్ రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి కోరారు. గ్రేటర్ పరిధిలో ముఖ్యమైన సందర్భాలు, జనం ఎక్కువగా వచ్చే సమావేశాలలో ట్రాఫిక్ రద్దీన గుర్తించి తగిన చర్య లు తీసుకునేందుకు డ్రోన్లను వినియోగించాలని డిజిపి తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ రద్దీని ముందుగానే తెలుసుకునే వీ లుండడంతో పాటు వాటి నివారణకు వెంటనే ఏ ర్పాట్లు చేసుకునే వీలుంటుందని డిజిపి తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి బల్దియా సహా ఇతర సర్కారీ వి భాగాలతో క్రమం తప్పకుండా సమన్వయ సమావే శాలు నిర్వహించాలని ఆయన కోరారు. జంక్షన్ల వద్ద ఎక్కడా మూడు నిమిషాలకు మించి ట్రాఫిక్‌ను ఆపకూడదని డి జిపి కోరారు. ప్రస్తుతం వర్షాకా లం వుండడంతో బ ల్దియా సహా ఇతర ప్రభుత్వ విభాగాలతో మరింత సమన్వయంగా వుంటూ ట్రాఫిక్ రద్దీ వుండకుండా చూడాలని అ ధికారులను ఆయన కోరారు. అంబులెన్స్‌లు ట్రాఫిక్ జాంలలో చిక్కుకోకుండా ప్రత్యేకంగా ఒక అప్లికేషన్‌ను రూపొందించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ ఇంజనీరింగ్ వి భాగం మరింత పటిష్టం కావాలని డిజిపి తెలిపారు. ట్రాఫిక్ నియమాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా వుండాలని, ట్రాఫిక్ ఉల్లంఘనుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి దృష్టి

## మెజారిటీ స్థానాల గెలుపునకు కసరత్తు

## రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా అభయ్‌పాటిల్

## 50 లక్షల సభ్యత్వాలు పూర్తిచేయడమే పార్టీ లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి దృష్టిసారించింది. ఈ క్రమంలో ఈసారి ఎక్కువ స్థానిక సంస్థలను గెలచుకునేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదును కార్యక్రమాన్ని చేపట్టనుంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2029లో అధికారంలో రావడమే లక్ష్యంగా పావులు కదుపు తుంది. రాష్ట్రంలో బిజెపిని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే విషయంలో అధిష్ఠానం దృష్టిసారించింది. ఈ క్రమంలో సభ్యత్వ నమోదును పెంచాలని నేతలను ఆదేశాలు జారీచేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో 50లక్షల సభ్యత్వాలను నమోదు చేయాలని టార్గెట్ చేయాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి అధిష్టానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జిగా అభయ్‌పాటిల్‌ను నియమించింది. ఈమేరకు ఈ విషయాన్ని అభయ్‌పాటిల్ తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు.

# శామీర్‌పేట పెద్దచెరువులో తల్లి, కూతురు మృతదేహాలు లభ్యం

## భార్య, కూతురు, కొడుకు కనిపించటం లేదన్న భర్త ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు

## కొడుకు ఆచూకీ కోసం పోలీసుల అన్వేషణ

**శామీర్‌పేట, ఆగస్టు 17, ప్రభాతవార్త:** శామీర్‌పేట పెద్ద చెరువులో తల్లి, కూతురుల మృతదేహాలు వెలికి తీశారు. శనివారం సాయంత్రం (రాత్రి) సమయంలో శామీర్‌పేట పెద్ద చెరువలో మృతదేహాలు నీటిపై తేలి ఉన్నట్లు పోలీసులకు సమా చారం అందటంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆ ఇద్దరి మృత దేహాలను వెలికి తీశారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట పెద్ద చెరువులో ఓ యువతి, ఒక పాప చనిపోయి మృత దేహాలు ఉన్నట్లు సమా చారం అందినట్లు తెలిపారు. అయితే వెంటనే వెళ్లి చూడగ యువతి పేరు భాను ప్రియ (28), కూతురు దక్షిత (3) చెరువు లో పడి మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. ఈ విషయంపై ఆరా తీయగా రెండు రోజుల క్రితం తన భార్య, కొడుకు, కూతురు కనిపించటం లేదని భర్త స్వామి సిద్దిపేట్ జిల్లా ములుగు పిఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఆ ముగ్గురు కనిపించటం లేదని మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. అయితే భార్య భానుప్రియగ, కూతురు దక్షితగ గుర్తించారని, ఇక కుమారుడు దేవన్ష్ ఆచూకి తెలియదని అన్నారు. ఈ విషయంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పర్యవేక్షణలో శామీర్‌పేట ఎస్‌ఐ హారిక కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ములుగుకు చెందిన స్వామి అతని భార్య భానుప్రియల ఇద్దరి (భార్యభర్తల) మధ్య రెండు రోజుల క్రితం రాత్రి గొడవ జరిగినట్లు, ఆ తెల్లవారు జామున ఇద్దరి పిల్లలను తీసుకుని భార్య ఇంటి నుంచి వెళ్లటం జరిగిందని, కనిపించకపోవటంతో ములుగు పోలీస్‌స్టేషన్‌లో భర్త స్వామి ఫిర్యాదు చేయటంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సమాచారం. కుమారుడు దేవన్ష్ ఆచూకీ తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.



ములుగుకు చెందిన తల్లి, కూతురు, కుమారుడు (ఫైల్)

# రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలు బంద్

## తీవ్రఇబ్బందులు పడిన రోగులు

## కోల్‌కతా ఘటనకు వైద్యుల సంఘీభావం

## ధర్నాలు, నిరసన ప్రదర్శనలతో హోరెత్తిన రాష్ట్రం

## మంత్రి దామోదర వీడియో కాన్ఫరెన్స్


**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం డాక్టర్లు సమ్మె నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రైవేటు వైద్య సంస్థల డాక్టర్లు కూడా సమ్మెలో పాల్గొనడంతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర సేవలు మినహా అన్ని రకాల వైద్య సేవలు నిలిచిపోయాయి. దీనితో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వైరల్, డెంగ్యూ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో వైద్యులు సమ్మెలో పాల్గొనడం సామాన్య ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపించింది. ప్రధానంగా హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, ఫీవర్, నీలోఫర్, నిమ్స్ వంటి ఆసుపత్రులకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఇబ్బందులకు గురయ్యారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చిన రోగులు కూడా డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్లారు. శనివారం ఉదయం ప్రారంభమైన సమ్మె ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు కొనసాగింది.

కోల్‌కతాలోని జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఫ్ఏఐఎం)లు సంయుక్తంగా సమ్మె పిలుపును ఇచ్చారు. దీనితో అత్యవసర సేవలు మినహా ఓపీ, శస్త్రచికిత్సలు, ఓటీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు వంటివి నిలిపివేశారు. దీనితో నిత్యం కిటకిట లాడుతూ ఉండే ఆసుపత్రులు నిర్మానుష్యంగా మారాయి. వైద్యులు లేకపోవడంతో ఇన్‌పేషెంట్లు కూడా ఇబ్బందులకు గురయ్యారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట వైద్యులు ధర్నాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారుల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలుచేయాలని, కోల్‌కత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బందిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, కావలసిన మేరకు ఆసుపత్రుల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేసి వాటి పర్యవేక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొని ధర్నా నిర్వహించారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రితో పాటు ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్స్, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు సంఘీభావం తెలిపారు. సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్ నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సుచిత్ర కూడలి నుంచి జీడిమెట్ల గాంధీ విగ్రహం వరకు కొంపల్లికి చెందిన వైద్యులు ర్యాలీలో పాల్గొన్నారు. నిమ్స్ ఓపీ భవనం వద్ద పెద్ద ఎత్తున జూనియర్ డాక్టర్లు నిరసన దీక్షను నిర్వహించారు. మెదక్‌లోని ఐఎంఏ భవనం నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. నల్గొండ, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెంలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద డాక్టరు నిరసన చేపట్టారు.

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలో ధర్నాలు చేసి ర్యాలీలు నిర్వహించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ల సమ్మెతో రోగులకు చికిత్స అందకపోవడంతో రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అత్యవసర వైద్య సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులను గుర్తించి వారికి కనీస వైద్య సదుపాయం అందించి ఆదుకోవాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు రాష్ట్రంలో ఆసుపత్రుల వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమాలను సమీక్షించారు. ఆసుపత్రుల్లో దాడులు, హత్యలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ క్లీనికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది భద్రత, సంరక్షణకు సంబంధించిన అంశాలను పొందుపరిచినట్లు ఆయన వివరించారు.

పనిచేసే ప్రాంతాల్లో, ముఖ్యంగా రాత్రివేళల్లో మహిళా వైద్యులు. సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు ఆయన వివరించారు. కాగా గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రైవేటు వైద్య సంస్థల్లో పనిచేసే డాక్టర్లు కూడా సమ్మెలో పాల్గొనడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల సేవలు నిలిచిపోయాయి. విశ్రాంత ఉద్యోగులు. పాత్రికేయుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వెల్‌నెస్ సెంటర్లు సైతం మూతపడ్డాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా వైద్యుల ఆందోళనలు ప్రశాంతంగా జరిగాయి. దూర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రాలకు వచ్చిన రోగులు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.








# బెంగాల్‌లో వైద్యురాలిపై హత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి

## ధర్నాలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్





ప్రసంగిస్తున్న మల్కాజిగిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 17, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లో జరిగిన అమానుష ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో వైద్యురాలిపై జరిగిన ఘటనను నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.కాళిప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి జె.విజ యా రావు, కోశాధికారి ఆర్‌కె.యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

ఈ ధర్నాకు సంఘీభావం తెలుపుతూ పాల్గొన్న ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో జరిగిన ఘటన దేశవ్యాప్త బంద్‌ను పాటిస్తున్న వైద్యులు నిర్వహిస్తున్న ఆందోళనకు ఈటెల రాజేందర్ సంఘీభావం ప్రకటించారు. బెంగాల్ రాష్ట్రంలో జరిగిన అమానుష దాడిని ఖండిస్తున్నానని, ఇలాంటి ఘటన సభ్యసమాజం తలదించుకునే పరిస్థితి ఇంకెప్పుడు కలుగకూడదని, దేశవ్యాప్తంగా నిర్వహిసునతన్న ఆందోళనకు మద్దతు ఉంటుందన్నారు. గతంలో పాలకులు ఇచ్చిన హామీలు సరిగ్గా అమలు కాకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ప్రజలకు ప్రాణధానం చేసే వైద్యులు ఇలా రోడ్లపైకి రావడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచి ఎంతో కష్టపడి డాక్టర్ చదువు చదివిన వాళ్ళు ఇలా రక్షణ కరువు కావడం ఎంతో బాధ కలిగిస్తుందని, ఇక డాక్టర్‌గా పేరు రావాలంటే ఎంతో కష్టమని, ఐదేళ్ళ ఎంబిబిఎస్ మాత్రమే కాక, మళ్లీ ఎండి చదివితేనే డాక్టర్‌కు మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన సౌకర్యాలు లేకున్నా, వైద్యులు ఎంతో బాధ్యతతో తక్కువ జీతాలకే పనిచేస్తున్నారన్నారు. ఇలాంటి కామాంధులకు చాలా కఠినంగా శిక్షలు వేయాలని, ఇలాంటి సైకో శాడిస్టులకు, మానవ మృగాలకు సమాజమే సరైన శిక్ష వేయాల్సి న అవసరం ఉందన్నారు.

ఇందుకుగాను ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకురవడం ఎంతో అవసరమని, నాగరికులమని చెప్పుకుంటూ ఇంకా ఆటవిక సంస్కృతి వైపు మళ్లుతున్నారని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా, మేధోమధనం జరగాల్సి న అవసరం ఉందన్నారు. ఇలాంటి సైకోలను ఉరితీయాలని డిమాండ్ చేశారు. డాక్టర్‌లకు పూర్తి రక్షణ కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రధాని నరేంద్రమోడీకి నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి లేఖ

# అభివృద్ధి నిధులు రూ.1,800 కోట్ల విడుదల చేయండి

**హైదరాబాద్,ఆగస్టు 17,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్94(2) అనుసరించి కేంద్రం వెనుకబడిన ప్రాంతాలకు ప్రతి సంవత్సరం రూ.450 కోట్ల చొప్పున మంజూరు చేయాల్సి న నిధులు గత నాలుగు ఆర్థిక సంవత్సరాలుగా విడుదలచేయడంలేదని వాటిని వెంటనే తెలంగాణ ప్రభుత్వంకు ఇవ్వాలని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాలుగా కేంద్రం నుంచి రావాల్సి న నిధులు రూ. 1800కోట్లు ఇవ్వకుండా నిలిపిపెట్టారని ప్రధానికి వివరిస్తూ రాసిన లేఖను శనివారం మీడియాకు విడుదలచేశారు. 2019-20, 2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన నిధులు విడుదల కాకపోవడంతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభావం చూపుతోన్నదని ఆయన ప్రధానికి లేఖలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడి 2023 డిసెంబర్ 26. 2024 జులై 04 రెండు సార్లు 914-ఎ/09/ ఎఫ్‌సి/2017/ 2021- 22 సూచికలతో లేఖలు రాశారని ఆయన తెలిపారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ వార్‌రూమ్ చైర్‌పర్సన్‌గా వంశీచందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** మహారాష్ట్ర అసెంబ్లీ వార్‌రూమ్ చైర్మన్‌గా వంశీచంద్ రెడ్డిని నియమిస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కెసివేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్రా, హర్యానా, జమ్ముకాశ్మీర్‌లో వార్‌రూమ్ చైర్‌పర్సన్‌లుగా నియమించడానికి ముగ్గురు కాంగ్రెస్ నాయకులను ఎంపిక చేయగా వాటికి ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జుఖర్గే కూడా ఆమోదం తెలిపారు. హర్యానాకు నవీన్‌శర్మ, జమ్ముకాశ్మీర్‌కు గోకుల్‌బూటాలి. మహారాష్ట్రాకు వంశీచందర్‌రెడ్డిలు వార్‌రూమ్ చైర్‌పర్సన్ వెంటనే బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జనరల్‌సెక్రటరీ కెసివేణుగోపాల్ ఆదేశాలు జారీచేశారు.

# ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి ప్రణాళికలపై సిఎం రేవంత్‌రెడ్డి ఫోకస్

## ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్ కనెక్టివిటీపై దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 17:** ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి ప్రణాళికలపై జూబ్లీహిల్స్ నివాసంలో శనివారం సాయంత్రం అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్ కనెక్టివిటీపై రూట్ మ్యాప్‌పై చర్చించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,అధికారులు పాల్గొన్నారు. రూట్ మ్యాప్‌పై సిఎం పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సిఎం సూచించారు.

ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. కొత్తహైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సిఎం సూచించారు. రోడ్,మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ,ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేయాలని సిఎం సూచించారు. వీలైనంత త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు,రూట్‌మ్యాప్ సిద్ధం చేయాలని సిఎం చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థిని మృతి

## ప్రాణాపాయస్థితిలో ఆటోడ్రైవర్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 17, ప్రభాతవార్త:** డ్రైవర్లు చేస్తున్న నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది అమా యకులు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. పెద్ద దిక్కు కోల్పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయి. ఎంతోమంది అంగ వైకల్యంతో బాధలు పడుతున్నారు. ఎన్ని కఠిన నిబంధనలు తెచ్చినప్పటికి డ్రైవర్లు చేసే తప్పిదాల వల్ల ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. తాజాగా హైదరా బాద్ హబ్సిగూడ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా పదవతరగతి చదువుతున్న రంగ స్వాతిక మృతి చెందింది. ఆర్టీసీ బస్సు కిందకు ఆటో చొచ్చుకెళ్లిన ఘటనలో సాత్విక మరణించింది. ఆర్టీసీ బస్సు కింద ఆటోలో ఇరుక్కుపోయిన ఆమెను విగత జీవిగా చూసిన తోటి ప్రయాణికుల, వాహణదారుల హుదయం ద్రవించింది. ఈ విషాదకర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం. తార్నాక కిమ్తితి కాలనీకి చెందిన రంగ గోపినాథ్ గౌడ్, హేమలత దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సాత్విక(15) హబ్సిగూడలోని స్ట్రీట్ నెం.8లోగల గౌతమ్ మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతుంది. ఆమెకు సౌకర్యవతంగా ఉండేందుకు ప్రత్యేకంగా ఆటోను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆమె ఆటోలో ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో తార్నాక నుంచి స్కూల్‌కు బయలు దేరింది. హబ్సిగూడ చౌరస్తా వరకు చేరుకోగానే వీరి వెనుకాలే వస్తున్న టిప్పర్ వీరి ఆటోను వేగంగా ఢీకొట్టింది. దీంతో ముందు ఉన్న ఆర్టీసీ బస్సు కిందకు స్వాత్విక ప్రయాణ ిస్తున్న ఆటో దూసుకెళ్లి నుజ్జు నుజ్జు అయ్యింది. ఇందులో ఉన్న స్వాతిక ఇరుక్కొని తల్లడిల్లింది. ఆటో డ్రైవర్ ఎల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పోలీసులు క్రేన్ సహాయంతో బస్సు కింద ఇరుక్కున్న ఆటోను తొలగించారు. కొన ప్రాయణంతో ఉన్న సాత్వి కను స్థానికంగా ఉన్న ఓ ప్రవేట్ హాస్పిటల్లో చేర్పించగా ఆమె కొద్ది సేపటికే మృతి చెందింది. ఆమె మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీకి తరలించగా సాయంత్రం పోస్టుమార్టం అనంతరం ఆమె మృతదేహాన్ని పోలీసులు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా టిప్పట్ డ్రైవర్ పారిపోతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.



సాత్విక (ఫైల్)

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad

**O.A.No.86 of 2024**

BETWEEN :
M/s. YES Bank Ltd. ... APPLICANT
Vs
Mr. Bhupathi Chandu ... DEFENDANTS

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mr. Bhupathi Chandu, S/o. Mr. Bhupati Srinivas,** D.No.2-3-474/18, Raghunath Nagar, Near Maisamma Temple, Amberpet, Hyderabad-500013.
2. **Mrs. Bhupathi Renuka, D/o. Mr. Ara Narsimha,** D.No.2-3-474/18, Raghunath Nagar, Near Maisamma Temple, Amberpet, Hyderabad-500013.

... DEFENDANTS

Please take the Summons in the above **O.A.No.86 of 2024** files by the Applicant for Recovery of money of **Rs.26,06,542.17/- (Rupees Twenty Six Lakhs Six Thousand Five Hundred Forty Two and Seventeen Paisse Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of Newspaper Publication in **"VAARTHA" Telugu Newspaper** daily edition and posted the matter to **18/09/2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18/09/2024 at 10:30 A.M.** at debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

**under my hand and the seal of this Tribunal on this the 12-08-2024**
**(By Order of the Tribunal)**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II**
**HYDERABAD**

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
OA. NO: 103/2024

Between:
M/s. ICICI Bank Ltd. ...Applicant
Rep. by its Power of Attorney
And
M/s. HKB Tours and Travels
A partnership Firm, by is Managing Partner ...Defendants

(D1) HKB Tours and Travels A partnership Firm, by is Managing Partner Sri Mukera Ashok Kumar, S/o Yellaiah, 6-1-70/1/A, Lakadikapool Saifabad, Khaitatabad, Hyderabade-500 004
(D2) SRI Mukera Ashok Kumar, S/o Yellaiah, Managing Partner of HKB Tours and Travels, 11-4-624/4/b/1, A C Guards, Opp. SBI, Shanthi Nagar, Hyderabad-500 004 Partner of M/s HKB Tours and Travels
(D3) Smt. Mukera Bhagya Lakshmi, D/o M Nageswara Rao, 11-4-624/4/B/1, A C Guards, Opp. SBI, Shanthi Nagar, Hyderabad-500 004 Partner of M/s HKB Tours and Travels

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the summons in the above O.A filed by the Applicant for recovery of Rs. 31,21,732/- (Rs. Thirty One Lakh, Twenty One Thousand Seven Hundred and Thirty Two Only) As on 18-10-2023 against the Defendants. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu edition daily newspaper Hyderabad" edition and posted the Matter on 23.09.2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under;
1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No IIIA of the original application;
3) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and properties specified or disclosed under serial number III A of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 23.09.2024 at 10.30 A.M. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should Not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 16th day of August 2024.

Registrar
Debts Recovery Tribunal - II
1st Floor, Triveni Complex, Abids, Hyderabad

**RASHTRIYA MILITARY SCHOOLS**
APPLICATIONS FOR ADMISSION TO CLASS VI AND CLASS IX
(ACADEMIC SESSION 2025-26)

Applications are invited from boys and girls for admission into Class VI and Class IX in Rashtriya Military Schools (RMSs) located at Chail (HP), Ajmer (Rajasthan), Belgaum (Karnataka), Bengaluru (Karnataka) and Dholpur (Rajasthan). Online Application forms and payment of application fee will be available from 21st August 2024 (10:00h) to 19th September 2024 (20:00h) at **https://apply-delhi.nielit.gov.in/.** eProspectus, detailed notification and exam date for OMR based Common Entrance Test (CET) are available on website **https://apply-delhi.nielit.gov.in/**

# రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధికి రూ.1,100 కోట్లు



కుల్సుంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

## భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## విద్యార్థులకు బేసిక్ వర్డ్స్ తప్పనిసరి

## హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఆగస్టు 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు పెంపొందిం చడంతోపాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా రాష్ట్రంలోని 25 వేల పాఠశా లలకు రూ.1,100 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడం జరగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌తో కలిసి కుల్సుంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు తీరును పరిశీలించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. 10వ తరగతి విద్యార్థులకు ఇప్పటి వరకు జరిగిన పాఠ్యాంశాలపై ఆరా తీశారు.

ఈసారి 10 తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ప్రాథమిక తరగతులను పరిశీలించి విద్యార్థులతో పాటు నేలపై కూర్చొని మాట్లాడారు. వివిధ సబ్జెక్టులలో వారిని ప్రశ్నిస్తూ జవాబులను రాబట్టారు. విద్యార్థులు బేసిక్ వర్డ్స్ కూడా సరిగా చెప్పకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎల్ఎస్ఆర్ డబ్ల్యూపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మిత మవుతున్న పాఠశాల భవనాన్ని పరిశీలించి, భవన నిర్మాణం ఆలస్యం అవడానికి గల కారణాలపై ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా 25 వేల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1,100 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. గత నెలలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు పూర్తయ్యాయని, ఏ స్కూల్‌లో కూడా ఉపాధ్యాయుల కొరత లేదన్నారు. ప్రతి స్కూల్‌కి ఉచిత విద్యుత్ అందించడంతో పాటు శానిటేషన్ సిబ్బంది, స్కావెంజర్స్ కోసం ప్రతి నెల ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. కుల్సుంపుర పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవడంతో పాటు టాయిలెట్స్ సమస్య, తాగునీటి ఇబ్బ ందులు తలెత్తకుండా చూస్తానని హామీ ఇచ్చారు.



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

# ప్రజలను రెచ్చగొడుతున్న కెటిఆర్

## మంత్రిగా చేసి చిల్లరగా మాట్లాడుతున్న హరీశ్‌రావు

## బిజెపి నేతలకు స్తూపం వద్ద ధర్నా చేసే నైతికత లేదు

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాజకీయ పరిజ్ఞానం లేని కెటిఆర్ అనుభవం లేకుండా ప్రజలను రెచ్చగొడుతున్నాడని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ హరీశ్‌రావు సీనియర్ మంత్రిగా పనిచేసి చిల్లరగా మాట్లాడు తున్నారని విమర్శించారు. హరీశ్‌రావు, కెటిఆర్‌లు రైతులను ఏమీ చేయాల నుకుంటున్నారని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ చేయడం హరీశ్‌రావుకు కెటిఆర్‌కు ఇష్టంలేదా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక రైతు అప్పుల బాధ్యత మేం తీసుకొంటామని మాట ఇచ్చామని అది నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. బ్యాంకుల నుంచి వివరాలు తెప్పించుకొని సుమారు 31కోట్లు ఉండవచ్చని చెప్పాం మూడు విడుతల్లో వాగ్దానం ప్రకారం రెండులక్షల రుణమాఫి చేశాం ఇంకా మాఫీ ప్రక్రియ జరుగుతుంటే విమర్శలు మానండి అని హితవు చెప్పారు. బిఆర్ఎస్ 2018లో 20,480 కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పి 13వేల 300కోట్ల రూపాయలు రుణమాఫి చేసిందని గుర్తుచేశారు. కేసిఆర్ రుణమాఫి ఆలస్యం చేయడంతో ఎంతో మంది మరణించారని ఆయన ఆవేదన చెందారు. బిజెపి 2014లో అధికారంలోకి వచ్చాక రైతులకు వ్యతిరేకంగా మూడు నల్లచట్టాలు తెచ్చారు. 700మంది రైతుల చావులకు కారణమైంది అసెంబ్లీ స్థూపం వద్ద ధర్నా చేసే నైతికత హక్కులేదనిఆయన అన్నారు. నల్లచట్టాలపై మోడీ సమాధానం చెప్పలేదు. బిజెపి పాలసీ కేవంల వ్యాపారుల సంక్షేమం కోసమే రైతుల సంక్షోమం కోసం కాదు అని ఆయన అన్నారు. బడాపారిశ్రామిక వేత్తల కోసం బిజెపి తాపత్రయపడుతుంది ఆయన తెలిపారు.

# వికారాబాద్ పోలీసులకు చిక్కిన షికారి గ్యాంగ్ ముఠా

## 7 తులాల బంగారం, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం: జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** వీరు పేరుమోసిన షికారి గ్యాంగ్ అంతర్రాష్ట్ర ముఠా దొంగలు. తాళంవేసి ఉన్న ఇళ్లను ప్రధాన లక్ష్యంగా చేసుకొని దొంగ తనాలకు పాల్పడుతుంటారు. ఈ ముఠాకు చెందిన వీరిని వికారాబాద్ జిల్లా పోలీసులు మహారాష్ట్ర పుణేలో పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ నారాయణరెడ్డి శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. గత జూన్ 30న పరిగిలోని టీచర్స్ కాలనీలో ఐదు ఇళ్లలో వరసగా దొంగతనాలు జరిగినట్లు ఎస్పీ తెలిపారు. ఈ విషయమై పరిగి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పరిగి చోరీ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న పెద్ద సర్దర్ (రాజు). షికారి మదిలేటి మదన షికారి ముక్కల్. చిన్న సర్దార్ (గబ్బర్ సింగ్)లను పుణేలో వికారాబాద్ సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి పరిగికి తరలించారని ఎస్పీ తెలిపారు. వీరి నుంచి 7 తులాల బంగారం, రూ.1.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నింధితుల వద్ద నుంచి బంగారాన్ని కొనుగోలు చేసిన ఇద్దరు వ్యాపారస్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు. ప్రధాన నిందితుడు పెద్దసర్దార్ (రాజు) షికారి సర్దార్ లపై 70 కేసులకు పైబడి ఏ2 నిందితుడు షికారి మదిలేటి(మదన) పై 42 కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉండి అరెస్టు అయినట్లు వివరించారు.

# బోర్డు తిప్పేసిన ఫైడే ఆఫ్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ

## రూ.10 కోట్లు వసూలు చేసి సంస్థకు తాళం

## మాదాపూర్ పోలీసులకు బాధితుల ఫిర్యాదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైటెక్‌సిటీ పరిధిలో మరో ఐటి కన్సల్టెన్సీ సంస్థ బోర్డు తిప్పేసింది. నిరుద్యోగులను నిలువునా ముంచి 10 కోట్ల రూపాయలు వసూలు చేసి రాత్రికి రాత్రే కార్యాలయానికి తాళం వేసింది. భారీ హంగు, ఆర్భాటంతో కార్యాలయాన్ని తెరిచిన కేటుగాళ్లు శిక్షణ, ఉద్యోగం పేరుతో దాదాపు 600 మంది నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు చేసి పరారయ్యారు. బాధితులు మాదాపూర్ పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మాదాపూర్ సైబర్ టవర్స్‌కు కూతవేటు దూరంలోని అయ్యప్ప సొసైటీలో ఫ్రైడే ఆఫ్ కన్సల్టెన్సీ పేరుతో కొంతమంది కార్యాలయాన్ని ప్రారంభించారు.

భవనంలో ఉన్న మొత్తం మూడు అంతస్థుల్లో భారీ ఎత్తున, హంగు, ఆర్భాటాల మధ్య కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో నిరుద్యోగుల నుంచి భారీ స్పందన వచ్చింది. మొదట శిక్షణ అందించి, శిక్షణ పూర్తయిన వారికి తామే ఉద్యోగం కల్పిస్తామని నిరుద్యోగులను నమ్మించడంతో దాదాపు 600మంది వీరి మాటలు నమ్మి 50వేల రూపాయల నుంచి 2లక్షల రూపాయల వరకు కోర్సుకు అనుగుణంగా ఫీజు చెల్లించారు. మొత్తం 600మంది నుంచి దాదాపు 10 కోట్ల రూపాయలు చేసిన సంస్థ రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. ఉదయం కార్యాలయానికి వచ్చిన నిరుద్యోగులు తాళం వేసి ఉండడం చూసి నిర్వాహకులను విచారించగా, ఎవ్వరి నుంచి స్పందన లేకుండా పోయింది.

దీంతో తాము మోసపోయినట్లు గుర్తించిన నిరుద్యోగులు మాదాపూర్ పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా ఫ్రైడే ఆఫ్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ వెనుక కొంతమంది రాజకీయ నాయకులు ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తుండగా, పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపడుతామని ప్రకటించారు.

# సిద్దిపేటలో ఫ్లెక్సీల చించివేత

## కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల పోటాపోటీ నిరసనలు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి కాంగ్రెస్ యత్నం..ఒక్కసారి తీవ్రఉద్రిక్తత



బిఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే రాజీనామా చేయాలని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన కూడలీలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తీవ్రఉద్రికత్తకు దారి తీశాయి. ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసనలతో సిద్దిపేట దద్ద రిల్లింది. హరీశ్‌రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బిఆర్ఎస్ శ్రేణులు తొలిగించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని హరీశ్‌రావు, మాజీ సిఎం కెసిఆర్ ఫ్లెక్సీని చించివేశారు. దీంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం రెండు పార్టీల నిరసనలతో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్**

సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని హరీశ్‌రావు, మాజీ సిఎం కెసిఆర్ ఫ్లెక్సీని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చించి వేడయంతో బిఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీగా క్యాంపు కార్యాలయానికి తరలి వచ్చారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా తరలివెళ్లి పాతబస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు ఆందోళన కారుల వద్దకు చేరుకొని అదుపులోకి తీసుకున్నారు.

**క్యాంపు కార్యాలయానికి ముట్టడికి కాంగ్రెస్ యత్నం**

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో బిజెఆర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి ర్యాలీగా బయలు దేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించగా పోలీసు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్త క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లగా బిఆర్ఎస్ శ్రేణులు చితక బాదారు. దీంతో ఒక్కసారి క్యాంపు కార్యాలయం వద్ద తీవ్రఉద్రిక్తతకు దారితీసింది.



# మతిస్థిమితం కోల్పోయిన బండి సంజయ్

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉండాలో చంద్రబాబు, మమత దగ్గర నేర్చుకోండి

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** బండి సంజయ్ కేంద్ర మంత్రి అయ్యాడు గానీ మతిస్థిమితం లేకుండా లేకుండా మాట్లాడుతున్నారని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతం అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ కెటిఆర్‌కు చేతనైతే బిఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనమవుతుందని అంటున్న బండి సంజయ్‌కు సమాధానం చెప్పాలి అని అంటున్నారు. ప్రజల సంక్షేమం పట్ల కెటిఆర్‌కు పట్టట్లేదు అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 22,37,848మంది రైతులకు 17వేల కోట్లరూపాయలు రుణమాఫీ చేసిందని కెటిఆర్ ఒప్పుకున్నాడని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాజీనామాచేయాలని హరీశ్‌రావును అడిగితే నాటకాలాడు తున్నారని కిరణ్ విమర్శించారు. రాష్ట్రం నెత్తిమీద రూ.7లక్షల కోట్ల అప్పుల భారం మోపారన్నారు. ప్రతిపక్షంలో ఎలా ఉండాలో టిడిపి చంద్రబాబు, మమతాబెనర్జీ,డిఎంకె జెడియుల వద్ద నేర్చుకోవాలని సూచించారు. సిఎం అమెరికా పర్యటనకు వెళ్తే మీ పైశాచిక ఆనందం ఏంటో అర్థం కావడంలేదని ఆయన మండిపడ్డారు. సిఎం కుటుంబసభ్యుల ప్రైవేట్ టూర్‌ను కూడా బిఆర్ఎస్ సామాజిక మాధ్యమాలు టార్గెట్ చేస్తున్నాయని అన్నారు.



వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# ఎంబిబిఎస్ కౌన్సెలింగ్‌లో అక్రమాలను సరిదిద్దండి

## మంత్రి దామోదర రాజనర్సింహకు ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త:** ఎంబిబిఎస్-బిడిఎస్ కౌన్సిలింగ్‌లో ఎస్సీ,ఎస్టీ,బిసి రిజర్వేషన్లల అమలులో అక్రమాలు జరిగాయని జీవో 550ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల 300మంది ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థులకు ఎంబిబిఎస్ సీట్లు దక్కకుండా పోయాయని దీనిపై ఉన్నతస్తాయి కమిటీ వేసి విచారణ చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మను కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసిలకు మెడిసిన్ ,ఎంసెట్‌లలో అన్యాయం జరుగుతందని బిసిసంక్షేమసంఘం చాలాఏళ్లుగా హైకోర్టు, సుప్రీంకోర్టులో పోరాటం చేస్తే చివరకు జివోనెం 550ని ప్రభుత్వం జారీ చేసిందన్నారు. గత 19ఏళ్లుగా జివో ప్రకారమే మెడిసిన్, ఇంజనీరింగ్ , పిజి అడ్మిషన్లు జరిపారన్నారు. కానీ హెల్త్‌యూనివర్సిటీల్లో జీవో 550ని అమలు చేస్తున్నట్లు నటిస్తూ దానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఎక్కువ మార్కులు ఉండి ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చే అభ్యర్థులు రిజర్వేషన్ కింద లెక్కించరాదని ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అలాగే ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చి అభ్యర్థికి కాలేజీ ఆప్షన్ మార్చుకుని ఇంకొక కాలేజీకి వెళ్తే ఆసీటును ఆదే కేటగిరికి చెందిన అభ్యర్థికి ఇవ్వాలని జీవో పేర్కొన్నారని సుప్రీంకోర్టు సైతం అదే చెప్పిందన్నారు. కానీ యూనివర్సిటీ అధికారుల అవగాహన లోపం వల్లకావచ్చు, ఉద్దేశపూర్వకంగానో ఓపెన్ కేటగిరీలో వచ్చిన విద్యారునతలను రిజర్వేషన్లలో చూపించడం వల్ల 300మంది ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థులకు సీట్లు రాకుండా పోయాయన్నారు.

# బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్ హత్యాచారం వెనుక భయంకర నిజాలు

## అవయవాల అక్రమ రవాణా, మందుల స్మగ్లింగ్, సెక్స్, డ్రగ్ రాకెట్ దందా: డా.బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** బెంగాల్‌లో పిజి డాక్టర్ అత్యాచారం, హత్య వెనుక భయంకర నిజాలు దాగి ఉన్నాయని బిజెపి సీనియర్ నేత డా. బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మెడికల్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రిన్సిపాల్ సహా ఆసుపత్రి అధికారుల నుంచి పూర్తి మద్దతుతోపాటు అవయవాల అక్రమ రవాణా, మందుల స్మగ్లింగ్, సెక్స్, డ్రగ్ రాకెట్ నడుతుపున్న కొంతమంది గృహసిబ్బంది, ఇంటర్న్ గురించి తెలుసుకున్నారన్నారు. వీటి విషయంలో జూడోకి అభ్యంతరం వ్యక్తం చేసి, వాటిని బయటపెడతానని బెదిరించడంతోపాటు గత రెండు నెలలుగా ఆమెను అన్ని రకాలుగా వేధిస్తున్నారన్నారు. అసలైన నేరస్తుడిగా ఉన్న వ్యక్తి ఒక బలిపశువు మాత్రమేన్నారు. ప్రస్తుతం అండర్‌గ్రౌండ్‌లో ఉన్న టిఎంసి నాయకుడి కుమారుడు అన్నారు. ఈ కేసును కప్పిపుచ్చడానికి కేసును ఆత్మహత్యగా ప్రిన్సిపల్ చిత్రీకరిస్తున్నారన్నారు. కొంత మంది గుండాలను కళాశాలలను దోచుకోవడానికి, అన్ని సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి సహకరించారన్నారు. ఓ మహిళా డాక్టర్‌కి జరిగిన అన్యాయాన్ని, ఓ ఆడబిడ్డకు జరిగిన దారుణమైన ఈ దిగ్భ్రాంతికర సంఘ టనను బిజెపి మెడికల్ సెల్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# రుణమాఫీ పూర్తిగా చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా: బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా రుణమాఫీ చేశామని ప్రభుత్వం నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామనని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ పూర్తిచేయలేదని రైతుల్లో చర్చజరగకుండా బిఆర్ఎస్, బిజెపి విలీనం అంటూ సిఎం రేవంత్‌రెడ్డి డైవర్ట్ చేస్తున్నారన్నారు. ఇలాంటి విషయాల్లో రేవంత్ ముందుంటారని అన్నారు. మొత్తం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. తాను చాలెంజ్ చేస్తున్న, రైతుల వద్దకు వెళ్దాం, నా సవాల్‌కి ముందుకు రావాలన్నారు.

# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లులకు డిజిపి సత్కారం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర గురుకుల విద్యాలయాల్లో ప్రవేశం పొందిన నిరుపేద విద్యార్థులతో పాటు వారి తల్లులను పోలీసు శాఖ సత్కరించింది. డిజిపి కార్యాలయంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి జితేందర్ విద్యార్థులతో పాటు వారి తల్లులను సన్మానించారు. బీద విద్యార్థులకు మంచి చదువులు అందడం అనేది వారి హక్కుగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది ఉన్నతస్థానాల్లో వున్నారని, తాను కూడా సర్కారు పాఠశాలోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చానని డిజిపి అన్నారు. బీద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్న అక్షయ విద్య సంస్థను డిజిపి అభినందించారు. ఇ టువంటి సంస్థలు మరిన్ని రావాలని, మరింత మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందేలా చేయాలని ఆయన ఆకాంక్షించారు. బీద విద్యార్థులు ఉత్తమ పౌ రులుగా తీర్చిదిద్దేందుకు వారి తల్లిదండ్రులు చేస్తున్న కృషి అభినందనీయమని జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా నైపుణ్యాల సాధనపై దృష్టి సారించాలని కోరారు.

# సాగర్‌లో నిమజ్జనం కోర్టు ఆదేశాల ప్రకారమే

## మంత్రి పొన్నం ప్రభాకర్

## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## ప్రజల సహకారముంటే శాంతియుతంగా గణేశ్‌నిమజ్జనం

**హైదరాబాద్ (పంజగుట్ట,) ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేశ్ ఉత్సవాలు నిర్వహించి తీరుతామని నగర ఇన్‌చార్జ్ మత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణపై బం జారాహిల్స్‌లోఎని కమాండ్ కంట్రోల్ రూంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరో వారం రోజుల్లో ప్రజా ప్రతినిధులు, గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ముందస్తు చర్యలలో భాగంగా శనివారం ఇంటర్నల్ డిపార్ట్‌మెంట్ కోవార్డి నేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యనే జరిగిన బోనాల ఉత్సవాలను నగరంలో ప్రజల సహకారంతో ఎంతో ప్రశాంతగా నిర్వహించుకున్నామని, గణేష్ ఉత్సవాలను, నిమజ్జనాన్ని కూడా అంతే ప్రశాంతతో జరుపుకోవాలని, దీనికి నగర ప్రజల సహకారం ఎంతో అవసరమ న్నారు. గతంలో జరిగిన చిన్న చిన్న లోటుపాట్లు ఈ యేదాది జరుగకుండా చూస్తామని తెలిపారు. దేశంలో ముంబై తరువాత గణేశ్ ఉత్సవాలు గ్రాండ్‌గా జరిగేది హైదరా బాద్‌లో మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. హుసేన్‌సాగర్‌లో నిమజ్జనం అంశం కోర్టు ఆదేశాల ప్రకారం ముందుకు పోతా మని తెలిపారు. గణేశ్ మండపాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తర్వాత ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు. తద్వారా ఎన్ని విగ్రహాలు, ఉన్నాయి, వాటికి వాహనాలు ఎలా సమకూర్చు కోవాలో పూర్తి సమాచారం ఉంటుందన్నారు. నిమజ్జనం సమయంలో వాహనాలను ఎక్కడా ఆపకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగరవ్యాప్తంగా వేలాది విగ్ర హాలు నిమజ్జనానికి తరలించే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సి న బాధ్యత అధికారులతో పాటు నిర్వాహకులపై కూడా ఉందన్నారు.ఎన్ని చేసినా అధికారులకు ప్రజల సహకారం ఉంటేనే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ బ్రహ్మాండమైన కార్యక్రమం విజయవంతం కాగలదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరుపున కూడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సకల చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. విలేకరుల సమావేశంలో నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యలపై లోతైన అధ్యయనం చేపట్టండి

## లోటుపాట్లను వెలికితీసి మార్గదర్శకాలను రూపొందించండి

## అధికారులను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ



శనివారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోడు భూములకు సంబంధించిన సమస్యలపై అధికారుల లోతైన అధ్యయనం చేపట్టి, లోటుపాట్లకు వెలికితీసి, పోడు భూముల సమస్యలన్నింటికి శాశ్వత ముగింపు పలికేలా మార్గదర్శకాలను రూపొందించాలని అటవీ, పర్యావరణ శాఖమంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. అటవీ అధికారులకు, గిరిజనులకు మద్య నెలకొన్న ఘర్షణను నివారించి, సహృద్భావ వాతావరణ నెలకొనేలా విధివిధానాలు రూపొందించాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో మంత్రుల కొండా సురేఖ, సీతక్కల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోడు భూములు విస్తరించి ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పలు జిల్లాల కలెక్టర్‌లు, ఐటిడిఏ పిఓలు, డిఎఫ్ఓలతో మంత్రులు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఇప్పటి వరకు ఆయా జిల్లాలో పంపిణీ చేసిన పోడు భూముల వివరాలు, పోడు హక్కులు, తగాదాలు, అడవుల ఆక్రమణ తదితర అంశాలపై చర్చించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జ, మురళీనాయక్, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ ప్రియాంక వరీగస్, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేల్ సెక్రటరీ ఎ.శరత్, ట్రైబల్ వేల్ఫేర్ అడిషనర్ డైరక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ డైరక్టర్ సముజ్వలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ పోడు భూముల సమస్యపై సమగ్ర అధ్యయనం చేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పోడు భూములు ఎన్ని ఎకరాలలో విస్తరించి ఉన్నాయి, ఎంత మందికి పట్టాలన పంపిణీ జరిగింది? అనర్హులు? స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని? కదితర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సునిశిత పరిశీలన చేపట్టి నివేదిక రూపొందించాలన్నారు. ఇండివిడ్యువల్ ఫారెస్టు రైట్ కింద 6,51,822 దరఖాస్తులు అందగా, 2,30,735 మంది పట్టాదా రులకు 6,69,676 ఎకరాలు పోడు భూమి పంపిణీ ప్రక్రియను పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. కమ్యునిటీ ఫారెస్టు రైట్స్ కింద 3427 దరఖాస్తు రాగా 721 దరఖాస్తుదారులకు పట్టాలు అందించగా, పలు కారణాతో 1024 దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టినట్లు అధికారులు తెలిపారు. పోడు భూములపై హక్కుల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదుకావాలని మంత్రి అధికారులకు సూచించారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు కారణాలను వివరించాలన్నారు.

అటవీభూములు, రెవెన్యూ భూముల విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరిచేందుకు కమిటీ వేసి సమస్యను పరిష్కరించాలన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవులు, గిరిజనుల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఎల పిఓలు, డిఎఫ్ఓలు సామరస్యపూర్వకంగా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అటవీ భూముల్లో మౌలిక సౌకర్యాల కల్పన సమయంలో అడువుల రమణీయత దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారం దిశగా ఆదర్శవంతమైన విధివిధానాలు రూపొందించాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలకు ఆమోదం లభించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి సురేఖ అధికారులకు స్పష్టం చేశారు.

# స్తంభించిన 'వైద్యం'




శనివారం పాట్నాలో ఆందోళన చేస్తున్న వైద్య విద్యార్థులు

>> ఆధ్వర్యంలో ఒకరోజుసమ్మెలో వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ సమ్మె జరగడంతో రోగులకు వైద్యసేవలు అందక అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. విధినిర్వహణలో తమకు భద్రత పెంచాలని, వైద్యులపరిరక్షణ చట్టం తీసుకురావాలని, ఆసుపత్రుల్లో సెక్యూరిటీ సిబ్బందిని మరింతగా పెంచాలని డిమాండ్లుగా భారతీయ వైద్యులసంఘం (ఐఎంఏ) డిమాండ్లుగా ప్రభుత్వానికి నివేదించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షలమందికిపైగా వైద్యులే కాకుండా జూనియర్ డాక్టర్లు, ట్రైనీ డాక్టర్లు నర్సింగ్ సిబ్బంది మొత్తం ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆరురోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందన లేదని ఆగ్రహించిన వైద్యులు ఒకరోజు సమ్మెలోకి వెళ్లారు. సర్జన్ల అసోసియేషన్లు, డెంటల్, డయాగ్నస్టిక్స్, రేడియాలజిస్టులు, సైకాలజిస్టులు మొత్తం ఈప్రదర్శనలో పాల్గొన్నారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్దకూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఐఎంఏ అధ్యక్షుడు ఆర్‌వి అశోకన్ మాట్లాడుతూ దేశంలోని వైద్యసేవలరంగంలో ఇదే అతిపెద్ద షట్‌డౌన్ అని వెల్లడించారు. 24గంటల నిరసనప్రదర్శన 90శాతం విజయవంతం అయిందని ఆయన అన్నారు. కాగా దేశంలోని కార్పొరేట్ ఆసుపత్రులు కూడా నిరసనలకు మద్దతుగా నిలిచారు. ప్రపంచస్థాయి వైద్యసంఘాలన్నీ కూడా మాకు మద్దతుగా నిలవడం ఈ సీఎమ్మెల్ చర్యపై వెల్లువెత్తిన నిరసన అని ఆయన అన్నారు. అంతేకాకుండా కేంద్రానికి సైతం లేఖరాస్తున్నామని, వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉంటే డాక్టర్ల సమ్మెతో ఢిల్లీలోని ప్రధాన ఆసుపత్రులన్నింటిలోను ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి. గురుతేజ్‌బహదూర్, రామ్‌మనోహర్ లోహియా, డిడియు ఆసుపత్రులతోపాటు ఎయిమ్స్‌లో కూడా తమ నిరసనలు కొనసాగించారు. జార్ఖండ్‌లో అయితే అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లోను బయటిపేషెంట్ సేవలు నిలిచిపోయాయి. రాంచీలో వివిధ వైద్యసంఘాలు ర్యాలీ తీశాయి. అస్సాం వైద్యకళాశాల ఆసుపత్రిలో వైద్యులు నిరసన ప్రదర్శన కొనసాగించారు. ఈశాన్యంలోనే అత్యంత పురాతన ఆసుపత్రిలోకూడా నిరసనలు మిన్నంటాయి. చెన్నైలో వైద్యులు సేవలు బాయ్‌కాట్‌చేశారు. ఔట్‌పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఇదేపరిస్థితికొనసాగింది. ఐఎంఏ ఛండీఘర్ యూనిట్‌లో ఓపిడి సేవలు నిలిచిపోయాయి. బెంగళూరులో సుమారు వెయ్యిమందికిపైగా వైద్యులు ఐఎంఏ ఆఫీసువద్ద నిరసనలోపాల్గొన్నారు. రెసిడెంట్ వైద్యుల పరిస్థితులపై మార్పులు తీసుకురావాలని, వారి జీవన స్థితిగతులు, 36 గంటల షిఫ్ట్‌లు రద్దుచేయాలని, విశ్రాంతికి రక్షణపూర్వక గదులు ఉండాలని ఐఎంఏ డిమాండ్‌చేసింది. ఎక్కువ సిబ్బందిని నియమించి సిసిటివి ఫుటేజి ఉండాలని, ఆసుపత్రులనుసేఫ్‌జోన్లుగా మార్చాలని డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఈ కేసు దర్యాప్తుచేపట్టిన సిబిఐ సుమారు 30 మంది అనుమానితులను గుర్తించింది. వారందరినీ ప్రశ్నించడం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను వైద్యులు ఈనిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు ఒకరోజు సమ్మెలో కూడా పాల్గొనడంతో దేశం మొత్తం ఔట్‌పేషెంట్ సేవలు నిలిచిపోయాయి.

**సమ్మెనిరమించాలని కేంద్రం విజ్ఞప్తి**

వైద్యుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. నిరసన చేపట్టిన వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం కోరింది. దేశంలో సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా వంటివి ప్రబలుతున్న నేపథ్యంలోప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లోకి చేరాలని కోరింది. తాము ఏర్పాటుచేసే కమిటీకి వైద్యవృత్తిలో వైద్యుల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది.43 మంది వైద్యులను బదిలీచేస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈబదిలీలపై యునైటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ తీవ్ర విమర్శలుచేసింది. నిరసనల్లో పాల్గొంటున్నందువల్లనే ఈ బదిలీలుచేసారని ఆరోపించింది. వైద్యురాలి పోస్టుమార్టం మొత్తం మేజిస్ట్రేట్ సమక్షంలోజరిగిందని, వీడియోతీసారని, ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు లేవని ఒకరకంలో సామూహిక అత్యాచారం అన్నవార్తలు వచ్చాయని, ఆమెశరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉన్నట్లు పోస్టుమార్టంలో గుర్తించారని కూడా ప్రచారంచేసారని, ఆమె తల్లితండ్రులు కోర్టులో వేసిన పిటిషన్ ఈ సమాచారానికి మూలం అని కూడా వార్తలు వచ్చాయని కోల్‌కత్తా పోలీస్ చీఫ్ వినీత్‌గోయల్ ప్రస్తావించారు. ఇలాంటి సమాచారం ఎక్కడ దొరుకుతున్నదో తెలియదని, పోస్టుమార్టం రిపోర్టులో ఇలాంటివేమీ లేవని గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించవద్దని ఆయన కోరారు. మృతికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదురాకపోతే అసహజమరణంగానే నమోదుచేస్తారన్నారు. ఫిర్యాదు, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యా, ఆత్మహత్యా అనేది నిర్ధారిస్తారని పోలీస్ చీఫ్ వెల్లడించారు. ఒక్క వలంటీర్‌పేరుమినహా ఇప్పటివరకూ ఏ ఏజెన్సీకూడా ఇతర అనుమానితులపేర్లు రికార్డుల్లో చేర్చలేదని, పెద్ద వ్యక్తుల ప్రమేయం అంటూ ప్రచారం వస్తున్నదని అంతా పుకార్లేనని ఆయన అసహనం వ్యక్తంచేసారు.

# పారిశ్రామిక విస్తరణ

>> జరిపి ఒప్పందాలు చేసుకున్నామన్నారు. తాము గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఎఐ,సెమీ కండక్టర్ల తయారీలో దిగ్గజ సంస్థలైన మూడు పరిశ్రమల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు 50కి పైగా సమావేశాల్లో పాల్గొన్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సెమీ కండక్టర్ల తయారీలో దిగ్గజ సంస్థలతో గంటలకొద్దీ చర్చలు జరిపామని తెలిపారు. ఫ్యూచర్ సిటీతో పాటు స్కిల్స్ యూనివర్సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ పునరుజ్జీవనం గురించి చర్చించామన్నారు. తాము తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రమోట్ చేశామని, హైదరాబాద్ 4.0 విజన్ని అమెరికన్ వాణిజ్య సంస్థలతో పంచుకున్నామన్నారు. వివిధ కంపెనీలతో ఒప్పందాలు అమలు చేసేందుకు స్పెషల్ సెల్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని, బీఆర్‌ఎస్ నేతల బంధువులు వచ్చినా స్వాగతిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కొత్త పరిశ్రామిక పాలసీ తీసుకొస్తామని, చిన్న,మధ్య తరగతి పరిశ్రమల ఏర్పాటు కోసం కూడా విధానాన్ని తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వంలో చిన్న,మధ్య తరగతి పరిశ్రమల ప్రోత్సాహానికి పాలసీ తీసుకురాలేదని, తాము ఈసారి తీసుకొస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో ఉన్న ఐటీ,ఇండస్ట్రీస్ పాలసీలో ఏమైనా ఉపయోగపడే విధంగా ఉంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పెట్టుబడుల్లో కేవలం 30శాతం మాత్రమే ఆచరణలోకి వచ్చాయని, మిగతా వాటి విషయంలో తాము వ్యతిరేకంగా లేమన్నారు. అప్పుడు ఒప్పందం చేసుకున్న కంపెనీలకు సహకారం అందిస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు ముందుకు వచ్చినా ఆహ్వానిస్తామన్నారు.బిఆర్ఎస్ నేతల బంధువులు వచ్చినా స్వాగతిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ యువతకు ఉపాధి లభించేలా చేసేందుకు భేషజాలు లేకుండా పని చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని, కొన్ని కంపెనీలు వారి విధానాల ప్రకారం ప్లాంట్లను విస్తరిస్తాయని, అంత మాత్రాన రాష్ట్రం నుంచి కంపెనీలు తరలిపోవడం కాదు అన్నారు.

కార్నింగ్ సంస్థ కంపెనీ విస్తరణకు మన రాష్ట్రంతో కొత్తగా ఒప్పందం చేసుకుందని, కాగ్నిజెంట్, అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు తమ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని వివరించారు. జీనోమ్ వ్యాలీలో ఫాల్కనెక్స్ కంపెనీ విస్తరణకు ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మెగా ఆర్ అండ్ డీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని హ్యుందాయ్ కంపెనీ ముందుకు వచ్చిందని తెలిపారు. హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని యంగ్‌వన్ కంపెనీ ముందుకు వచ్చిందని వివరించారు. ఎల్‌ఈడీ ట్రీన్ల ఆర్ అండ్ డి సెంటర్ ఏర్పాటు చేస్తామని సీటెక్ సంస్థ చెప్పిందని వెల్లడించారు. హైదరాబాద్ వరకే కంపెనీలను పరిమితం చెయ్యమని, ద్వితీయ శ్రేణి నగరాల్లో కూడా కంపెనీలు పెట్టేందుకు సానుకూల వాతావరణ కల్పిస్తావమన్నారు.రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని మా ఆలోచన, అదే విషయం కపెంనీలకు తెలియజేశామన్నారు. దావోస్‌లో జరిగిన ఒప్పందాలకు ఒక్కొక్క డిపార్ట్‌మెంట్ సెట్ ఏర్పాటు చేసి ఎంఒయులపై ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని కంపెనీలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తమ విదేశీ పర్యటనపై కొంతమంది సినిమా షో ఫ్లాప్ అయిందని అంటున్నారని, ఫ్లాప్ షో, హిట్ షో అనేది ఎంటర్‌టైన్‌మెంట్ షోలలో ఉంటాయని వ్యాఖ్యానించారు. కెసిఆర్ చైనాకి 15 రోజులు పోయారు. రూ.1000 కోట్ల ఒప్పందం చేసుకున్నారు. కానీ అందులో పెట్టుబడులు వచ్చిన రూ.100 లేదా రూ.200 కోట్లేనని, అయినా మేము ఆయన పర్యటనపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదన్నారు. నెగటీవ్‌గా చూస్తే నెగటీవ్‌గానే కనిపిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఎంఒయులకు పరిమితం కామని, కంపెనీలతో నిత్యం టచ్‌లో ఉంటామన్నారు. టెక్నాలజీ పరంగా ఎవరు ముందుకు వచ్చిన ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేశారు.ఏ కుటుంబం వాళ్లు కొత్త టెక్నాల జీతో వచ్చినా ఎంఒయు కుదుర్చుకున్నామని తెలిపారు. దక్షిణ కొరియాలో దాదాపు 12 సంస్థలతో చర్చలు జరిపాం. ఎఐ,ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై చర్చించాం. మూసీ పునరుజ్జీవనం కోసం కొన్ని అధ్యయనాలు చేశాం. మూసీ సుందరీకరణపై ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో చర్చించాం. అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌లను కలుసుకున్నామన్నాం, రాష్ట్రంలో బయోడిజైర్ సిటీని ఏర్పాటు చేయాలని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని కోరాం' అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.



దేశంలో మంకీఫాక్స్ విస్తరణపై న్యూఢిల్లీలో శనివారం సమీక్ష చేస్తున్న కేంద్ర వైద్య మంత్రి నడ్డా

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హడ్కో చైర్మన్ మర్యాదపూర్వక భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు17:** హౌజింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(హడ్కో) చైర్మన్ సంజయ్ కులక్షేత్ర తన హైదరాబాద్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో శనివారం సాయంత్రం కశారు. కొద్దిసేపు వారిద్దరు చర్చలు చేశారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ముఖ్యమంత్రి ఆలోచనలు చేస్తున్న నేపథ్యంలో హడ్కో చైర్మన్ కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నగర అభివృద్ధికి ప్రపంచబ్యాంక్ నుంచి ఆర్థిక సాయాన్ని కోరినట్లు మున్సిపల్ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇటీవల వెల్లడించారు. ఇదే తరహాలో హడ్కో నుంచి కూడా సిటీ డెవలప్‌మెంట్ కోసం రుణాన్ని తీసుకునే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి సమయంలో హడ్కో చైర్మన్ సంజయ్ కులక్షేత్ర,సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావడం గమనార్హం.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 258682
2nd Prize Rs.7000/- 56533
3rd Prize Rs.3500/-
02431 03983 38266 43391 47129
50146 51931 52109 61700 70255
4th Prize Rs.200/-
0937 0971 1209 3972 5170
6049 6869 8387 8579 8633
5th Prize Rs.100/-
0413 0968 2201 2473 2608
6603 7961 8430 8454 9857
6th Prize Rs.50/-
0141 1646 2879 4901 7373 8776
0180 1675 2924 4945 7424 8780
0186 1697 2948 5312 7448 8937
0217 1704 3053 5480 7509 8941
0231 1738 3212 5926 7662 9135
0272 1829 3258 6066 7705 9184
0291 1858 3350 6124 7706 9234
0321 1916 3474 6310 7735 9265
0385 2014 3491 6481 7747 9319
0504 2078 3707 6486 8292 9376
0661 2126 3918 6575 8381 9661
0875 2150 4019 6641 8398 9696
0927 2274 4464 6719 8528 9727
1213 2292 4494 6784 8602 9810
1235 2394 4528 6830 8619 9837
1371 2403 4576 7046 8624
1542 2406 4847 7185 8627

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 793877
2nd Prize Rs.7000/- 44551
3rd Prize Rs.3500/-
06556 08474 08898 08999 12964
24050 34354 46445 60937 91403
4th Prize Rs.200/-
0446 2360 2436 4088 4623
4837 6332 7031 7136 8909
5th Prize Rs.100/-
0624 0804 1145 1628 3038
3355 4498 5523 8744 8816
6th Prize Rs.50/-
0188 2578 3567 5214 6836 8686
0286 2593 3661 5297 6957 8746
0430 2619 3701 5475 6970 8837
0438 2631 3786 5480 7051 8960
0844 2821 3878 5584 7074 8981
0896 2864 4082 5613 7107 9032
1104 2881 4271 5867 7130 9035
1114 3051 4544 5987 7179 9109
1163 3185 4625 6032 7251 9416
1562 3195 4686 6299 7336 9600
1681 3294 4700 6315 7392 9640
1739 3314 4896 6335 7453 9688
1822 3319 4959 6344 7786 9707
1845 3322 5027 6640 7842 9736
2233 3373 5032 6685 8295 9903
2478 3451 5099 6700 8331
2560 3566 5196 6829 8592

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 243136
2nd Prize Rs.7000/- 65385
3rd Prize Rs.3500/-
07632 10760 21266 46439 50721
51892 66990 68083 77169 98821
4th Prize Rs.200/-
1575 2084 2607 3597 3605
3693 4252 6025 7528 9539
5th Prize Rs.100/-
0026 0242 0920 2874 4607
5312 6024 6299 9253 9921
6th Prize Rs.50/-
0140 1751 3161 5353 7241 8826
0206 1868 3169 5440 7263 9070
0279 2028 3347 5548 7321 9210
0291 2222 3614 5617 7401 9286
0336 2356 3639 5802 7490 9344
0432 2359 3862 5885 7677 9346
0455 2805 4199 6119 7895 9370
0625 2812 4343 6213 7938 9381
0658 2936 4518 6266 7947 9569
0668 2950 4611 6363 7965 9572
0764 3044 4722 6474 8087 9619
0821 3052 4723 6495 8217 9667
0831 3060 5066 6609 8622 9717
0913 3123 5131 6673 8692 9726
1005 3141 5153 6856 8704 9870
1029 3153 5162 6883 8756
1668 3157 5170 7078 8807

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 824812
2nd Prize Rs.7000/- 74258
3rd Prize Rs.3500/-
18734 20577 21491 30659 55143
66998 76664 91933 95040 99800
4th Prize Rs.200/-
0742 1241 2024 3460 5041
5657 6297 7312 8749 8970
5th Prize Rs.100/-
1763 2185 2347 4549 4683
5943 6911 7209 7804 9697
6th Prize Rs.50/-
0307 2019 4327 5877 7342 8447
0339 2239 4337 5990 7347 8615
0642 2243 4342 6162 7387 8620
0754 2407 4414 6342 7422 8781
0769 2410 4548 6361 7488 8786
0861 2730 4645 6448 7601 8848
0916 2751 4733 6453 7709 9120
1129 2897 4835 6587 7735 9180
1250 3122 4993 6653 7761 9274
1347 3292 5025 6838 7762 9506
1438 3298 5059 6848 7816 9519
1570 3313 5060 6890 7850 9576
1604 3353 5231 7080 7882 9578
1646 3557 5244 7086 8100 9699
1673 3784 5468 7116 8175 9847
1737 4275 5508 7230 8241
1858 4294 5817 7301 8348

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 133999
2nd Prize Rs.7000/- 32821
3rd Prize Rs.3500/-
05656 09486 14038 24029 39619
57643 65259 66913 89445 91752
4th Prize Rs.200/-
1378 2690 3210 3862 5738
5850 6485 7869 8435 9174
5th Prize Rs.100/-
0544 2026 2783 3149 4027
6852 7282 8598 9419 9939
6th Prize Rs.50/-
0059 1521 3332 5209 7018 8337
0106 1635 3401 5295 7056 8516
0153 1900 3441 5357 7120 8713
0234 1993 3475 5436 7141 8766
0345 2018 3485 5663 7277 8867
0380 2039 3915 5737 7322 8871
0438 2137 4024 5860 7360 9241
0663 2172 4119 5927 7464 9251
0747 2196 4150 5986 7560 9342
0830 2294 4187 6063 7714 9369
0879 2328 4266 6166 7725 9500
0909 2458 4295 6416 7790 9573
1089 2583 4390 6428 7970 9635
1110 3021 4416 6519 8036 9956
1220 3040 4794 6728 8056 9972
1371 3089 4833 6741 8170
1383 3329 5067 6873 8250

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 451905
2nd Prize Rs.7000/- 03127
3rd Prize Rs.3500/-
06712 15139 27976 31111 32492
58868 60404 64951 75692 92650
4th Prize Rs.200/-
0383 1429 3322 3907 5668
7069 7753 9050 9589 9735
5th Prize Rs.100/-
0658 1447 2092 4168 4382
5024 6986 8016 9463 9909
6th Prize Rs.50/-
0009 2516 3632 4810 6215 7621
0101 2763 3634 4811 6295 7908
0162 2838 3831 4903 6316 7952
0190 3014 3979 4953 6326 8314
0203 3040 3987 4960 6368 8349
0290 3125 3999 4984 6385 8486
0639 3147 4053 5052 6551 8525
0905 3148 4060 5070 6789 8706
0938 3260 4072 5331 7072 9047
1071 3272 4208 5542 7110 9290
1259 3273 4223 5637 7241 9547
1321 3338 4433 5738 7312 9785
1427 3362 4531 5910 7409 9805
1645 3457 4653 5973 7447 9860
1657 3527 4670 5992 7485 9873
1779 3553 4699 6059 7582
2301 3606 4738 6091 7607

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 551826
2nd Prize Rs.7000/- 31197
3rd Prize Rs.3500/-
17723 20113 30449 45879 72591
73408 85768 86661 93385 98004
4th Prize Rs.200/-
0104 0191 0531 0921 3575
5178 8025 9211 9765 9977
5th Prize Rs.100/-
1267 1373 3700 3741 4750
5363 5719 6345 7318 8567
6th Prize Rs.50/-
0037 1311 3374 5362 6704 8601
0065 1629 3397 5442 6742 8610
0089 1655 3435 5508 6911 8654
0097 1808 3461 5609 7149 8790
0103 1885 3636 5661 7151 8848
0169 2004 3920 5724 7188 8992
0215 2154 4046 5831 7224 9050
0385 2313 4067 5846 7250 9104
0460 2375 4071 5923 7352 9334
0489 2379 4096 5978 7382 9397
0556 2586 4192 6049 7402 9479
0685 3074 4202 6129 7474 9623
0711 3174 4463 6263 7518 9833
0818 3249 4655 6432 7713 9840
0979 3259 4777 6464 7800 9845
1237 3298 5008 6582 8136
1292 3323 5140 6659 8416

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 838267
2nd Prize Rs.7000/- 69902
3rd Prize Rs.3500/-
10188 17441 47092 52474 56988
59930 62851 83748 94401 96593
4th Prize Rs.200/-
0183 0184 0247 3544 5390
5419 6563 9151 9446 9991
5th Prize Rs.100/-
0875 0922 1121 1552 2230
2291 3990 7331 9193 9429
6th Prize Rs.50/-
0036 1450 3210 5038 7255 8455
0272 1528 3241 5357 7277 8561
0279 1539 3283 5401 7326 8728
0337 1759 3418 5497 7458 8733
0400 1964 3443 5655 7471 8793
0460 2209 3445 5663 7517 8874
0738 2260 3458 6185 7560 9138
0799 2279 3613 6259 7628 9288
0811 2418 3763 6270 7649 9294
0815 2459 3776 6276 7687 9359
0846 2641 4047 6395 8075 9548
0871 2703 4343 6547 8155 9691
0880 2786 4446 6724 8246 9708
1016 2892 4466 6732 8247 9786
1197 2968 4574 6793 8307 9981
1224 2977 4749 6871 8398
1435 3118 5035 7212 8420

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 777447
2nd Prize Rs.7000/- 84155
3rd Prize Rs.3500/-
03061 07820 12428 38518 55050
70412 86366 88770 92928 98932
4th Prize Rs.200/-
0295 3040 4426 4593 5881
6076 6401 7310 8243 9166
5th Prize Rs.100/-
0609 1312 1898 2649 2799
3102 4060 4222 8541 9587
6th Prize Rs.50/-
0199 2302 3852 5550 6711 8484
0365 2339 3938 5629 6787 8554
0419 2376 4122 5634 6822 8652
0523 2430 4231 5722 6836 8656
0557 2469 4477 5764 6919 8743
0596 2573 4561 5776 7189 8844
0619 2599 4564 5840 7320 9301
0759 2709 4900 5880 7363 9326
0817 3254 4964 6089 7425 9360
0866 3299 4985 6129 7478 9438
1313 3309 5007 6209 7514 9495
1330 3311 5020 6309 7749 9521
1482 3326 5145 6397 7975 9842
1602 3355 5332 6429 7976 9862
2101 3593 5353 6554 8116 9982
2120 3636 5371 6656 8410
2128 3810 5460 6685 8455

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 772983
2nd Prize Rs.7000/- 53338
3rd Prize Rs.3500/-
06720 14829 19232 30621 33119
52782 53743 54764 60527 85983
4th Prize Rs.200/-
0323 0751 0759 1055 2020
2808 3035 4783 6573 6710
5th Prize Rs.100/-
0325 1972 2209 2380 4919
6775 8387 8954 9347 9771
6th Prize Rs.50/-
0007 1723 3877 5251 6590 8619
0024 1840 4185 5317 6799 8658
0172 1935 4263 5462 6827 8758
0178 1965 4270 5676 6860 8805
0213 2011 4296 5691 7172 8817
0246 2144 4316 5741 7264 9012
0350 2373 4346 5757 7400 9267
0482 2493 4348 5804 7414 9384
0499 2742 4416 5956 7668 9443
0919 3001 4762 6037 7723 9530
0960 3050 4811 6149 7794 9656
1029 3057 4847 6176 7828 9742
1073 3087 4884 6243 7884 9798
1103 3363 4914 6329 7892 9963
1345 3517 5077 6466 8064 9995
1471 3546 5152 6472 8087
1519 3602 5200 6572 8127

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 347668
2nd Prize Rs.7000/- 93882
3rd Prize Rs.3500/-
14591 25707 36465 36811 47942
58235 58694 69454 71210 93103
4th Prize Rs.200/-
0381 2738 3977 4444 4596
4793 5512 6600 8086 8503
5th Prize Rs.100/-
0922 1387 1647 1670 3439
3590 4298 5277 9444 9722
6th Prize Rs.50/-
0000 1514 3016 4838 6673 8237
0068 1572 3163 4921 6769 8238
0120 1720 3196 5068 6794 8283
0238 1775 3204 5160 6816 8489
0402 2093 3315 5336 6910 8508
0437 2277 3338 5593 7125 8736
0673 2337 3483 5744 7314 8845
0937 2473 3506 5753 7497 8866
0952 2519 3511 5972 7504 9277
1032 2528 3515 6036 7509 9416
1193 2537 3600 6045 7633 9488
1237 2683 3614 6196 7766 9616
1280 2767 3901 6249 7820 9933
1366 2818 4237 6263 7842 9948
1419 2876 4437 6330 7892 9996
1463 2912 4569 6578 8135
1492 3011 4595 6641 8198

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 135800
2nd Prize Rs.7000/- 57630
3rd Prize Rs.3500/-
13386 24852 35419 46205 57376
68406 68749 79836 81880 92843
4th Prize Rs.200/-
0373 0392 1683 1975 4052
5015 5435 6906 7125 8000
5th Prize Rs.100/-
0171 2119 3056 3151 3472
3917 6942 7680 8441 8488
6th Prize Rs.50/-
0034 1451 2581 4223 6433 8203
0053 1622 2600 4268 6464 8241
0201 1729 2730 4309 6513 8392
0297 1746 2753 4565 6653 8424
0529 1796 2788 4566 6739 8709
0546 1838 2824 4711 6880 8846
0632 2006 3007 4967 7167 8886
0693 2010 3009 5030 7182 9161
0702 2126 3198 5121 7358 9194
0843 2140 3244 5404 7401 9267
0849 2141 3398 5699 7554 9296
0854 2182 3528 5985 7676 9599
1019 2183 3746 6013 7933 9877
1052 2243 3908 6074 8026 9882
1142 2312 4061 6151 8032 9946
1180 2386 4068 6357 8180
1215 2523 4161 6407 8190


# రుణమాఫీకి 'స్పెషల్ డ్రైవ్'

>> ప్రకారం చివరి విడతలో... రూ.2లక్షలకు మించి రుణాలున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుంది. అంటే ఉదాహరణకు ఒక రైతుకు రూ.2.10 లక్షల రుణముంటే అదనంగా ఉన్న రూ.10వేలు బ్యాంకులో జమ చేస్తే... ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.2లక్షలు బ్యాంకులో జమ చేస్తుంది. వీరిని కలుపుకుంటే రుణమాఫీ మొత్తం మరింత పెరుగుతుంది. అర్హులైన రైతులందరికీ పూర్తిగా రుణ విముక్తి అవుతుంది. ఇప్పటి వరకు రూ.2లక్షల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది.బ్యాంకు ఖాతాలు,ఆధార్ నెంబర్లు,పాస్ బుక్ సరిగ్గా,స్పష్టంగా ఉన్న ప్రతి రైతు కుటుంబానికి ఈ రుణమాఫీ జరిగింది. కాగా, బ్యాంకులో టెక్నికల్ కారణాలతోనూ దాదాపు 22వేల ఖాతాల్లో వేసిన డబ్బులు కూడా వెనక్కి వచ్చాయి. వీటిలో ఉన్న చిన్నచిన్న తప్పులను గుర్తించి రాష్ట్ర వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు సరి చేస్తుంది. ఇప్పటికే 8వేల ఖాతాలకు తిరిగి డబ్బులు జమ చేసింది.

కాగా, అర్హతలు ఉండి ఇంకా రుణమాఫీ పొందని రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. రుణమాఫీకి అన్ని అర్హతలున్నా.... రైతుల అకౌంట్లలో డబ్బులు జమ కాకపోవడానికి కొన్ని కారణాలు ఉంటాయి. అవేంటంటే... రేషన్‌కార్డులు లేకపోవడంతో ఫ్యామిలీ నిర్ధారణ కాకపోవడం,ఆధార్ కార్డులో తప్పులు,బ్యాంక్-ఆధార్ వివరాల్లో తేడాలు,పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవడం,అసలు-వడ్డీ లెక్కల్లో తేడాల కారణంగా చాలా మందికి రుణమాఫీ కాలేదు. అయితే,వీరికి న్యాయం చేయడానికి ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించనుంది. ఈ మేరకు వ్యవసాయ శాఖ జూలై 15న జారీ చేసిన జీవో నంబర్ 567కు అనుబంధంగా రాష్ట్ర ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఇందులో ఫిర్యాదుల నమోదు,పరిష్కారానికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు, సూచనలు చేసింది. స్పెషల్ డ్రైవ్ బాధ్యతలను మండల వ్యవసాయ అధికారులకు(ఎంఏవో) అందజేస్తూ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రుణమాఫీ కానీ వారి ఇంటికి వెళ్లి తప్పులను సరి చేసి క్రాప్‌లోన్ వీవర్(సీఎల్‌డబ్ల్యూ) పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. డైలీ సాయంత్రం 5 గంటలకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి,మండలాల వారీగా ఫిర్యాదుల సంఖ్య,రోజువారీ నివేదిక అందిస్తారు. ఆధార్ కార్డులో ఏమైనా తప్పులుంటే, రైతుల వద్దకు వెళ్లి ఆధార్ తీసుకుని,పోర్టల్‌లో సరైన కాపీని అప్‌లోడ్ చేస్తారు. ఓటరు కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,రైతు రేషన్ కార్డు వంటి ఇతర గుర్తింపు పత్రాలను రైతుల నుంచి సేకరించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఒకవేళ రేషన్ కార్డు లేక కుటుంబ నిర్ధారణ కాకపోతే మండల వ్యవసాయాధికారి రైతుల ఇంటికి వెళ్లాలి, రైతు తెలిపిన కుటుంబ వివరాలును నిర్ధారించి పోర్టల్ అప్‌లోడ్ చేయాలి. ఒకవేళ రైతుకు పట్టాదారు పాస్‌బుక్ లేదని పోర్టల్‌లో చూపిస్తే... రైతు దగ్గర నంచి పట్టాదారు పాస్‌బుక్ తీసుకొని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. అలాగే ఆధార్‌కార్డ్‌లోని పేరు,లోన్ ఖాతాలోని పేరులో తేడాలుంటే, అధికారులు రైతుని గుర్తించి,లోన్ తీసుకున్న వ్యక్తి అధార్ నెంబర్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. తీసుకున్న రుణం,వడ్డీ మొత్తంలో తేడాలొస్తే, రైతు నుంచి దరఖాస్తు తీసుకోవాలి. రుణం ఎంత తీసుకున్నారు? ఎప్పుడు తీసుకున్నారు? వడ్డీ ఎంత అయింది? అసలు-వడ్డీ కలిపి మొత్తం ఎంత అనే వివరాలను పేర్కొంటూ పోర్టల్‌లో అధికారులు అప్‌లోడ్ చేయాలి. తప్పులను సరిదిద్దమని సంబంధిత బ్యాంకులకు వివరాలను పంపించాలి. కాగా,నెల రోజుల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులన్నింటినీ వ్యవసాయ శాఖ పరిష్కరిస్తుంది.

# స్కిల్ వర్సిటీలో దసరా నుంచి కోర్సులు

>> ప్రారంభం తదితర అంశాలపై శనివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్‌రంజన్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రవెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శి శేషాద్రి, టిఎస్‌ఐఐసి ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైఎస్ చైర్మన్ ప్రొ.వెంకటరమణ, శ్రీనివారాజు, వీపీఎల్ఎస్ సుబ్బారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారన్నారు. ఈ నిర్మాణ పనులు ముగిసేంతవరకు ఈ యూనివర్సిటీని తాత్కాలిక భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాగానీ, నాక్, నిథమ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ యూనివర్సిటీ చైర్ పర్సన్‌గా ఆనంద్ మహీంద్రాను, కో చైర్మన్‌గా శ్రీనివాస సి రాజును నియమించినట్లు వివరించారు.

ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీల భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపిస్తున్నాయని, దాదాపు 20 కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించగా, తొలుత స్కూల్ ఆఫ్ కామర్స్, లాజిస్టిక్, రిటైల్ విభాగంలోనూ సర్టిఫికెట్ కోర్సులు, డిప్లామా కోర్సులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ విభాగాల్లో శిక్షణ నిమిత్త దేశంలోని ప్రముఖ కార్పోరేట్ సంస్థలైన ఎస్‌బిఐ, నాక్, డా.రెడ్డీస్, టివిఎజిఎ, ఆదానీలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని, వీరితో పాటు సిఐఐ సైతం ముందుకు వచ్చిందని వెల్లడించారు. ఈ యూనివర్సిటీ సంబంధించిన లోగోను వెబ్‌సైట్‌ను ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ యూనివర్సిటీ కోర్సు పూర్తిచేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో కూడిన ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 18-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి రా.3.05,
ఉత్తరాషాఢ ఉ.10.14,
వర్జ్యం మ.1.53-3.21
దు.ఉ.4.54-5.45,
శుభసమయం : ఉ.4.20-5.00,
సా.6.35-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభ సాటిగా సాగుతాయి.

**మిథునం:** రుణబాధలు తొలగుతాయి. ప్రత్యర్థులపై పట్టు సాధిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఇంటాబయటా మీదే పైచేయిగా వుంటుంది. ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. అనుకున్నది సాధిస్తారు.

**మీనం :** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరలో తెలంగాణ స్పోర్ట్స్ వర్సిటీ

>> స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' అనే పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనువైన స్థలంగా ప్రస్తుతం హకీంపేటలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లేదా గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలిస్తున్నారు. సదరు క్యాంపస్‌ను ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలుండేలా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల దక్షిణ కొరియాలో పర్యటనలో సియోల్‌లోని కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీగా ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్స్ సాధించనవే కావడం గమనార్హం. ఈ యూనివర్సిటీలో శిక్షణ పొంది,పారిస్ ఒలింపిక్స్‌లో అర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ లిమ్ సి-హైయోన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పర్యటనలో కలిసి అభినందించారు. భవిష్యత్ ఒలింపిక్ ఛాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా తెలంగాణ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతా: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు17:** ఈనెల 24న తెలంగాణ మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లో రాష్ట్రంలో మహిళలపై జరిగిన అన్ని ఘటనల వివరాలు కమిషన్‌కు తెలియజేస్తానని చెప్పారు. బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, మహిళా ఎమ్మెల్యేలను సిఎం,కాంగ్రెస్ నేతలు అన్న మాటలను కూడా మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కెటిఆర్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈనెల 24న ఉదయం 11 గంటలకు వ్యక్తిగతంగా కమిషన్ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించింది. ఈ మేరకు కమిషన్ ఎక్స్ వేదిక ద్వారా వెల్లడించింది.

## ఢిల్లీలో కలకలం!

# గోడదూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఢిల్లీలో ఓ యువకుడు గోడదూకి పరిసరాల్లోకి వెళ్లేం దుకు ప్రయత్నిం చడం తీవ్ర కలకం రేపింది. పార్లమెంటట్‌లో మరోసారి భద్రతా వైఫల్యఘటన కలకలం సృష్టి స్తోంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడదూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. ఈ ఘ టన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఓ యువ కుడు మధ్యాహ్నం 3గం. ప్రాంతలో 20 ఏళ్ల వయసున్న ఓ యువకుడు ఇంతియాజ్ ఖాన్ మార్గ్‌వైపు ఉన్న గోడదూకి పార్లమెంట్ అనెక్స్ భవనం పరిసరాల్లో ప్రవేశించాడు. అతడి గమనించిన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది వెంటేనే క్షణ్ణంగా తనిఖీచేశారు. నిందితుడి వద్ద ఎలాంటి ఆయుధాలు లేవని నిర్ధారించుకున్న తర్వాత ఢిల్లీ పోలీ సులకు అప్పగిం చారు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా పోలీసులు గుర్తించారు. ఎత్తుగా ఉన్నగోడను అతడు ఎలా ఎక్కాడు? ఎందుకు పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించడన్నది దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా గుర్తించినట్లు పోలీసులు సీసీ పుటేజ్‌ను పరిశీలిస్తు_న్నామని తెలిపారు. గతేడాది పార్లమెంట్ శీతాకాల సమవేశాల వేళ లోక్‌స భలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌పైఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు అయిఏఅ డిసెంబర్13న ఈ ఘటన చోటు చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది లోక్‌సభ పబ్లిక్ గ్యాలరీలో కూర్చున్న ఇద్దరు యవకులు సభలోకిదూకి గందరగోళం సృష్టించారు. రంగు పొగను వదిలి భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించి భద్రతన పర్యవేక్షిస్తున్నారు.



## తుర్కియే పార్లమెంటులో తన్నుకున్న ఎంపిలు

### ఇద్దరు ఎంపిలకు తీవ్ర గాయాలు

**అంకారా, ఆగస్టు 15:** తుర్కియే పార్లమెంటులో ఎంపిలు తన్నుకున్నారు. అధికారప్రతిపక్ష ఎం పిలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులవర్షం కురిపిం చుకున్నారు. దీనితో అధికార పార్టీకి చెందిన ఒక మహిళా ఎంపితోపాటు ప్రతిపక్షనేత ఒకరు కూడా గాయాలపాలయ్యారు. 2013లో తుర్కియే ప్రధానిగా ఉన్న ఎర్డోగాన్ పాలనను వర్కర్స్ ప ఆర్టీ ఆఫ్ తుర్కియే అధినేత క్యాన్ అటలే అనేకసార్లు సవాల్‌చేసారు. దీనితో 2013లో ఎర్డొగన్ పాలనకు వ్యతిరేకంగాప లుమార్లు నిరసనలు కూడా జరిగాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు కారణం క్యాన్ అటలే అని పేర్కొంటూ తుర్కియే కోర్టు 2022లో ఆయనకు 18 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ప్రస్తుతం ఆయన జైలుశిక్షఅనుభవిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగినె న్నికల్లో క్యాన్ అటలే పార్లమెంటు డిప్యూ టీగా ఎన్నికయ్యారు.దాంతో పార్లమెంటుకు హాజ రయ్యేందుకు తనకు అవకాశం ఇవ్వాలని తన పదవీకాలం ముగిసిన వెంటనేమళ్లీ జైలుకు వస్తానని ఇటీవలే ఆయన కోర్టును ఆశ్రయించారు. దీనితో కోర్టు అటలేకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై పార్లమెంటులో కూడా చర్చజరిగింది మాటమాట పెరిగి అధికార విపక్ష ఎంపీలు ఒకరిపై ఒకరు దాడులుచేసుకున్నారు. ఎంపిలు రక్తం వచ్చేలా కొట్టుకున్నారు. ఇద్దరు ఎంపీలకు తీవ్రగాయాల య్యాయి. ఈ ఘర్ష ణలపై ప్రతిపక్ష పార్టీనేత ఓజ్‌గుర్ ఓజెల్‌మా ట్లాడుతూ ఎంపీలు కొట్టుకోవడం సిగ్గుచేటని అన్నారు. పార్లమెంట్‌లో ప్రజాప్రతినిధులు ఇలా దాడులుచేసుకోవడం ఏంటని నేలపై రక్తం పారుతోందని అన్నారు. కనీసం మహిలా ఎంఎ లని కూడా చూడకుండా కొడుతున్నారని విమ ర్శించారు. ఇక తుర్కియే చట్టసభలో సభ్యులు ఇలా దాడులు చేసుకోవడం ఇదేమీ కొత్తకాదు. గతంలో కూడా పలు సందర్భాల్లో ఎంపిలు బాహా బాహీకి దిగి కొట్టుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి.




వెంకటాపూర్‌లోని ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య విద్యార్థులు

## వైద్య విద్యార్థినిపై దాడికి నిరసన..వైద్య సేవలు బంద్

**ఘట్‌కేసర్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** కోల్‌కత్తాలోని ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో వైద్యవిద్యార్థినిపై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం వైద్యసేవలు నిలిపివేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని నీలిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్, నీలిమ ఆసుపత్రి వైద్య విద్యార్థులు అవుట్ పెషెంట్ సేవలు నిలిపివేసి నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. నీలిమ మెడికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు బ్యాన ర్లతో మృతురాలి కుటుంబానికి న్యాయం చేయా లని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. కోల్‌కత్తాలోని వైద్యకళాశాలలో జరిగిన సంఘటన అమానవీయమని ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, దో షులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనం తరం ఆసుపత్రిలో కొవ్వొత్తులు వెలిగించి మృతు రాలికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మం లో వైద్యవిద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్లకు ఆ జిల్లాలు అనువు కాదు

### ప్రత్యమ్నాయ జిల్లాలు సూచించిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త :** రాష్ట్రంలో విండ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సం బంధించి తొలుత ప్రతిపాదించిన జిల్లాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సర్కార్ విజ్ఞప్తి చేసింది. గతంలో ప్రతిపాదించిన నాలుగు జిల్లాలు విండ్ సోలార్ ప్లాంట్ల ఏర్పా టుకు అనువు కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని రాష్ట్రప్ర భుత్వం నిర్ణయించినట్లు తెలియవచ్చింది. రాష్ట్రం లోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 19 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన విండ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణానికి గాను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ గతంలోనే గుర్తించింది. ఈ నేపథ్యంలో సంబం ధిత జిల్లాల్లో కొత్తప్లాంట్లను నిర్మించాలని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల లేఖ రాసింది.దీంతో రాష్ట్ర విద్యుత్ శాఖ అధికా రులు ఆయాజిల్లాలను పరిశీలించి, విండ్ సోలార్ విద్యుత్‌కు ఈజిల్లాలు అనువైనవి కావని తెలి పింది.వీటిస్థానంలో కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, గద్వాల, ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను సూచించింది.

## పాక్షిక రుణమాఫీ చేసినందుకు సిఎం క్షమాపణ చెప్పాలి: హరీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, ఆగస్టు17:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన చరిత్ర తెలు సునని, అలాగే సిఎం రేవంత్‌రెడ్డి చరిత్ర కూడా తెలుసునని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు రుణ మాఫీ పాక్షికంగ చేశామని ప్రభుత్వం చెబితే అం గీకరిస్తామని,కానీ పూర్తి చేశామంటే ఒప్పుకునేది లేదన్నారు. రుణమాఫీకి రూ.31వేల కోట్లు అవ సరమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత రూ.17వేల కోట్లు మాత్రమే చేసిందన్నారు. రైతు లకు రూ.14వేల కోట్లు కోత పెట్టారని విమ ర్శించారు. రుణమాఫీ పూర్తిగా చేయకుండానే తనను రాజీనామా చేయమని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. క్షమాపణ చెపాల్సింది, రాజీనామా చేయాల్సింది తాను కాదని పాక్షిక రుణమాఫీ చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డి క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీకి సంబంధించి నేరుగా రైతుల వద్దకే వెళ్లి అడు గుదామా? అని ప్రశ్నించారు. అసలు కొడం గల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తామని మాట చెప్పి.. తప్పిందెవరు? అని ప్రశ్నించారు. ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర తనది అన్నారు. రుణమాఫీ సహా ఆరు గ్యారెంటీలు సంపూర్ణంగా అమలు చేస్తే రాజీనామా చేస్తానని చెప్పానని, కానీ ఏదీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి... 26లక్షల మందికి మొండి చేయి చూపిందన్నారు. రుణమాఫీ, 6 గ్యారంటీలు సంపూర్ణంగా అమలు చేస్తేనే రాజీనామా చేస్తానని చెప్పాను, ఆరు గ్యారంటీల సంగతి ఏమో కానీ, రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రుణ మాఫీ సంపూర్ణంగా చేయాలని అడిగితే నన్ను వ్యక్తిగతంగా దూషిస్తున్నారని ఆరోపించారు.

# సింగరేణి విశ్వవ్యాప్తంగా విస్తరించాలి

### విద్యుత్ శాఖ మంత్రి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ విశ్వవ్యాప్తంగా విస్తరించాలని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు సచివాలయంలో శనివారం జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో నైపుణ్యం ఉన్న సింగరేణి ఇతర మైనింగ రంగాల్లోకి విస్తరించాలన్నారు. పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని చెప్పారు. భవిష్యత్‌లో అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో లిథియం వంటి మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టిసారించాలని పేర్కొన్నారు. మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలన్నారు. సింగరేణి తన మనుడగడను కొనసాగిస్తూ ఆస్తులు, సం పదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరు గుతుం దని వెల్లడించారు. రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డిపి ఆర్‌లు రూపొం దిస్తున్నామని, త్వరలో వీటిని ప్రభుత్వానికి సమ ర్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఇంధన కా ర్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సింగరేణి సిఎండి బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను చిత్రహింసలు పెట్టిన హరీష్

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి

**హైదరబాద్,ఆగస్టు 17,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాల నలో సిద్దిపేటలో కాంగ్రెస్ కార్యకర్తలను హరీష్‌రావు ఏజెంట్లుగా ఉండే పోలీసులు చిత్రహింసలు పెట్టేవారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ హరీష్‌రావు ఏజెంటుగా అప్పటి సిఐ సురేందర్‌రెడ్డి ఇప్పుడు డిఎస్‌పిగా ఆసిఫా బాద్‌లో పనిచేస్తుండు మదమెక్కి పనిచేశారని కట్టెలు విరిగేలా కొట్టేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. సిద్దిపేటలో భయానక పరిస్థితులు కల్పించిన సురేందర్‌రెడ్డికి అప్పుడే రేయ్ నీ సం గతిచెబుతా అని వార్నింగ్ ఇచ్చామని చెప్పారు. పదేళ్లలో ప్రజలు, ఉద్యోగులు రైతులు మహిళలు తమ బాధలు చెప్పుకునే పరిస్థితి లేదని ఎంతో దుర్మార్గమైన పాలన చేశారని హరీష్‌రావు మీరు చేసినదానిలో గోరంతకూడా ఇవ్వాల జరగలేదని ఆయన అన్నారు.

నేరెళ్ళలో దళితులు సంసారంకు పనికిరాకుండా కెటిఆర్ కొట్టించారని ఆయన ఆరోపించారు.సిఎం రేవంత్‌రెడ్డికి కొడంగల్ వస్తా అని కెటిఆర్ సవాల్ చేయడం కాదు కెసిఆర్ సవాల్ చేయాలని కోరారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిధులు జమకాలేదని నిజానికి రుణమాఫీ జరిగినట్లే అని ఆయన తెలిపారు. మీసవాల్ నేను స్వీకరిస్తున్నా రుణమాఫీ జరిగిందని నిరూపిస్తాను సిద్దిపేటకు రావాలా సిరిసిల్లకు రావాలా తేల్చుకోవాలని ఆయన కోరారు. మా మంత్రులు తుమ్మల, పొం గులేటి ఉత్తమ్ తీసుకొని వస్తాను అని ఆయన చెప్పారు.రైతు రుణమాఫీపై చర్చచేద్దాం అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు చిన్న ఝు లక్ హరీష్‌రావుకు ఇచ్చారు. అధికారం పో గానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలు చూసి తెగిన గాలిపటంలా హరీష్, కెటిఆర్ పరిస్థితి మారిందని ఎద్దేవా చేశారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులు, దేవాలయాల రక్షణకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

### ధర్నా చౌక్ వద్ద హిందూ సంస్థల ధర్నా




శనివారం ధర్నాచౌక్ వద్ద జరిగిన ధర్నాలో పసంగిస్తున్న చీకోటి ప్రవీణ్

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాల రక్షణ కోసం భారత ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద హిందూ సంస్థలు ధర్నాకు దిగాయి. విశ్వహిందు పరిషత్, హిందు జనజాగృతి సమితి, హెచ్2హెచ్ సంఘటన్, హిందు సంఘటన్ ఏక్తా మంచ్, గ్లోబల్ హిందు హ్యూమన్ రైట్స్ కలెక్టివ్, వానరసేన, భారతీయ సనాతన సంఘ్, రాష్ట్రీయ శివాజీ సేనతో పాటు ఇతర హిందూ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో హిందూ నేతలు చేతన్ గాడి, మోనికారెడ్డి, మాదవి లత, చీకోటి ప్రవీణ్, శశిధర్ రావినూ తలజీ, బైలూరు యోగేష్ ప్రభు, లడ్డుయాదవ్, నితిన్ నందకర్, గోవింద్‌రాజు మహారాజ్, నామ్‌రాంరెడ్డి, వైభవ్ సూర్యాజీ, కరుణసాగర కాశంశెట్టి, శ్రీనివాస్‌చారి తదితరులు ప్రసంగిం చారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హిందువులపై దాడులు, ఇళ్ళు దోచుకోవడం, దేవాలయాలపై దాడులు, విగ్రహా లను ధ్వంసం చేయడం, మహిళలపై దౌర్జన్యాలు వంటి వాటిని ఆపడానికి బంగ్లాదేశ్ సైన్యానికి కఠినమైన సూచనలు ఇవ్వాలని, బంగ్లాదేశ్ రాయబారిని పిలిపించాలని, బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులపై పెరుగుతున్న దాడుల దృష్ట్యా హిందువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి తక్షణ రక్షణ చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు ఐదుకోటల మంది బంగ్లాదేశ్ చొరబా టుదారులు భారతదేశంలోకి ప్రవేశించారని, ఈ సంఘటన తర్వాత, మళ్లీ ఈ చొరబాటుకు అవకాశం ఉన్న దృష్ట్యా భారత సరిహద్దులో కట్టు దిట్టమైన ఏర్పాటు చేశారని, ఈ చొరబాటు దారులందరిని భారత ప్రభుత్వం తరిమికొట్టాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.

## తుమ్మడిహట్టిలో 'వి'ఆకృతిలో బ్యారేజిని నిర్మించాలి

### 54 టిఎంసిల నీటి లభ్యత మాత్రమే ఉంటుంది

### ప్రాణహిత జంతు సంరక్షణకు అడ్డు

### పీసీ ఘోష్ విచారణలో వెల్లడించిన వి.ప్రకాష్

**హైదరాబాద్, ఆగస్టు 17,ప్రభాతవార్త:** తెలంగాణ ఉజ్వల భవిష్యత్ కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని ప్రాణహిత జంతు సంరక్షణ అభయా రణ్యం ముంపు కాకుండా తుమ్మడిహట్టిలో ప్రాజెక్టు నిర్మాణం చేయడం ఎవ్వరికి సాధ్యం కాదని తెలంగాణ రాష్ట్ర జలవనరుల సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాష్ తెలిపారు. శనివారం బిఆర్‌కె భవన్‌లో తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్‌గా వి.ప్రకాశ్ హాజరై జస్టిస్ పిసిఘోష్ కమీషన్‌కు తెలిసిన సమాచారం అం దించారు. తుమ్మడి హట్టివద్దనే బ్యారేజి నిర్మాణం చేపట్టాలని కెసిఆర్ గట్టిగా విశ్వసించారని అయితే ప్రాణహిత నది నీటి వనరుల ఆలంభనగా విభిన్నమైన వృక్ష,జంతుజాలంతో పర్యావరణ పరంగా ప్రత్యేక పరిస్థితులు ఉన్న ఈ ప్రదేశం ముంపుకు గురి చేయడానికి అనేక ప్రతిబంధకాలు దేశంలోని పర్యావరణ ప్రియుల నుంచే కాకుండా విశ్వవ్యాప్తంగా ఉండే పర్యావరణ ప్రియుల నుంచి ఎదురయ్యేవని ఆయన గుర్తుచేశారు. గోదావరి నదికి ఉపనది అయిన ప్రాణహితనది ఒడ్డుననే వైన్‌గంగా అనుకొని తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలుకొని మహారాష్ట్రా వరకు ప్రాణహిత వన్యప్రాణుల అభయారణ్యం దేశంలోనే ప్రధానమైనదని తుమ్మడిహట్టి స్థలమార్పిడికి ఉన్న ప్రధాన ప్రతిబంధాకల్లో ఒకటి కమీషన్‌కు వివరించారు. తుమ్మడిహట్టి వద్ద 54టిఎంసిల నీటిలభ్యత ఉందని ఆధారాలను జస్టిస్‌కు చూపానని ప్రకాశ్‌కు తెలిపారు. మహా రాష్ట్ర సూచించిన ఎత్తులో బ్యారేజి నిర్మాణం చేపట్టిన నీటి లభ్యత ఉంటుందని సిడబ్ల్యూసి ధృవీకరించిందని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ సలహాదారు వెదిర శ్రీరామ్ లాంటి వారు కమీషన్ తప్పదోవపట్టించారని అన్నారు. తుమ్మడి హట్టిలో ఆంగ్ల అక్షరం "వి" రూపంలో బ్యారేజి నిర్మాణం చేపట్టాలని ఇలాంటి ఆకృతిలో కట్టడం సాధ్యం కాదని ఆయన కమీషన్‌కు వివరించారు. అంతేకాదు తుమ్మడిహట్టివద్ద ఆశించిన స్థాయిలో నీటి నిల్వచేయడం కూడా కష్టంగా ఉండేదని అన్నారు. మహారాష్ట్రాకు చెందిన మంచి సాగుయోగ్యమైనభూములు ముంపుకు గురి అయ్యేఅవకాశం ఉండటంతో అక్కడి ప్రభుత్వం ప్రజలు కూడా తుమ్మడిహట్టి ప్రదేశంలోప్రాజెక్టు నిర్మాణంకు తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన తెలిపారు. గోదావరి కృష్ణా బేసిన్‌లో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల 17లక్షల ఎకరాలకు నీరు అందిందని ఆయన తెలిపారు. కాళేశ్వరంలో ఏలాంటి అవినీతి జరుగలేదని తాగు,సాగు వంటి అత్యంత ప్రాధన్యాత కలిగిన భౌతికఅవసరం అని ఇలాంటి ప్రతి అంశాన్ని కాస్టబెనిఫిట్ రేషియోతో ఆర్థిక సంస్థల వలే వాణిజ్య కోనంలో చూడటం అన్ని సమయల్లో ప్రజాప్రభుత్వాలకు సాధ్యం కాదని ఇటీవల దేశరాజధాని ఢిల్లీ లో ఎంత డబ్బులు వెచ్చించినా నీరు దొరకకుండా జనజీ వనం స్థంబించిపోయిన అంశాన్ని కూడా ఆయన తెలిపారు. నీటి సంరక్షణ కోసం ప్రాజెక్టులు నిర్మాణం కాస్టబెనిఫిట్ రేషియోతో ముడిపెట్టడం చూస్తే భవిష్యత్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు అన్నపానీయాలను సమ కూర్చడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. కేంద్రప్రభుత్వం 1969లో డ్రాట్‌ప్రోన్ ఏరియాగా ప్రకటించిన భీదేవవరపల్లి, గంగాధర, సిద్దిపేట,జనగామా, సూర్యాపేట వంటి అనే తెలంగాణలోని బ్లాక్‌సమితిలలో కాళేశ్వరం కార ణంగా గత ఏడేళ్ళు పసిడిపంటలతో తలతూ గాయని,అంతేకాదు డ్రాట్‌ప్రోన్ ఏరియాలో వేసవి లో మనుషులకు జంతుజాలంకు నీటి వసతి కలిగిందని తెలిపారు. కమీషన్ ముందు చెప్పిన అంశాలను అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని జస్టిస్ కోరారని మళ్ళీ 26న సాక్ష్యాలతో కమిషన్ ముందుకు హాజరవుతానని తెలిపారు.

## తెలంగాణ గోయింగ్ గ్లోబల్ పేరుతో 24న సదస్సు

### స్టేట్‌కాన్-2024ను ప్రకటించిన క్రెడాయ్ తెలంగాణ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు17:** రియల్ ఎస్టేట్ రంగ ప్రయోజనాలను కాపాడ టానికి, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందిం చడానికి అంకితమైన తెలంగాణలోని రియల్ ఎస్టేట్ డెవలపర్‌ల అత్యున్నత సంస్థ క్రెడాయ్ తెలంగాణ స్టేట్ కాన్-2024ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. 'తెలంగాణ గోయింగ్ గ్లోబల్' అనే నేపథ్యంతో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఇతర భారతీయ రాష్ట్రాలతో పోటీయే కాకుండా తెలంగాణను గ్లోబల్ ప్లేయర్‌గా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యం, వాటాదారులందరి సమక్షం లో బిల్డర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ సమావేశంలో ప్రస్తావించనున్నారు. ఈ సెమి నార్ ఆగస్టు 20న హెచ్ఐసిసి హైదరాబాద్‌లో జరగనుంది. ఈ సదస్సును సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉండే 900 మంది డెవలపర్లు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో వినూత్న వ్యూహాలు,అభివృద్ధి చెందు తున్న పోకడలు,సహకార అంశాల గురించి చర్చిం చడానికి అందరినీ ఒకచోట చేర్చుతుంది. ఈ సం దర్భంగా క్రెడాయ్ తెలంగాణ చైర్మన్ మురళీకృ ష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ముందు చూపుతో కూడిన నాయకత్వం,2050 లక్ష్యంగా ఆయన తీసుకున్న నిర్ణయాల కారణంగా రాష్ట్రం అసాధారణ వృద్ధిపథంలో ఉందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం కోసం తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంలో వృద్ధి, ఆవిష్కరణలను పెంపొందించడానికి స్టేట్‌కాన్ 2024ను నిర్వహించనున్నామన్నారు. క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఇ.ప్రేంసాగర్‌రెడ్డి మాట్లా డుతూ సిఎం రేవంత్‌రెడ్డి 3రింగ్ నిర్మాణంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే విజన్‌ను వివరించారని,కోర్ అర్బన్ ప్రాంతం ఔటర్‌రింగ్ రోడ్(ఓఆర్ఆర్) వృద్ధికి ఉత్ప్రేరకంగా నిలుస్తుందని, ఓఆర్ఆరన,ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం సెమి అర్బన్‌రీజియన్‌గా అభివృద్ధి చేయబడుతుం దన్నారు. క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఎలెక్ట్ కె.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో డిమాండ్ పెరగడం, తర్వాత రియల్ ఎస్టేట్ ధరలు పెరగడం గమనార్హం, రానున్న పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. క్రెడాయ్ తెలంగాణ సెక్రటరీ జి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ సిబిఆర్‌ఇతో కలిసి తెలంగాణ గోయింగ్ గ్లోబల్ పేరిట ఒక నివే దికను కూడా ఆవిష్కరించనున్నామన్నారు.

## అర్హులకు రుణ మాఫీ కాకుంటే వారికీ చేస్తాం: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** అర్హులైన రైతులకు రుణ మాఫీ కాకపోయినట్లయితే వారు ఆ విషయాన్ని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో రుణ మాఫీకి రేషన్ కార్డు ప్రామా ణికం కాదని స్పష్టం చేశారు. కేవలం కుటుంబ నిర్ధారణకు మాత్రమే దాన్ని పరిగణలోకి తీసు కున్నట్లు చెప్పారు. 2లక్షల రూపాయల లోపు రుణం ఉండి, రేషన్ కార్డు లేనివారు, ఆధార్ వివ రాలు తప్పుగా ఉన్నవారితో పాటు, ఇతర కార ణాలతో రుణమాఫీ వర్తించని వారు వారికి దగ్గర లోని వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూ చించారు. అలాగే రుణ ఖాతాలో నమోదైన పేరు, ఆధార్‌లో పేరుత సరి పోల్చకపోతే ఖాతాదారుని దగ్గర సరైనవివరాలు సేకరించి పోర్టల్‌లో అప్ లోడ్‌చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా బ్యాం కులవద్ద అసలు, వడ్డీల్లో తేడా ఉన్నట్లుయితే సం బంధిత రైతు వ్యవసాయ అధికారికి తెలియచేయా లన్నారు.కాగా మొదటి, రెండవ విడతలో తప్పు లు దొర్లిన 7,925 ఖాతాలను సరిచేసి 44.95 కోట్ల రూపాయలను విడుద చేశామని చెప్పారు. 2 లక్షలకంటే పైన ఉన్న సొమ్మును చెల్లించిన పిమ్మ టవారికి రుణమాఫీచేయడం జరుగుతుందన్నారు.



## అంగన్వాడీ సరకులు నాణ్యత లేకుంటే కాంట్రాక్ట్ రద్దు

### మహిళా సంక్షేమ మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** అంగ న్వాడీ కేంద్రాలకు నాణ్యత లేని వస్తువులను సరఫరా చేసినట్లయితే సంబంధిత కాంట్రాక్టు లను రద్దు చేస్తామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన వస్తువులు, గుడ్లు సరఫరా చేయాలని, లేకపోతే స్వచ్ఛందంగా తప్పుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని పక్షంలో తామే తప్పిస్తామని చెప్పారు. అంగన్వాడీలకు సరఫరా చేస్తున్న కోడి గుడ్లు, తదితర వస్తువల నాణ్యత లోపాలు, నాసిరకంపై వస్తున్న వార్తలపై మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారని, వారికి పోషకాహారం అందించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. గత ప్రభుత్వం హయంలో కాంట్రాక్టు కుదుర్చుకున్న వారే ఇప్పటికీ కోడి గుడ్లు సరఫరా చేస్తున్నారని, వారిని మార్చ లేదని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమి షనర్ కాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ఎర వేసి..డబ్బులు తస్కరించే దొంగ అరెస్టు

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించి ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్,ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఇతనో విచిత్రమైన దొంగ. అమాయకులైన రైతులకు మద్యం ఆశ చూపి..వారి వద్ద నుంచి డబ్బులు ఎత్తుకెళ్ళే వాడు. చివరకు ఈ విచిత్ర దొంగను పోలీసులు పట్టుకున్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వ



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

హించి వివరాలు వెల్లడించారు. జిల్లాలోని కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ లో 2023 సెప్టెంబర్ 11న, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 12న విచిత్ర దొంగకు సంబంధించిన ఫిర్యాదుదారుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. టెక్నికల్ ఆధారాలు, సిసిటివి లను పరిశీలించగా..కోడంగల్ మండలం నాగారం గ్రామానికి చెందిన అడవిమీద నర్సింహులు గా పోలీసులు గుర్తించారు. నింధితుడిని అదుపు లోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటిపడింది. నిందితుడు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్, బషీరాబాద్, నారాయనపేట్ జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి నేరం చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. అమాయక ప్రజలు, రైతులు, సంతకు వచ్చిన రైతులే లక్ష్యంగా చేసుకొని వారికి మద్యం త్రాగించి, దృష్టి మల్లించి నిందితుడు నేరాలను చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నింది తుడు అడవిమీద నర్సింహులు వద్ద నుంచి మూడు కేసులలో 2 తులాల బంగారం, రూ. 95,000 నగదు, ఉపయోగించిన బైక్‌ను సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ కేసును ఛేదిం చిన సిసిఎస్ సీఐ బలవంతయ్య, కరణ్ కోట్ సీఐ ఆశోక్, కరణ్‌కోట్ ఎస్సై విట్టల్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చెన్నయ్యగౌడ్, గోవిందప్ప, కానిస్టే బుళ్ళు కృష్ణరెడ్డి, అంజప్ప, సత్తయ్య, రాఘవేం దర్ రెడ్డి, రామకృష్ణలకు రివార్డ్స్ ఇవ్వడం జరిగిందని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.

## రామగుండం విద్యుత్ ప్లాంట్‌ను పరిశీలించిన జెన్కో డైరెక్టర్

**హైదరాబాద్, ఆగస్టు17,ప్రభాతవార్త:** మూసి వేసిన 62.5 మెగావాట్ల రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని తెలంగాణ జెన్కో డైరక్టర్లు, అధికారులు పరిశీలించారు. దాని స్థానంలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్తగా సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను గూర్చి అధ్యయనం చేశారు. తెలంగాణ జెన్కో సివిల్ డైరక్టర్ హెచ్‌ఆర్ అజిత్, ప్రాజెక్ట్స్ డైరక్టర్ సచ్చితానందతో కూడిన బృందం రామగుండంలో పర్యటించారు. ఒక మెగా వాట్ ప్లాంట్ నిర్మా ణానికి 0.82 ఎకరాల భూమి అవసరం కాగా, 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్ ప్లాంట్ నిర్మాణానికి 650 ఎకరాల భూమి అవసరం ఉం టుందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో రామ గుండంలో 700 ఎకరాల భూమి అందుబాటులో ఉండడంతో కొత్త సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు భూ సమస్య తీరినట్లయింది. అలాగే ఈ ప్లాంట్‌కు కావాల్సి బొగ్గు సింగరేణి నుండి, నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి తీసుకునే అవకాశం ఉన్నట్లు గుర్తించారు.

# సిద్దరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి

## కర్ణాటకలో రాజకీయ ప్రకంపనలు



**బెంగళూరు, ఆగస్టు 17:** ముడా భూముల కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోట్ అనుమతించడంతో ఇపుడు కర్ణాటక రాజకీయాల్లో ప్రకంపనలు రేకెత్తాయి. ముగ్గురు కార్యకర్తలు దాఖలుచేసిన పిటిషన్లను పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతించినట్లు రాజ్‌భవన్ కార్యాలయం వర్గాలు తెలిపాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హైకమాండ్ వద్ద మంచి పట్టున్న కాంగ్రెస్‌నేతగా పేరున్న సిద్ధరామయ్యను మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)పరిధిలో భూమి కేటాయింపుల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ప్రదీప్‌కుమార్, టిజె అబ్రహాం, స్నేహమయి కృష్ణలు దాఖలుచేసిన పిటిషన్ల ఆధారంగా సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతించారు. గవర్నర్ మార్గదర్శకాలను అనుసరించి అవినీతినిరోధక చట్టం 1988 సెక్షన్ 17 ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023లోని సెక్షన్ 218 ప్రకారం తాను ఈ అవకతవకలు జరిగాయన్న పిటిషన్లపై విచారణ జరిపించాలని అనుమతి చినట్లు గవర్నర్ సంతకంతో కూడిన లేఖ తమకు అందిందని పిటిషన్ దారులు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా రాజ్‌భవన్ నుంచి ఈ సమాచారం అందిందని ధృవీకరించారు. గవర్నర్ నిర్ణయాన్ని బిజెపి స్వాగతించింది. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు, అవినీతిపై సాక్ష్యాలు ఆధారాలు, తగినన్ని రికార్డులు ఉన్నాయని, ముఖ్యమంత్రి బంధువులు కుటుంబీకుల అవినీతి కూడా ఎక్కువయిందని అంతేకాకుండా సిద్ధరామయ్యకు కూడా నన్నెవరూ చేయలేరన్న ధైర్యం పెరిగిపోయిందని బిజెపి చీఫ్ బివై విజయేంద్ర సోషల్‌మీడియాలో చేసిన పోస్టులో విమర్శించారు. అందుకు ధీటుగా కాంగ్రెస్ కూడా స్పందించింది. గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి, మాజీ కర్ణాటక మంత్రులు శశికళ జోల్లే, మురుగేష్ నిరానిలపై దర్యాప్తులను కావాలనే తొక్కిపెట్టి ఉంచారని, నిరాధారమైన ప్రైవేటు ఫిర్యాదు ఆధారంగా ఇపుడు హడావిడిగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విచారణకు ఆదేశించడం రాజకీయ కుట్రలో భాగమేనని పార్టీ ఖండించింది. అయితే గవర్నర్ గెహ్లోట్ గతనెలలోనే ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రికి నోటీసులు జారీచేసారు. ఏడు రోజుల్లోపు వివరణ ఇవ్వాలని ఎందుకు ప్రాసిక్యూట్ చేయరాదో వివరణ ఇవ్వాలని ఆదేశాల్లో కోరారు. దీనిపై కాంగ్రెస్ పెద్ద ఎత్తున స్పందించింది. అంతేకాకుండా రాష్ట్ర కేబినెట్ ఒక తీర్మానం ఆమోదించి గవర్నర్ సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూషన్‌కు అనుమతించకూడదని కోరింది. ఆ తీర్మానాన్ని కూడా గవర్నర్‌కు పంపించింది. అవినీతినిరోధక కార్యకర్త టిజె అబ్రహాం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్‌చేయాలని పిటిషన్ దాఖలుచేసారు. కోట్లాది రూపాయల కుంభకోణంలో రాష్ట్ర ఖజానాకు విపరీత నష్టం వాటిల్లుతున్నదని ఆయన గవర్నర్‌కు ఫిర్యాదులు చేసారు. లోకాయుక్త పోలీస్‌కు జులైలోనే ఫిర్యాదులు చేసారు. 14 ప్రత్యామ్నాయ ప్లాట్లను మైసూరు పరిసరాల్లో సిద్ధరామయ్య భార్య బిఎం పార్వతికి కేటాయించడం అక్రమమని దీనివల్ల 45కోట్లునష్టం జరిగిందని ఆరోపించారు. సిద్ధరామయ్య భార్య, కుమారుడు యతీంద్ర, సీనియర్ ముడా అధికారులు పేర్లను ఈ ఫిర్యా దులో చేర్చారు. మరో కార్యకర్త స్నేహమయి కృష్ణ తన ఫిర్యాదులో సిద్ధరామయ్య ప్రమేయం ఉందని ఆరోపించారు. ఆయన భార్య, ముడా పాలనా అధికారులు ఈ భూకుంభకోణంలో ఉన్నారని ఆరోపించారు. అయితే ఆమె ఫిర్యా దుపై మరో ఎఫ్‌ఐఆర్‌ను దాఖలుచేయని పోలీసులు ఇప్పటికే ఆకేసు దర్యాప్తులో ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి సిద్ధరామయ్య కూడా తన వాదనను వినిపించారు. ఆభూమిని తన సోదరుడు మల్లిఖార్జున 1998లోనే తన భార్యకు బహుమతిగా ఇచ్చారని తెలిపారు. అయితే కృష్ణ మాత్రం మల్లిఖార్జున ఈభూమిని 2004లో అక్రమంగా కొనుగోలుచేసారన్నారు. ఈ భూమిని 1998లో కొన్నట్లు చూపించా రన్నారు. పార్వతి ఈభూమిపై తనకు పరిహారం రావాలని 2014 లో డిమాండ్ చేస్తూ దరఖాస్తు చేసారని ఆసమయంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఈకేసులో సిబిఐ దర్యాప్తు జరగాలని బిజెపిడిమాండ్ చేస్తోంది. అంతేకాకుండా బెంగళూరు నుంచి మైసూరుకు వారం రోజులపాటు పాదయాత్రను కూడా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనను తెలియజేసింది. బిజెపి అధికారంలో ఉన్న కాలంలోనే తన భార్యకు పరిహారం వచ్చిం దని, పరిహారం పొందే హక్కు ఆమెకు ఉన్నదని అన్నారు. వారి హయాంలో ఇచ్చిన భూములే ఇపుడు అక్రమమని చెపుతున్నారని దీనిపై ఎలా స్పందించాలని సిద్ధరామయ్య ఎదురు ప్రశ్నలు వేసారు.



## బంగ్లాదేశ్ ఘర్షణల్లో 650మందికిపైగా మృతి

### ఐక్యరాజ్యసమితి మానవహక్కుల వేదిక నివేదిక

**న్యూయార్క్, ఆగస్టు 17:** బంగ్లాదేశ్ ఘర్షణల్లో సుమారు 650 మందివరకూ చనిపోయారని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. నిష్పాక్షిక పారదర్శక విచారణ అవసరమని, చట్టాలను అతిక్రమించి హత్యలుచేసారని, ఏకపక్షంగా అరెస్టులు, అదుపులోకి తీసుకోవడం వంటివి జరిగాయని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ నివేదిక విడుదలచేసింది. పదిపేజీలున్న నివేదికలో జులై 16 నుంచి ఆగస్టు 4వ తేదీ మధ్యలో సుమారు 400 మంది మృతిచెందారని ఆ తర్వాత ఆగస్టు ఐదు, ఆరుతేదీల్లో జరిగిన ఘర్షణల్లో 250 మంది చనిపోయారని సమితి మానవహక్కుల కమిటీ నివేదికలో వివరాలను వెల్లడించింది. షేక్ హసీనా గద్దెదిగాలన్న ఆందోళనల్లోనే ఈ హత్యలు ఎక్కువ జరిగాయన్నారు. మొత్తంగా చూస్తే జులై 16 నుంచి ఆగస్టు 11వ తేదీ మధ్యలోనే 600 మందిని హత్యచేసారని విద్యార్థుల నిరసన ఆందోళనలు విచక్షణలేకుండా జరిగినట్లు అభిప్రాయపడింది. ఈ హత్యలకు ప్రతీకారంగా జరిగిన దాడులు కూడా ఉన్నాయని, ప్రత్యేక వర్గాలకు చెందినవారిపై దాడులు ఆస్తుల విధ్వంసం జరిగినట్లు గుర్తించింది. సమితి మానవహక్కుల కమిటీ తన నివేదికను జెనీవాలో జరిగిన ప్రత్యేక సమావేశంలో విడుదలచేసింది. ఏడో తేదీనుంచి 11వ తేదీ మధ్యలో కూడా అనేకమంది హత్యకు గురయ్యారని, తీవ్ర గాయాలపాలయి చికిత్స పొందుతున్న సమయంలో మరణించినవారు మరింతగా ఉన్నారని యూఎన్ హెచ్‌సీఆర్ వెల్లడించింది. వీరిలో నిరసనకారులు, అమాయకులు, జర్నలిస్టులు, అనేకమంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నట్లు నివేదికలో పరిశీలకులు వెల్లడించారు. అలాగే ఆసుపత్రులకు కూడా వివరాలు ఇవ్వవద్దన్న ఆదేశాలు అందాయని అందువల్ల సమగ్ర వివరాలు కూడా రాలేదని సమితి నివేదికలో ప్రస్తావించింది. ఏకపక్షంగా కొన్ని వర్గాలపై జరిగిన దాడులు, ఆస్తుల విధ్వంసం, అరెస్టులు, అక్రమ నిర్బంధాలపై సమగ్ర నిష్పాక్షిక విచారణ జరగాలని కమిటీ సిఫారసు చేసింది.

## భారత ఆర్థిక వ్యవస్థపై వాతావరణ మార్పుల ప్రభావం

### మరింతగా ప్రత్యేక కార్యాచరణ అనివార్యం

### ఐఎంఎఫ్ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వాతావరణ మార్పుల ప్రభావం భారత ఆర్థికవ్యవస్థపై మరింతగా పడుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ ఆర్థికవేత్త గీతాగోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఈ సవాల్‌ను అధిగమించేందుకు మరింత కార్యాచరణ అవసరమని ఆమె అన్నారు. భారత్ ఆర్థికవృద్ధిపై ఈప్రభావం, ఉపాధికల్పనలో కూడా ఉంటుందని ఆమె చెప్పారు. వర్షపాతంలో ఉన్న అనిశ్చితి హెచ్చుతగ్గులు వంటివి గ్రామీణ ప్రాంతాల్లో పంటలసాగుపై ప్రభావం చూపుతుందని, గ్రామీణ ఆదాయవనరులను దెబ్బతీసే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ఆసియా దేశాల్లో ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రపంచ సగటు కంటే ఎక్కువ ఉన్నదని ఆమె అన్నారు ప్రత్యేకించి భారత్‌లో చూస్తే 1950 నుంచి 2018వరకూ ఉష్ణోగ్రతలు ఒక అర్థసెంటీగ్రేడ్ డిగ్రీలు పెరిగాయని ఆ ప్రభావం ఇపుడు మనం చూస్తున్నామని గోపీనాథ్ అన్నారు. వచ్చేదశాబ్దంలో ఈ వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని, వాతావరణ ఉపద్రవాలు ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్నామని, 1980 నుంచే మరింత ఎకునకవగా ఉన్నాయని ఆమె చెప్పారు. జిడిపిలో ఒకపర్సంటేజి పాయింట్‌లో సగం దెబ్బతింటున్నామని, వచ్చే దశాబ్దకాలంలో ఇదే కొనసాగితే 0.3పర్సంటేజి పాయింట్ల జిడిపి నష్టానికి దారితీస్తుందని గోపీనాథ్ అన్నారు. అందువల్లనే ప్రపంచదేశాలకు ప్రత్యేకించి భారత్‌కు ఈ వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువ అని చెప్పగలుగుతున్నామన్నారు. ఇందుకోసం స్వచ్ఛ ఇంధన వ్యవస్థకు 90శాతం పెట్టుబడులు ప్రైవేటురంగం నుంచే రావాల్సి న అవసరం ఎంతో ఉందన్నారు. పునరు త్పత్తి ఇంధన ఉత్పత్తికి సబ్సిడీలతోపాటు కర్బన ఉద్గారాల తగ్గింపునకు ప్రోత్స హం వంటివి తప్పనిసరి అని ఆమె అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన కృషిపరంగాచూస్తే భారత్ అత్యంత మెరుగైన కృషిచేసిందని, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశానికి అవసరమైన కృషి జరిగిందని ఆమె అన్నారు. ఉపాధి కల్ప న కూడా రెండుశాతం కంటే తగ్గిందని, భారత్ వృద్ధి మూలధన వనరుల ఆధారంగా జరుగుతుందని, ఉద్యోగుల నియాయమకాలు కూడా తక్కువగా ఉన్నాయన్నారు. నిపుణులైన ఉద్యోగులు మరింతగా రావాలని, 2030 నాటికి భారత్‌లో 60నుంచి 148 మిలియన్ల ఉద్యోగులు నియామకాలు జరగాల్సి ఉంటుందని ఆమె అన్నారు. దేశంలో 24శాతం మంది ఉద్యోగులు కృత్రిమమేధకు అలవాటు పడ్డారని, భారతీయ జాబ్‌మార్కెట్‌కు ఇపుడు కృత్రిమ మేథ కీలకంగా మారిందని గీతానాథ్ వ్యాఖ్యానించారు.



## మీరు దేశం వీడండి మేం డబ్బులిస్తాం..

### స్వీడన్ ప్రభుత్వం కొత్త ప్రతిపాదన!

**స్టాక్‌హోం, ఆగస్టు 17:** దేశ పౌరుల వలసలు నియంత్రించాలని చాలా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. కానీ, స్వీడన్ మాత్రం వేరే దేశాల్లో పుట్టి ప్రస్తుతం స్వీడన్‌లో నివాసం ఉంటున్న పౌరులకు ఒక పథకాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం ఇతర దేశాల్లో జన్మించి అనంతరం స్వీడన్లో స్థిరపడిన పౌరులు దేశం వీడితే కొంత సొమ్మును బహుమతిగా ఇవ్వనుంది. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చులు సైతం ప్రభుత్వమే భరిస్తుంది. ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మరియా మాల్మెర్ స్టెనార్గర్డ్ ఈ మేరకు వెల్లడించారు. స్వీడన్‌లో నివసిస్తున్న వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడితే 10వేల స్వీడన్ క్రౌన్స్ అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.80 వేలు ఇస్తారు. ఇక చిన్నారులకు అందులో సగం అందచేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. వీటితోపాటు వారి ప్రయాణానికి కావలసిన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇప్పటి వరకు ఈ పథకాన్ని కేవలం వలసదారులకే వర్తింపచేసింది. ఇప్పటి నుంచి వేరే దేశాల్లో పుట్టిన స్వీడన్ పౌరులకు దీన్ని వర్తింపచేస్తూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇందుకు ఇచ్చే గ్రాంట్‌ని సైతం పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటువంటి విభిన్నమైన ప్రతిపాదనలు ఏర్పాటుకు ప్రధాన కారణం దేశ జనాభా పెరగడమే. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వలస వస్తున్న ప్రజలు స్వీడన్ వాతావరణంలో ఇమడలేకపోతున్నారు. అటువంటి వారికి ఇది గొప్ప అవకాశం అని ఇమిగ్రేషన్ మంత్రి మాల్మెర్ పేర్కొన్నారు. అయితే స్వీడన్ ప్రతిపాదనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. భారత ఆర్థికవేత్త, భారత ప్రధాని మోడీ ఆర్థిక సలహామండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ దీనిపై ఎక్స్ వేదికగా స్పందించారు. స్వీడన్ ప్రభుత్వం ఆ దేశ పౌరులు, వలసదారులను దేశం విడిచి వెల్లమని సరికొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇది ఎలాంటి ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది? అని ప్రశ్నించారు. విడెమ్ ఇన్‌స్టిట్యూట్ స్వీడన్ చేసిన ప్రతిపాదనలకు ఎన్ని పాయింట్లు ఇస్తుందో చూడాలని విమర్శించారు.

## వైద్యుల బదలీలను ప్రశ్నించిన బిజెపి

### కోల్‌కతా ఘటన..



**లక్నో, ఆగస్టు 17:** బెంగాల్ ప్రభుత్వం కోల్‌కత్తాలోని మెడికల్ కాలేజీ నుంచి 42 మందిని బదలీ చేయడం పట్ల బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది. కొల్‌కత్తా ట్రైయినీ డాక్టర్ హత్యాచార ఘటన నేపథ్యంలో భారతీయ జనాతాపార్టీ రాష్ట్ర ప్రభుత్వంలపై విమర్శలు గుప్పించింది. హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు రేకెత్తుతున్ననేపథ్యంలో 42 మంది డాక్టర్లను బెంగాల్ ప్రభుత్వం బదిలీ చేసింది. బిజెపి నేత అమిత్ మావీ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆగస్టు16న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆరోగ్యమంత్రిత్వ శాఖ 8పేజీల సుదీర్ఘ బదిలీ ఉత్తర్వుల జాబితాను జారీ చేసింది. ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి ఇది మరింత తీవ్రం చేస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలేజీ, కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజీల్లో ఆందోళనలు జరగడంతో మమతా వీటిని లక్ష్యంగా చేసుకుని బదిలీలు చేస్తున్నారు. అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఇప్పటి వరకు ఈ రెండు సంస్థల నుంచి ఐదుగురు ప్రొఫెసర్లను సిలిగుడి, తమ్‌లుక్, ఝర్‌గ్రామ్ కళాశాలలకు బదిలీ చేశారని, దీని ద్వారా సీనియర్ వైద్యుల సంఘాన్ని భయపెట్టడానికి ప్రత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందిస్తూ 'గ్యాంగ్ రేప్‌కు పాల్పడి వారిని శిక్షించడానికి బదులుగా న్యాయం కోసం పోరాడతున్న వారిని అణిచివేసే పనిలో మమతా ప్రభుత్వం బిజీగా ఉంది. నిరసల్లో పాల్గొంటున్న ప్రజలకు, జర్నలిస్టులకు నోటీసులు పంపుతుంది. క్రైమ్ సీన్ నాశనం చేయడానకి 5000 మంది గుండాలను పంపింది. 42 మంది వైద్యులను బదిలీ చేసింది. ఇది డాక్టర్లపై ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత, బెదిరింపు చర్య అని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తున్నాం అంటూ తిరిగే కాంగ్రెస్ నేత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. యువ వైద్యురాలిపై హత్యాచారం కేసులో వాలంటీర్ అయిన నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐకి అప్పగించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తు జరుపుతోంది. అయితే మృతురాలి తల్లిదండ్రులు ఇందులో ఆమె సహచరుల హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసున్నారు. కొందరు అనుమానితుల పేర్లతో కూడిన జాబితాను వారు సీబీఐకు ఇచ్చినట్లు అధికారులు తెలిపియా అయితే ఈ కేసులో ఇప్పటి వరకు ఒక్క వాలంటీర్ పేరు మినహా ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో నమోదు చేయలేదు.

## తహవూర్ రాణాకు ఎదురు దెబ్బ..

## భారత్‌కు అప్పగించవచ్చన్న యుఎస్ కోర్టు



**వాషింగ్టన్, ఆగస్టు 17:** 23/ 11 ముంబయి దాడుల కేసులో కీలక నిందితుడైన తహవూర్ రాణాకు ఎదురుదెబ్బ తగిలింది. అతడిని భారత్‌కు అప్పగించవచ్చని యూఎస్ కోర్టు తీర్పు చెప్పింది. పాకిస్థాన్‌కు చెందిన తహవూర్ రాణా ప్రస్తుతం కెనడాలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నాడు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు అనుకూలంగా గత ఏడాది కాలిఫోర్నియా జిల్లా ఆదేశాలు ఇవ్వడంతో ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాణా ఇదే కోర్టులో ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఇది రెండు రకాలుగా అమెరికా, భారత్ నేరస్థుల అప్పగింత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని రాణా తరఫు అటార్నీ సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన చేసిన అప్పీల్‌పై తాజాగా తీర్పు వెలువరించిన న్యాయస్థానం అతడు దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ధృవీకరించింది. భారత్, అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత్ అతడిపై మోపిన అభియోగాల నేపథ్యంలో తగిన సాక్ష్యాధారాలను అందించిందని ప్యానెల్ పేర్కొంది. అయితే అప్పగింత ఆదేశాలను సవాల్ చేసేందుకు రాణాకు ఇంకా అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 2008 నవంబర్ 26న ముంబయిలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో రాణా కీలక నింతుడిగా ఉన్నాడు. పాకిస్థాన్ మూలాలున్న రాణా దాడులకు ఆర్థిక సాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అంతేగాక ఈ కేసులో ప్రస్తుతం ప్రధాన నిందితుడిగా ఉన్న డేవిడ్ హెడ్లీకి ఇతడు అత్యంత సన్నిహితుడు, అలాగే దాడులకు ముందు ముంబయిలో తుది రెక్కీ నిర్వహించింది కూడా తహవూరేనని విచారణలో భాగంగా హెడ్లీ గతంలోనే వెల్లడించారు. కాగా మరో కేసులో ఉగ్రమూకలకు సాయం చేశాడన్న ఆరోపణల కింద గతంలో షికాగో కోర్టు 14 సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. రాణా ప్రస్తుతం లాస్ ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో శిక్ష అనుభవిస్తున్నాడు.

## లక్నో ఎయిర్‌పోర్టులో రేడియోధార్మికాల కలకలం

**లక్నో,ఆగస్టు 18:** లక్నోలోని చౌదరి చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రేడియోధార్మిక పదార్థాల గుర్తింపు కలకలం రేపింది. క్యాన్సర్ మెడిసిన్ ఉన్న పార్సిల్ స్కానింగ్ సమయంలో అలారం మోగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం అధికారులు వీటిని గుర్తించారు. కార్గో ప్రాంతంలో ఇవి లభ్యమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. విమానాశ్రయంలోని కార్గో ప్రాంతంలో పార్సిళ్లు ఒక్కొక్కటిగా స్కానింగ్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే క్యాన్సర్ మెడిసిన్ ఉన్న ఓ పార్సిల్ స్కానింగ్ సమయంలో అలారం మోగింది. దీంతో ఆ పార్సిల్‌లో రేడియో ధార్మిక పదార్థాలు ఉన్నట్లు అనుమానించారు. ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అప్రమత్తమైన అధికారులు ఆప్రాంతాన్నంతా ఖాళీ చేయించారు. ఈ సమాచారం అందించడంతో ఎన్‌డీఆర్ఎఫ్ రంగంలోకి దిగింది. ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. 'అలారం మోగగానే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సమాచారం అందించాం. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఎవరూ గాయడపడలేదు. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలకు ఆటంకం కలగలేదు' అని ఎయిర్‌పోర్టు ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా అత్యంత విలువైన రేడియో ధార్మిక పదార్థాం కాలిఫోర్నియంను బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీరు కొన్నినెలలుగా రేడియో ధార్మిక పదార్థాలు విక్రయించేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించారు. 50 గ్రాములున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.850 కోట్లకుపైగా వుంటుందని తెలుస్తోంది. తాజాగా లక్నోలో ఈ ఘటన ఆందోళనకు గురి చేస్తోంది. కాలిఫోర్మియంను అణురియాక్టర్లు, బొగ్గురియాక్టర్లు, బొగ్గు విద్యుత్ ప్లాంట్లు, క్యాన్సర్ చికిత్స, చమురు డ్రిల్లింగ్‌లలో విని యోగిస్తుంటారు.

## మమతా బెనర్జీపై నిర్భయ తల్లి ఆశాదేవి ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కోల్‌కత్తాట్రైనీ డాక్టర్‌పై పాశవిక హత్యాచారం కేసుపై ఢిల్లీ గ్యాంగ్‌రేప్ బాధితురాలు నిర్భయ తల్లి ఆశాదేవి ఘాటుగా స్పందించారు. కేసును సమర్థవంతంగా పరిష్కరించడం, చర్యలు తీసుకోవడంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విఫలం అయ్యారని ఆమె తక్షణం సీఎం పదవికి రాజీనామాచేయాలని డిమాండ్ చేసారు. సీఎంకు ఉన్న అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవడానికి బదులు నిరసనల పేరుతో ప్రజల దృష్టి మరల్చేందుకు మమతా ప్రయత్నిస్తున్నారని ఆమె తప్పుపట్టారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగింది. ఆమెకు న్యాయంచేసేందుకు దోషులపై చర్యలు తీసుకోవడానికి తన అధికారం ఉపయోగించవచ్చు కానీ సీఎం మమతా బెనర్జీ అలా చేయలేదని, అందుకుబదులు నిరసనల్లో పాల్గొన్నారని అసలు సమస్యనుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రయత్నిస్తున్నారని ఆశాదేవి ఆరోపించారు. రాష్ట్రాధినేత స్థానంలో ఉన్న ఆమె ఈఘటనకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ పరిస్థితి ఎదుర్కొనడంతో విఫలమైనందుకు సీఎం పదవికి రాజీనామా చేయాలి. కోల్‌కత్తా వైద్యకళాశాలలో అమ్మాయిలకు రక్షణ లేదు. వారిపట్ల కొందరు రాక్షసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారని దేశంలో మహిళతకు భద్రత ఏస్థాయిలో ఉందో ఈఘటన ద్వారా అవగతం అవుతోందని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు దీనిని తీవ్రంగా పరిగణించాలని జూనియర్ వైద్యురాలికి ఈపరిస్థితి కల్పించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించేంతవరకూ ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేసారు.

## సూడాన్‌లో పారామిలటరీ బలగాల దాడి: 80 మంది మృతి



**ఖర్తూం,ఆగస్టు 17:** సూడాన్‌లో సామాన్యుల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. ప్రభుత్వం, ప్రైవేటు బలగాలు పోరులో వేరే బాధితులుగా మారుతున్నారు. సూడాన్‌లో పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్ బలగాలు దాడికి పాల్పడ్డాయి. సెంట్రల్ సూడాన్‌లోని స్పిన్నర్‌లో కాల్పులు జంపడంతో దాదాపు 80 మంది ప్రాణాలు కోల్పోయారు. బాలికను కిడ్నాప్ చేసేందుకు ఆర్ఎస్ఎఫ్ ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోవడంతో రక్తపాతం చోటు చేసుకుంది. అయితే, దీనిపై ఆర్ఎస్ఎఫ్ మాత్రం ఎలాంటి ప్రకటన జారీచేయలేదు. పారా మిలటరీ దాడిపై సిన్నర్ యూత్ తీవ్రనిరసన వ్యక్తం చేశారు. వారి ఆగడాలు ఎక్కువైపోయాని విమర్శలు గుప్పించారు. ఆర్ఎస్ఎఫ్ బలగాలు మా ప్రాంతంపై గురిపెట్టాయి. సిన్నార్ స్టేట్‌లోకి జలక్ని గ్రామాన్ని ముట్టడించిన ఐదు రోజుల తర్వాత దాడులకు తెగబడ్డాయి. ఇందులో 80 మందికి పైగా మృతి చెందారు. చాలా మంది గాయాల పాలయ్యారు అని వెల్లడించారు. గత జూన్ నుంచి ఆర్ఎస్ఎఫ్ బలగాలు నియంత్రణలోనే ఈ ప్రాంతం ఉంటోంది. దాదాపు 7.25 లక్షలమంది ఇప్పటి వరకు వెళ్లిపోయినట్లు అంతర్జాతీయ మేగ్రేషన్ సంస్థ ఒకటి వెల్లడించింది. సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య దాడుల వల్ల గతేడాది ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకు 16,650 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. కోటికి పైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్లు, 2కోట్ల మందిని పక్కదేశాలు తిరస్కరించినట్లు ఐక్యరాజ్యాసమితి గణాంకాలు చెబుతున్నాయి.

## బీహార్‌లో కూలిన మరో వంతెన



**పాట్నా, ఆగస్టు 17:** బీహార్‌లో పాత వంతెనలు, నిర్మాణంలో ఉన్న వంతెనలు వరుసగా కుప్పకూలిన ఘటనలు ఇటీవల బెంబేలెత్తించగా, తాజాగా అగువనీఘాట్-సుల్తాన్ గంజ్ మధ్య నిర్మాణంలో ఉన్న వంతెనలోని ఒక భాగం శనివారం ఉదయం కుప్పకూలింది. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనలోని వివిధ భాగాలు కుప్పకూలడం వరుసగా ఇది మూడోసారి. రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌సిడి) అధికారుల సమాచారం ప్రకారం, ఈ వంతెనలోని కొంతభాగం 2023జూన్ 5న కుప్పకూలి గంగానదిలో కొట్టుకుపోయింది. ఇదే వంతెనలోని మరికొంత భాగం 2022 ఏప్రిల్‌లో కుప్పకూలింది. తాజాగా, నెంబరు 9-10 స్తంభాల మధ్య భాగం కూలిపోయింది. రూ. 1710 కోట్ల నిర్మాణ వ్యయంతో ఎస్‌పి సింగ్లా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఈ వంతెన నిర్మాణం జరుపుతోంది. గంగానదిపై నిర్మిస్తున్న ఈ వంతెన నిర్మాణం వల్ల సుల్తాన్‌గంజ్, ఖగరియా, సహర్సా, మాధేపుర, సుపౌల్ మధ్య ప్రయాణ సమయం ఆదా అవుతుంది. గంగానది వెంబడి ఎన్‌హెచ్ 31, ఎన్‌హెచ్ 8కఠలను కూడా ఈ వంతెన కలుపుతుంది. డిజైన్ లోపాలతో పాటు నిర్మాణ సామగ్రి నాణ్యతతో రాజీపడినట్లు ఐఐటి రూర్కీ నిపుణులు ఇటీవల వెల్లడించినప్పటికీ వంతెన నిర్మాణ సంస్థకే తిరిగి పునర్నిర్మాణ బాధ్యతను ఆర్‌సిడి అప్పగించింది. తొలుత నిర్మాణ కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌సిడి చెప్పినప్పటికీ అదే నిర్మాణ సంస్థకు పునర్నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. వంతెనల నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటిస్తున్నారని పలువుఉ8 ఆందోళనలు వ్యక్తం చేసినప్పటికీ ఆర్‌సిడి కానీ, ఆర్‌సిడి బాధ్యతలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి విజయ్‌కుమార్ సిన్హా కానీ వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

## షేక్ హసీనాపై రెండో హత్యకేసు, గత ప్రభుత్వ కేబినెట్ మంత్రులపైనా కేసులు

**ఢాకా, ఆగస్టు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో హత్యకేసు నమోదయింది. ఆమెతోపాటు ఆమె కేబినెట్‌మంత్రులపైనా ఈ కేసులో నేరారోపణచేసారు. 2015లో ఒక న్యాయవాదిని కిడ్నాప్ చేసి హింసించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయవాది సోహెల్ రాణా ఈకేసును దాఖలు చేసారు. సుప్రీంకోర్టు న్యాయవాది అయిన తనను బలవంతంగా అదృశ్యం అయ్యేటట్లు ఒత్తిడిచేసి హింసించారని ఈ కేసులో విచారించి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే ఒక కిరాణా షాపు యజమాని హత్య కేసుకు సంబంధించి షేక్ హసీనా, ఆదేశ మంత్రులపై కేసులు నమోదుచేసారు. రిజర్వేషన్ల ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో హసీనా రాజీనామాచేసి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఆవామీలీగ్‌పార్టీ కార్యకర్తలు, నాయకుల ఇళ్లపై ఆందోళనలు, విధ్వంసం దాడులు యధేచ్ఛగా సాగిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి హసీనా ఆమె కేబినెట్ సహచరులపై ఇపుడు ప్రతిపక్షపార్టీల సాను భూతిపరులు ఈకేసులు నమోదుచేస్తున్నారని హసీనా సహచరులు ఆరోపిస్తున్నారు. అయితే రెండో హత్యకేసుకు సంబంధించి హసీనాతోపాటు ఆమె కేబినెట్‌సీనియర్ మంత్రులు మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్‌ఖాన్, మాజీ న్యాయమంత్రి అనిశుల్ హక్, మాజీ ఐజిపి షాహీదుల్ హక్, మాజీ ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్ డిజి(రాబ్) బేనజీర్ అహ్మద్, మరో 25 మంది రాబ్ సభ్యులపైనా ఈ కేసును దాఖలుచేసారు.

ఈ ఫిర్యాదుపై ఢాకా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఫర్జానా షకీలా సుము చౌదరి ఈ ఆరోపణలు కేసునమోదుకు పరిగణిం చేవిగానే ఉన్నాయని ఆమోదించారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌లో షాకింగ్ ప్లేయర్లు



## రిటైనర్స్ జాబితాలో ఆరుగురు

### కీలక నిర్ణయం తీసుకున్న చెన్నై ఫ్రాంచైజీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. కానీ ప్లే ఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ఇప్పుడు జట్టు తదుపరి సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఐపీఎల్-2025కు ముందు మెగా వేలం నిర్వహించనున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తమ జట్టు నుండి చాలా మంది ఆటగాళ్లను తొలగించవలసి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఏజట్టు అయినా కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు (జట్టులో ఉంచుకోవడం). అయితే ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నందున ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చే వీలుందనే నమ్మకంతో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు నిర్ణయం తీసుకుంది. వీరిలో చైన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి ఇప్పటికే చర్చ నడుస్తోంది. అయితే ధోనీని ఎలాగైనా తమ వద్దే ఉంచుకోవాలని ఫ్రాంచైజీ భావిస్తోంది. అలాగే చెన్నై జట్టులో ధోనీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజనులో అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు జట్టుకు అత్యంత ముఖ్యమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. అతనిని నిలుపుకోవడం చాలా ముఖ్యమని చెన్నై భావిస్తోంది. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన గైక్వాడ్ 2,380 పరుగులు చేశాడు. అతను 41.75 సగటు, 136.86 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. రుతురాజ్ పేరిట 2 సెంచరీలు కూడా ఉన్నాయి. ఇక చెన్నై జట్టులోని అత్యంత ముఖ్యమైన సభ్యుల్లో రవీంద్ర జడేజా ఒకడు. అతను అద్భుతమైన ఆల్ రౌండర్ మాత్రమే కాదు, జట్టు నాయకత్వ సమూహంలో కూడా సభ్యుడిగా ఉన్నాడు అతని ఆల్ రౌండ్ సార్థ్యం అతన్ని చెన్నైకి అవసరమైన ప్లేయర్‌గా చేసింది. ఐపిఎల్‌లో ఇతరు 240 మ్యాచ్‌ల్లో 2,959 పరుగులు చేశాడు. 160 వికెట్లు కూడా తీశాడు. అలాగే తుఫాన్ బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందిన శివమ్‌దూబే చెన్నై తరపున అద్భుత ప్రదర్శన చేశాడు. అతడు శక్తివంతమైన బ్యాట్స్‌మెన్ కావడంతో పాటు, జట్టు మిడిల్ ఆర్డర్‌కు బలాన్ని అందిస్తున్నాడు. ఐపిఎల్ 2024లో భారీ సిక్సర్లు కొట్టిన అతన్ని ఎలాగైనా అట్టిపెట్టుకోవాలని యాజమాన్యం పట్టుదలతో ఉంది. శివమ్ ఇప్పటి వరకూ ఐపిఎల్‌లో 65 మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో అతను 30.04 సగటు, 146.68 స్ట్రైక్ రేట్‌తో 1,502 పరుగులు చేశాడు. అతని పేరిట 101 సిక్సర్లుకూడా ఉన్నాయి. ఇక శ్రీలంకకు చెందిన మతిష పతిరన ప్రతిభావంతుడైన యువ బౌలర్. చైన్నై కోసం చాలా ముఖ్యమైన వికెట్లు పగడొట్టాడు. జట్టు బౌలింగ్ దాడిని బలోపేతం చేశాడు. పతిరానాపై ధోనీకి చాలా నమ్మకం ఉంది. పతిరన 20ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 34 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర తొలి ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంలో ఫేమస్ అయిన రచిన్ తాను లాంగ్ రేజ్ హార్స్‌అని నిరూపించుకున్నాడు. రచిన్ 10 ఐపిఎల్ మ్యాచ్‌ల్లో 22.2 సగటుతో 160.87 స్ట్రైక్ రేట్‌తో 222 పరుగులు చేశాడు. చెన్నై జట్టు ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో లెఫ్ట్ ఆర్మ్ బ్యాట్స్‌మెన్‌కే ప్రాధన్యతనిస్తోంది.



## ప్రొ కబడ్డీలో 118౦ మంది ఆటగాళ్లు అమ్మకం

**న్యూఢిల్లీ:** రెండు రోజుల పాటు జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలం పాట ముగిసింది. ఈ వేలంలో మొత్తం 118 మంది ఆటగాళ్లు అమ్ముడు పోయారు. మొత్తం మీద ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలో 11వ సీజన్ కోసం నిర్వహించిన రెండు రోజుల వేలంపాటలో రికార్డు స్థాయిలో ఇద్దరు ప్లేయర్లు సచిన్ 2.15 కోట్ల రూపాయలతో తమిళ్ తలైవాస్ ఫ్రాంచైజీ, మొహ్మద్ రెజా 2.07 కోట్ల రూపాయలతో హరియాణా ఫ్రాంచైజీ అత్యధిక ధర చెల్లించి సొంతం చేసుకున్నాయి. కాగా ఈ వేలంపాట తొలి రోజు 2 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు వెనుకాడని ఫ్రాంచైజీలు రెండో రోజు మాత్రం పెద్దగా ఎగబడ లేదు. రెండో రోజు సి, డి కేటగిరీ ఆటగాళ్ల వేలం నిర్వహించగా, ఏ ఒక్కరూ కోటి రూపాయలకు వరకూ వెళ్ల లేకపోయారు. రెయిడర్ అజిత్ కుమార్‌కు అత్యధికంగా 66 లక్షల రూపాయలు దక్కాయి. రెండో రోజు వేలంలో ఇదే పెద్ద మొత్తం కాగా, పుణేరి పల్టన్ ఆ రెయిడర్‌ను దక్కించుకుంది. జై భగవాన్‌ను 63 లక్షల రూపాయలకు బెంగుళూరు బుల్స్ కొనుగోలు చేసింది. వీరిద్దరితో పాటు, సి కేటగిరీలో మరో ఇద్దరు అర కోటి మార్క్ దాటారు. ఆల్ రౌండర్ గుర్‌దీప్‌ను 59 లక్షల రూపాయలకు, డిఫెండర్ దీపక్ రాజేందర్ సింగ్‌ను 50 లక్షల రూపాయలతో పట్నా పైరేట్స్ దక్కించుకుంది. ఇక డి కేటగిరి ఆటగాళ్ల జాబితాలో రెయిడర్ అర్జున్ రాఠికి అత్యధికంగా 41 లక్షల రూపాయలు లభించాయి. బెంగాల్ వారియర్స్ అతన్ని చేజిక్కించుకోగా, ఆ తర్వాత ఇంకెవరూ ఈ జాబితాలో కనీసం 20 లక్షల రూపాయలను అయినా పొంద లేకపోయారు. మొహ్మద్ అమన్‌ను 16.20 లక్షల రూపాయలకు పుణరి పల్టన్, రెయిడర్ స్టువర్ట్ సింగ్‌ను 14.20 లక్షల రూపాయలకు యు ముంబా జట్లు తీసుకున్నాయి.

## కఠిన వైఖరితోనే టీమిండియాలో మార్పు

### భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి



**న్యూఢిల్లీ:** తమ కఠిన వైఖరి కారణంగానే టీమిండియా స్టార్లలో మార్పు వచ్చిందని భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. యువ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ దేశవాళీ టోర్నీల్లో ఆడటమే ఇందుకు నిదర్శనమన్నాడు. అందరి కంటే ముందుగా రవీంద్ర జడేజా విషయంలో తాను ఈ వైఖరి అవలంభించి నట్లు వెల్లడించాడు. సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న భారత క్రికెటర్లు ఫిట్‌గా ఉండి, జాతీయ జట్టుకు దూరంగా ఉన్న సమయంలో కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధనలను ప్రవేశపెట్టాన్నాడు. అయితే వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ బోర్డు ఆదేశాలను లెక్క చేయాలేదని వెల్లడించాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరిని సెంట్రల్ కాంట్రాక్టు నుండి తప్పిస్తూ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంద న్నారు.



## అమెరికా వేదికగా మహిళల టి20 వరల్డ్ కప్!

### ఆతిథ్యం ఇచ్చేందుకు అమెరికా, జింబాబ్వే ఓకే

### 20న జరిగే బోర్డు డైరక్టర్ల భేటీలో ఫైనల్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అమెరికా వేదికగా జరిగే ఛాన్స్ ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే అమెరికా క్రికెట్ కౌన్సిల్‌కు తన అంగీకారాన్ని తెలిపింది. ఇదే సమయంలో జింబాబ్వే కూడా తమ దేశంలో మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీని నిర్వహించేందుకు అభ్యంతరం లేదని ప్రకటించింది. కాగా బంగ్లాదేశ్‌లో వచ్చే అక్టోబరులో నిర్వహించాల్సిన మహిళల టి20 వరల్డ్ కప్‌పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. బాంగ్లాదేశ్‌లో నెలకొన్ని రాజకీయ అనిశ్చితుల దృష్ట్యా ఈ మహిళల టి 20 వరల్డ్ కప్ వేదిక మారే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే ఈ టోర్నీని నిర్వహించేందుకు ప్రత్యమ్నాయ అవకాశాలను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. అందులోభాగంగా భారత్‌లో నిర్వహించాల్సిందిగా భారత్ క్రికెట్ బోర్డును కోరడం, అందుకు అవకాశం లేదని క్రికెట్ కౌన్సిల్‌కు రిప్లై ఇవ్వడం జరిగింది. ఈ టోర్నీ జరిగే అక్టోబరు నెలలో భారత్‌లో వర్షాలు పడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఐసిసి ఆఫర్‌ను భారత్ క్రికెట్ బోర్డు తిరస్కరించింది. అయితే ఈ మెగా ఈవెంట్ నిర్వహణకు అమెరికా ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. తమ నిర్ణయాన్ని ఇప్పటికే క్రికెట్ కౌన్సిల్‌కు అమెరికా క్రికెట్ బోర్డు తెలియచేసింది. మరోవైపు ఇదే సమయంలో జింబాబ్వే క్రికెట్ బోర్డు కూడా మహిళల టి20 వరల్డ్ కప్‌ను తమ దేశంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. ఇటీవల కాలంలో రెండు వన్డే ప్రపంచ కప్ క్వాలిఫైయర్ మ్యాచ్‌లను జింబాబ్వే విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రమంలో వరల్డ్ కప్ వంటి మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వాలని జింబాబ్వే యోచిస్తోంది. కాగా ఈనెల 20వ తేదీన జరుగనున్న బోర్డు డైరక్టర్ల సమావేశంలో ఈ విషయమై ఒక స్పష్టత రానుంది. అయితే మహిళల టి20 ప్రపంచ కప్ టోర్నీ నిర్వహించే విషయమై తమ నిర్ణయాన్ని వెల్లడించాడానికి కొంత సమయం కావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇంటర్నషనల్ క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది. ఇక ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఈ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ జరగాల్సి ఉంది.

## రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఆధిపత్యం

### 144 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన కనపరిచింది. రెండో ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో వికెట్ నష్టానికి 93 పరుగులు చేసింది. దాంతో దక్షిణాఫ్రికా ఆధిక్యం 109 పరుగులకు చేరింది. టోనీ జోర్జి 72 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లతో రాణించాడు. అంతకు ముందు దక్షిణాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్‌లో 16 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. సఫారీ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. జేసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో నాటౌట్‌గా ఒంటరి పోరాటం చేసి అర్ధ సెంచరీ సాధించాడు. కిసీ కార్తీ 37 బంతుల్లో 26 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, జాసన్ హోల్డర్ 88 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్, షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. వియాన్ ముల్డర్ (4/32), బర్గర్ 3/49), కేశవ్ మహరాజ్ 2/8) వెస్టిండీస్‌ను దెబ్బ తీశారు. కాగా దక్షిణాఫ్రికా కూడా తమ తొలి ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్దే 9వ వికెట్ కోల్పోయినా డీన్ పీట్ 38 పరుగులతో నాటౌట్‌గాను, బర్గర్ 23 పరుగులతో కలిసి 63 పరుగుల చివరి వికెట్ భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు.


**వాణిజ్యం**

## క్షీణించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు..

**ముంబై, ఆగస్టు 17:** విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టస్థాయి నుంచి బ ారీగా క్షీణించాయి. ఆగస్టు 9తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 4.80బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. ఇది అంతకు ముందు వారంలో 675 బిలియన్ డాలర్ల చ రిత్రా త్మ క గ రి ష్ట స్థా యి కి చే రు కున్న విషయం విదితమే. బ్యాంకింగ్ రంగ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విదేశీ మారక నిల్వల వివరాలను ప్రకటించింది. దాని ప్రకారం ఆగస్టు9, 2024 నాటికి విదేశీ మారకనిల్వలు 4.80 బిలియన్ డాలర్లు తగ్గి 670.119 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొదటి వారంలో విదేశీ మారక నిల్వలు 675 బిలియన్ల జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకోగా, తాజాగా తగ్గాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా ఈ కాలం లో 4.079 బిలియన్ డాలర్లు తగ్గి 587.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఆర్‌బిఐ బంగారం నిల్వ లు కూడా తగ్గి 860 మిలియన్ డాలర్లు తగ్గి 59.23 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఎస్‌డిఆర్ 121 మిలియన్ డాలర్లు పెరిగి 18.28 బిలి యన్ డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో నిల్వలు 18 మిలియన్ డాలర్లు పెరిగి 2.63 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. విదేశీ మారకద్రవ్య నిల్వలు క్షీణించడానికి గత కారణా లను విశ్లేషకులు అంచనా వేశారు. ఇటీవలి కాలంలో విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్లో భారీగా పెట్టుబడులను ఉ ప సం హ రిం చు కున్నారు.

## లగ్జరీ కార్ల అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో సూపర్ లగ్జరీ కార్ల కొనుగోళ్లకు క్రమంగా డిమాండ్ పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, వరుసగా మూడో సంవత్సరంలో కూడా ఇండియాలో ఈ కార్ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. సూపర్ లగ్జరీ కార్ల ధరల రేంజ్ దాదాపు రూ.2.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉంటుంది. ఈ విభాగంలో 2023లో వెయ్యి యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సంవత్సరం గణాంకాలు 1,200 నుంచి రూ.1300 యూనిట్ల మధ్యకు చేరుకోవచ్చని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న డేటా ప్రకారం, లంబోర్ఘిని కార్లు ఇండియాలో ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి. దీని మోడల్స్‌లో హురాకాన్, ఉరుస్, రెవెల్టో ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న డిమాండ్ మేరకు లంబోర్ఘిని కొత్త కార్ల బుకింగ్‌లు 2026 తర్వాత మాత్రమే డెలివరీ చేసే అవకాశం ఉంది. 2023లో లంబోర్ఘిని భారతదేశంలో 103 వాహనాలను విక్రయించింది. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 12 శాతం పెరిగింది. ఈ యేడాది ఇది మరింత పెరుగుతుంది. అదేవిధంగా ఫెరారీ, మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్‌లకు భారత మార్కెట్‌లో బలమైన డిమాండ్ ఉంది. మెర్సిడేస్ బెంజ్, ఆటో కంపెనీలకు చెందిన హై-ఎండ్ మోడల్‌లు ఒక సంవత్సరం వరకు వెయిటింగ్ పీరియడ్‌లను కలిగి ఉన్నాయి. వీటి ధరలు రూ.2.5 కోట్ల నుంచి రూ.4.55 కోట్ల వరకు ఉంటాయి.



## ఎస్‌బిఐ, పిఎన్‌బిలకు కర్ణాటక సర్కార్ గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రెండు అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకులు ఎస్‌బిఐ, పిఎన్‌బికి కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటక రాష్ట్రప్రభుత్వం రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు షాకిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులబ్యాంకు ఖాతాలను ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వెంటనే రద్దు చేయాలని, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని 15 రోజుల పాటు వాయిదా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రతినిధులు ప్రభుత్వం సమావేశం అయ్యి కాస్త సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అందుకే నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలిసింది. ఎస్‌బిఐ, పిఎన్‌బిలపై నిషేధం విధిస్తూ జారీచేసిన సర్క్యులర్‌ను 15 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బ్యాన్ నిర్ణయం తర్వాత, రెండు ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు తమతో లిఖితపూర్వక ప్రతిస్పందనలను దాఖలు చేశాయని, సమస్యను పరిష్కరించడానికి 15 రోజుల సమయం కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. దీంతో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వాయిదా వేసింది. బ్యాంకు అభ్యర్ధనను పరి గణనలోకి తీసుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 15 రోజుల పాటు సర్క్యులర్‌ను కొనసాగించాలని ఆర్థిక శాఖ అధి కారులకు ఆదేశాలు జారీచేశారు. కర్ణాటక ప్రభుత్వం 15 రోజుల సమయం పొందడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ ఆందోళనలను పరిష్కరించడానికి, ఈ విషయానికి పరిష్కారాన్ని కనుగొనడానికి రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులకు తగినంత సమయం లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌బిఐ, పిఎన్‌బి వారి అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాల నుంచి నిషేధిం చాలని నిర్ణయించింది. అంతేకాకుండా రెండు ప్రధాన ప్రభుత్వ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్లన్నింటినీ ఉపసంహరించుకోవాలని కూడా నిర్ణయం తీసుకుంది. ఆర్థిక మోసం కారణంగా రెండు ప్రభుత్వ బ్యాంకులతో తమ సంబంధాలన్నింటినీ రద్దు చేసుకుంటున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన చేసింది.








Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.